ఆంధ్రసచిత్రవారపత్రిక



25-6-71

40పైసలు




రెడ్ ఇండియన్‌లా కనిపిస్తున్న ఈమె హాంకాంగ్‌కి చెందిన కుమారి
పీ పీ వాంగ్. లండన్ ఫాషన్ వారోత్సవాల్లో మోడల్‌గా
పాల్గొనాలనే ఉత్సాహంతో వచ్చింది. యువతరం నాట్యగత్తెలలో
ఈమె ఒకరు.

కన్నబిడ్డలా తాను పెంచుతున్న పాప హంతకురాలి కూతురా?...

జీవితంతో మోసపోయిన అమాయకురాలి కూతురా?...

అన్నపూర్ణ ఆర్ట్ పిక్చర్స్

అమాయకురాలు



నిర్మాత

D. మధుసూదనరావు B.A.

దర్శకుడు

V. మధుసూదనరావు

సంగీతం రాజేశ్వరరావు

అన్నపూర్ణ సినిమా వారి

ఉత్తరాలు

కథలు

'నిన్న—నేడు—రేపు' అన్న కథ చదివాక యీ వుత్తరం వ్రాయాలనిపించింది. నేటి వివాహ వ్యవస్థలో నిత్యమూ వినిపిస్తున్న కట్న పిశాచి కంకణాల జయభేరి ఎన్నివేల కన్నె తల్లిదండ్రుల మనోవ్యాధిగ్రస్తులుగా చేస్తున్నదో రచయిత కళ్ళకి కట్టినట్లు చిత్రించారు. ముఖ్యంగా రచయిత అన్నట్లు దరీ ఒక్కరే తెలిపై వవాడ. అందుకే శ్రీమతి కపుడు మనకు సరిపోయే కొలతలను బట్టే దుస్తులు తయారు చేస్తాం, కాని ఆవమే త్రిశంకులో విహరిస్తూ యిక్కట్లను ఆహ్వానిస్తున్నాము.

ఎ. ఎస్. చక్రవర్తి, [విజయవాడ]

* *

పత్రికలో ప్రచురింపబడిన 'జా వోదయం' కథ బాగానే వుంది కాని అందులో మూర్తి పర్లి విడిచిపెట కపోయినా ముఖ్య కథక ఇబ్బంది వుండేది కాదు నాపతె — వా ప్రశ అని ఉపన్యసించిన మూర్తి ఆకస్మాత్తుగా కట్నవాసానికి ఒయల్దేరడం అంత సమంజసంగా లేదు.

వడ్లూరి వెంకట సోమశేఖర్ [గుడివాడ]

విజయకుమార్‌గారి కథ వప్పులో కాలు' చాలా బాగుంది. 'నిన్న—నేడు—రేపు' కథ కూడా బాగుంది. నేటి పరిస్థితులకు తగినట్లుగా వుంది.

యం. శంకర్ రెడ్డి, జి. కృష్ణారెడ్డి, ఆర్. భాస్కర్ [క నగర్]

* * *

శ్రీ గోపాలరెడ్డి గారు రచించిన 'ఆహుతి' కథ చాలా బావుంది. ఇకముందు అటువంటి కథలే ప్రచురించమని కోరుతున్నాం.

కుమారి లక్ష్మి, కృష్ణ. విశాఖపట్నం]

* * *

'ఆహుతి' కథ చాలా బాగుంది. చదువుతున్నంత సేపు నాకు చాలా బాధ అనిపించింది. మాలతి వంటి స్త్రీలు దేశంలో వున్నారనుకుంటాను.

సాలగ్రామం సుబ్బలక్ష్మి [శ్రీకాకుళం]

* * *

సీరియల్

4-6-71 తేదీతో ముగిసిన.. 'వాడిపోని—గులాబీలు' సీరియల్ చాలా చాలా బావుందని చెప్పటానికి సంతోషిస్తున్నాను. రచయిత శ్రీ యర్రం చంద్రశేఖరంగారికి మా ధన్యవాదాలు. అందులోని శారద రామం శ్రీపతిగార పాత్రలు మరవరానివి. అంత చెడు తిరుగుడు తిరిగిన సభాకరం అంత మంచి వ్యక్తిగా మారటం చాలా ఆశ్చర్యం. —లలితా సుబ్రహ్మణ్యం. [నెల్లూరు]


* * *

సీరియల్స్ రెండూ చాలా బాగున్నాయి. 'ముగింపు మీకూ తెలుసు' సీరియల్‌లో పార్వతికి ముందు ముందు ఏమి జరుగుతుందో అని చాల ఆత్రుతగా ఉన్నది. కథలు, మిగిలిన శీర్షికలు కూడ బాగా ఉన్నవి.

కుమారి అనగాని జయశ్రీ [హైదరాబాదు]

ముఖచిత్రం

ఈ వారం ముఖచిత్రం కె. ఆర్ విజయ చాలా బాగుంది. బాగుంది కాని మీరు ఆడవారి చిత్రాలే వేస్తున్నారు. కారణం? మగవారి ముఖచిత్రాలు వేస్తే బాగుంటుంది —కొండల్‌రావు, మద్రాసు]


తప్పక చూడండి!
అశోక్ బ్రదర్స్ సమర్పించు,
కామాక్షి ఏజన్సీస్ వారి,
మా ఇలవేల్పు
దర్శకత్వం: జి.వి.ఆర్. శేషగిరిరావు...
స్క్రీన్‌ప్లే జి.ఎన్.వేలుమణి
మాటలు రాజశ్రీ
సంగీతం జి.కె. వెంకటేష్
కెమెరా పి.భాస్కరరావు
ఆంధ్ర శ్రీకుమారస్వామి పిక్చర్స్. సీడెడ్ బలరామ్ పిక్చర్స్. నైజాం శ్రీ పద్మా పిక్చర్స్

ఉత్తరాలు

అట్ట చిత్రములన్నీ [3] బాగున్నాయ్. ఇక వి. య బొట్టు పొషన్లై పోద్ది.

ఆనందసాగర్ [రణస్థలం]

* * *

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అస్సోసియేషన్ వార నిర్వహించిన ఫిలిం బ్యాలట్ ద్వారా 1970వ సంవత్సరంలో విడుదలయిన చిత్రములనుండి ఉత్తమ కళాకారులను ఎన్నుకొనినారు. ఎన్నుకొనబడిన కళాకారులకు, సాంకేతిక నిపుణులకు ది 19—6—71 20—6—71 తేదీలలో చీరాలలో జరుగు ఆంధ్రప్రదేశ్ ఫిలిఫాన్స్ అస్సోసియేషన్ దశమ వార్షిక మహాసభలలో బహుమతి ప్రదానము, సన్మానము జరుగును. ఈ మహాసభలకు విజేతలయిన శ్రీయుతులు నాగేశ్వరరావు, శోభన్‌బాబు, రాజబాబు, నాగభూషణం, సత్యనారాయణ, మాష్టర్ ప్రభాకర్, కుమారి వాణిశ్రీ, చంద్రకళ, సలీమా, ఘంటసాల, ఆదుర్తి, మహదేవన్ మొదలగువారు పాల్గొనెదరు.

గౌరవనీయులైన మంత్రివర్యులు శ్రీ కొండా నారపరెడ్డిగారు, శ్రీ వాసుదేవరావుగారు, శ్రీ విజయ భాస్కరరెడ్డిగారు మొదలగు ప్రముఖులు ఆయా మహాసభలకు విచ్చేయుదురు. ఈ బహుమతుల ప్రదానోత్సవము చీరాల శాంతి థియేటరులో జరుగునని అసోసియేషన్ వారు తెలియజేస్తున్నారు.



తమిళనాడులోని ఉత్తర ఆర్కాటు జిల్లాకి చెందిన తంగాల్ ఆశ్రమం స్వాములవారు 3.5.71 నాడు సిద్ధి చెందారనీ, జూన్ 18, 19, 20 తేదీలలో మండలాభిషేకం జరుగుతుందనీ ఆశ్రమం వారు ప్రకటించారు.

ఇతర వివరాలకి,

గురూజీ మందరరామన్,
147, రామకృష్ణమటం రోడ్,
మదరాసు—4కి

వ్రాయవచ్చునని కూడా ప్రకటించారు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 25—6—'71
(శ్రీ విరోధికృన్నామ సం॥ ఆషాఢమాసం శు॥ తదియ)

సంపుటము : 64 సంచిక : 42

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1


విడి ప్రతి వెల 40 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
నటి జయలలిత



బరువు ఎక్కువైందా? రెండు పేలికలు తీసేస్తాను
ప్రపంచం విమర్శలు
పాక్ పరిపాలకులకే షేక్ అబ్దుల్లా మద్దతు
వృద్ధనావికుడు
OOMMEN

విఫలమైన ప్రభుత్వోద్యోగుల సమ్మె

ప్రభుత్వోద్యోగులు 56 రోజులు సమ్మెచేసి సాధించిందేమీలేదు బాధలు తప్ప. దృఢమైన వైఖరి అవలంబించి ముఖ్యమంత్రే విజయాన్ని సాధించుకున్నారని చెప్పడం సులభమే. సమ్మెదార్లు తమ ప్రధానమైనవి కోరికల్లో దేన్నీ ప్రభుత్వం చేత ఒప్పించలేక పోయిన విషయం కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నదే కదా.

కేంద్రోద్యోగులతో సమానంగా తాత్కాలిక సహాయాన్ని ఎన్. జి. వో.ల కార్యాచరణ సంఘాలు కోరాయి. వీటితో పాటు సిటీ ఎలవెన్సులు, ఇంటి అద్దె అలవెన్సులు లాంటి సౌకర్యాలను కూడా కోరారు. సమ్మె విరమణ అంగీకారం మూలంగా వీరికి తాత్కాలిక సహాయం ఏమీ లభ్యం కాలేదు. ఎలవెన్సులు మాత్రం లభించవచ్చును. పైగా సమ్మె చేసిన 56 రోజులకు వేతనం దొరకదు. కష్టాలు పడ్డారు కాబట్టి ఒక నెల వేతనం మొత్తం అడ్వాన్సుగా ప్రభుత్వం దయదలచి ఇస్తోంది. సెప్టెంబరు 1 నుంచి 12 మాసిక కిస్తుల్లో ఈ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వం రాబట్టుకుంటుంది. సమ్మెదార్లు కోరినట్లుగా సమ్మెలో పాల్గొన్న నేరానికి ఉద్యోగాలు కోల్పోయిన తాత్కాలికోద్యోగులను ప్రభుత్వం తిరిగి ఉద్యోగంలోకి తీసుకుంటుంది.

ఈ మాత్రం సమ్మె చేయక పోయినా ఉద్యోగులు సాధించుకోగలిగేవారు. సమ్మెచేసినా కూడా మొదటి వారం పది రోజుల తరువాతనే ముఖ్యమంత్రితో చర్చల కంగీకరించి ఉన్నా, 56 రోజులవేతనాలను కోల్పోవలసి వచ్చేది కాదు.

క్రమశిక్షణ, అయిక్యత

సమ్మెజరిగి పోయిన తరువాత ఈవిధంగా వ్యాఖ్యలు చేయడం కూడా సులభమే. కాని ఎప్పుడుకానంతగా ఈసారి ప్రభుత్వ సిబ్బంది సమ్మె ఎందుకు విఫలమైంది? సమ్మెలో పాల్గొన్న వారంతా క్రమశిక్షణను ఐక్యతను అపూర్వంగా ప్రదర్శించారు. ఆంధ్ర, తెలంగాణా విభేదాలతో చీలిపోయిన కనీస వేతనాల కర్మచారులంతా మళ్లీ ఏకమై పోరాటం కొనసాగించారు. ఐనా వైఫల్యం తప్పలేదు. ప్రభుత్వం ఏది ఇస్తే అది మహాప్రసాదంగా భావించి సమ్మెను విరమింప జేయవలసిన స్థితికి సమ్మెనాయకులు వచ్చారు. సమ్మెచేసిన కాలానికి వేతనాలు దొరకవని తెలియగానే అసలు సమ్మెదార్లలో నిస్పృహ కలిగింది. లాంఛనప్రాయంగా సమ్మె విరమణ ప్రకటన జరగక పూర్వమే ఉన్నత న్యాయస్థానం ఉద్యోగులు పనిలో చేరడం ప్రారంభించారు. మిగతా వారు కూడా చేరక ముందే విరమణ చేయడం లోనే విజ్ఞత ఉందని సమ్మె నాయకులు గుర్తించ వలసి వచ్చింది. కాని ఈ శోచనీయమైన స్థితి ఎందుకు ఏర్పడింది.

ప్రత్యేక రాష్ట్ర నిర్మాణ వాంఛ

అదివరకెన్నడూ ప్రభుత్వ సిబ్బంది సమ్మె 56 రోజుల దీర్ఘమైన కాలంవరకు జరుగలేదు. తెలంగాణా ప్రాంత ఉద్యోగులు చాలాకాలం సమ్మెచేశారు. ఐతే అందుకు రాజకీయమైన కారణాలు ఉన్నాయి. వీరి కోరికల్లో ప్రత్యేక రాష్ట్ర నిర్మాణ వాంఛకూడా ఉంది. ఆ విషయంలో ప్రభుత్వం కఠినమైన వైఖరి నవలంభించినా అసమంజసంగా కనుపించలేదు. అధిక వేతనాలకోసం లేక అదనపు కరువు భత్యం కోసం ఉద్యోగులు సమ్మెచేస్తామని ప్రకటించినప్పుడు సమ్మె ప్రారంభం కావడానికి ముందు లేక ప్రారంభమైన తరువాత కొద్దిరోజుల్లోనే ప్రభుత్వంతో ఏదో రాజీ జరుగడం సిబ్బందికూడా అంత కాకపోయినా కొంతవరకైనా తమ కోరికలను సాధించుకోవడం జరిగింది.

బాధ ఉద్యోగులదీ, ప్రజలదీ

ప్రభుత్వ వైఖరిలో ఇంత కాఠిన్యం లేక ధృఢత్వం ఏర్పడడానికి కారణం ఏమై ఉంటుంది? సమ్మె ప్రారంభమైనప్పుడు . కొందరు పెద్దలు కల్పించుకొని ఒప్పందానికి అనుకూలమైన స్థితిని కల్పించే వారు. ఈసారి తెన్నేటి విశ్వనాథంగారు లాంటి పెద్దలుకూడా ప్రభుత్వ వైఖరిలో సామరస్యాన్ని చొప్పించలేక పోయారు. ముఖ్యమంత్రి తమ 'అహింసాయుత సత్యాగ్రహం'లో కృతకృత్యులయారు. సత్యాగ్రహంలో సత్యాగ్రహం చేసేవారు బాధలకు లోనవుతారు స్వచ్ఛందంగా. కాని ఇలాంటి బాధను ముఖ్యమంత్రికాని ఆయ ప్రభుత్వంకాని పడి ఉంటే సమ్మె బహుశః ఇంతకాలం జరిగి ఉండేది కాదేమో. బాధంతా సమ్మె చేసిన ఉద్యోగులకు, దానిమూలంగా ఇబ్బంది పడిన ప్రజలకు మిగిలిపోయింది.

సమ్మెమూలంగా ప్రభుత్వం తనకు రావలసిన పన్నులు మొదలైనవాటిని వసూల చేసుకోలేక పోయినమాట నిజమే. కాని కార్యాలయాలు పని చేయనందున ఖర్చుకూడా మిగులతె కదా అందుకని ఆ బాధా లేదు.



త్రిపురనుంచి వచ్చే తూర్పు పాకిస్తానీ శరణార్థుల కోసం అమెరికా నాలుగు పెద్ద విమానాలను పంపిస్తున్నది. ఈ శరణార్థులకోసం యునైటెడ్ స్టేట్స్ ఇచ్చే పదిహేడున్నర మిలియన్ల సహాయంలో ఇదొక భాగంగా— అత్యవసర సదుపాయాల నిమిత్తం ఈ విమానాల్ని పంపిస్తున్నారు. 'సి. 130'గా పేర్కొందిన ఈ విమానాలు ప్రపంచంలో విపత్కర పరిస్థితుల నెదుర్కోడానికి ఉపయోగపడుతూ వున్నాయి. 45.000 పౌన్ల పరిమితి, గంటకి 360 మైళ్ల వేగమూ కలిగిన ఈ పెద్ద విమానాలు [illegible] ఎగరడానికి, దిగడానికి అనుకూలంగా వుంటాయి.

పాలకుల వైఖరిలో మార్పు

సిబ్బంది కోరికల వారి సమ్మె వెనుక కల న్యాయా న్యాయాల విషయమెలా ఉన్నా, పరిపాలన పట్ల మన పరిపాలకుల వైఖరిలోనే మార్పు వచ్చినట్లు కనిపిస్తున్నది. సమ్మె జరిగితే ఏమవుతుంది. సమ్మె చేసే ప్రభుత్వం పనులు జరుగకపోతే మాత్రం ఏమి? ఎవరడుగుతారు, అడుగగలరా? అన్న ధోరణి పరిపాలకులలో కనిపించింది.

కేరళ లోక్‌సభ ఎన్నికలకు పూర్వం అక్కడి ఉద్యోగుల సమ్మె చేస్తే కేరళ ముఖ్యమంత్రి అచ్యుత మీనన్‌కూడా కఠినంగానే ప్రవర్తించారు. ఆయన లోక్‌సభ ఎన్నికలనయినా వాయిదా వేయడానికి అంగీకరించారు కాని ఉద్యోగుల వత్తిడికి లోను కాదలచ లేదు. కేరళ ప్రభుత్వం కూడా సమ్మెకాలానికి వేతనం ఇవ్వ నిరాకరించింది. కాని మన ప్రభుత్వం ఎన్నికల పూర్వం సమ్మె చేసిన వారి కోరికలను మన్నించింది. ప్రభుత్వోద్యోగుల కూడా ఎన్నికలు ముందు సమ్మె చేసివుంటే ఫలితం వేరుగా ఉండేదేమో.

ఒకవైపు ప్రభుత్వం లేక ప్రభుత్వ పార్టీ రాజకీయంగా బల సంపన్నమవుతుంటే రెండవవైపు ప్రజల అవసరాలపట్ల ప్రభుత్వపు శ్రద్ధాసక్తులు కూడా సన్నగిల్లుతున్నాయి. ఇందువల్లనే ఈసారి ప్రభుత్వ సిబ్బందిసమ్మె, ఇంతకాలం జరుగ గలిగిందని భావించవలసి ఉంటుంది.

ప్రభుత్వోద్యోగుల మధ్య తరగతికి చెందినవారు. వీరిలో పోరాడేశక్తి పరిమితంగా ఉంటుంది. కార్మిక వర్గంలోని తెగింపు వీరిలో ఉండదు. కనుక 56 రోజులుమించి సమ్మె యలేకపోతే ఆశ్చర్యపడ నవసరం లేదు. ఇలా అనడం వారిని కించపరచడం కూడా కాదు.

ఎదురులేని బలం

ఒకవైపు ధరలను అదుపులో పెట్టక పైగా ఆహార పదార్థాలను పండించే రైతుకు హెచ్చు ధరలు చెల్లించాలని పట్టుబడుతూ రెండవ వేపు సంఘంలోని బడుగు వర్గాలకోసమని అధిక వేతనాలను అడగ వద్దని సిబ్బందికి ప్రభుత్వం చెప్ప గలుగుతున్నదంటే ఈరోజున అధికార పార్టీకి ఎదురులేని రాజకీయమైన బలముండడం వల్లనే నని వేరే చెప్పనక్కర లేదు.


అధిక వేతనాలు సిబ్బంది ఇబ్బందులకు విరుగుడు కాదు. వారికి వేతనాలు హెచ్చించనందున బాగు పడేది వ్యాపారస్తుల మాత్రమేనని బ్రహ్మానంద రెడ్డిగారు పదేపదే చెబుతూ ఉంటారు. ఇందులో సత్యం లేకపోలేదు. కొంతకాలం క్రితం ఆయన శ్రద్ధవహించి ఉద్యోగులకు సహకార సంఘముల ద్వారా న్యాయమైన ధరలకు వస్తు విక్రయమ్ము చేయించి సహాయం చేయాలని ఆ ప్రయత్నం చేశారు. కాని దురదృష్ట వశాత్తు ఈసహకార విక్రయ సంఘాలు సంతృప్తికరంగా పనిచేయలేదు. వాటిని మూసివేయవలసి వచ్చింది. ఇప్పుడు దాదాపు అన్ని ముఖ్య పట్నాలలో కూడా సూపర్ బజార్లు వెలిశాయి. ఇవికూడా సహకార సంఘాలే. వీటికి కేంద్ర సహాయం కూడా ఉంది. ఐనా ధరల పెరుగుదలను అరికట్టడం ప్రభుత్వానికి సాధ్యం కావడం లేదు.

ఈపరిస్థితులలో పరిమితాదాయాలు కల ప్రభుత్వ సిబ్బంది వేతనాలను హెచ్చించమని కోరకుండా ఎలా ఉండగలరు?

కొత్త పథకం

ఉద్యోగుల సహాయం కోసం ముఖ్యమంత్రి మళ్లీ కొత్త పథకం ఏదో ఆలోచిస్తున్నట్టు వారే చెప్పారు. అంటే సమ్మెను విఫలం చేసినప్పటికీ ఉద్యోగుల సమస్యను విస్మరించడానికి వీల్లేదన్న ఆయన గుర్తిస్తున్నారన్నమాట.

—వి. నాగేశ్వరరావు



ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

సిధియా రాణి సమాధి

నాలుగవ శతాబ్దానికి చెందిన సిధియాదేశపురాణ గారి సమాధిని సోవియట్ పురాశిల్ప వస్తు శాస్త్రజ్ఞులు కనుగొన్నారట. అస్థిపంజరానికి వజ్రవైడూర్యాలతో పొదిగిన బంగారు కిరీటం, వివిధ రకాల జంతువుల బొమ్మలున్న హారం, చేతులకు పదకొండు వుంగరాలు, బంగారం పొదిగిన చెప్పులు జత, తదితర నగలు వున్నాయట. ఆమె అస్థిపంజరం ప్రక్కన మరో నాలుగేళ్ళ కుర్రాడి అస్థిపంజరం కూడా వుందట. ఆకుర్రాడు బహుశా ఆమె కుమారుడయ్యుండచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారట. కాకసస్ పర్వతాలకు, డాన్యుబ్‌కూ మధ్య వున్న ప్రదేశంలో వీరు నివసించేవారట.

12 అంతస్తుల భవనంపైనుంచి పిల్లలని తోసి ఆత్మహత్య చేసుకున్న యువతి

26 ఏళ్ళ లక్ష్మీనటేశన్ అనే ఆమె సింగపూరులో 12 అంతస్తుల భవనం పైనుంచి తన



నల్గురు పిల్లలను క్రిందికి తోసి, అనక తనూ దూకి ఆత్మహత్య చేసుకుందట. 'నాంఖా చర్యకు ఎవరూ బాధ్యులు గారు. నాపిల్లలను హత్యచేస్తి, నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని ఒక చీటీలో రాసి, తన ... కల్పుకున్నదామె. ఎవరూ వాసినా, కారణమేమిటో మాత్రం రాయలేదట.

పెళ్ళి కుదరని పిల్లల తల్లులు

బ్రిటనులో లోకువ పెళ్ళిళ్ళబ్యూరోలు ప్రారంభమయ్యాయట. లెక్కకు మొహాంలో వెయ్యి బ్యూరోలయినా వెలిశాయట. తమకు కావాల్సిన గుణగణాలున్నవారు దొరక్కపోవడం వలననే చాలా మంది వివాహాలు చేసుకోడానికి వెనుకాడుతున్నారని, కనుక ఒక బ్యూరో సహాయంతో అట్టివారు ... వున్న వారిలో నచ్చిన వారిని ఎన్నుకోవలసి వుంటుందని ఓ బ్యూరో నడుపుతున్న మిస్ హిదర్ జనెట్ అనే ఆమె అన్నదట. ఈ బ్యూరోలో కొత్తగా యౌవ్వనంలోకి అడుగు పెట్టినవారు, అడుగు అవతల పెడుతున్నవాళ్ళు, పెట్టేసినవారు కూడా సభ్యులుగా వున్నారట. అన్నిరకాల వృత్తుల వారూ వున్నారట. వివాహమేకాకుండా పిల్లలతల్లులైన కన్యలు (!) కూడా వున్నారని, ఎట్నొచ్చీ అలాటి వారికి మనువు కుదరడం కాస్త కష్టమనీ అలెన్ అనే ఒక బ్యూరో సొంతదారిణి అన్నదట.

పాక్ సైనికుల పశుప్రవృత్తి

పాకిస్తాన్ యుద్ధ సైనికులు తమ యిష్టం వచ్చిన ఆడవారిని ఎత్తుకు పోయి, స్వేచ్ఛగా వారిని చెరచి, ఆనందించి వదిలి పెట్టున్నారట. ... దారుణంగా చెరచబడి, ఆరోగ్యం పోగొట్టుకున్న ... ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారట. ఈ విషయం అగర్తలకు వచ్చిన ఒక ... చెప్పారట.

సినిమాహాలులో బాల్కనీ కూలి ముగ్గురి మరణం

హైదరాబాదులో ఒక సినిమా హాలులో శబ్దం ... చేసేగది (మేడమీది) భాగం—బాల్కనీ మీద కూలి, ముగ్గుర్ని పొట్టన పెట్టుకుందట. ... శరీరాలు నుజ్జునుజ్జయిపోవడం వల్ల వారెవరో కూడా గుర్తు తెలీలేదట.

లాహోర్ దుస్థితి

అవిభక్త పంజాబుకు గర్వ కారణమైన లాహోరు యీనాడు నీచాతి నీచమైన స్థితిలో వుంది.. లాహోరులో యీనాడు లేని చెడ్డతనం లేదని డాక్టర్ ముబ్‌షిర్ హుస్సేన్ అన్నారట. ఎంత లేదన్నా నగరంలో 1670 గూండాలైనా వున్నారని, వారు సుమారు 230 జూదగృహాలు, 360 వేశ్యా గృహాలను నడుపుతున్నారని ఆయన అన్నారట.

ఉన్నతోద్యోగుల ఉలికిపాటు

సమాచార, ప్రజాబంధు శాఖకు చెందిన ఒక ఆఫీసరుగారికి కలకత్తా ప్రభుత్వం మే 28వ తేదీన బర్తరఫ్ పత్రాన్ని సుమారు సాయంత్రం నాలు గ్గంటలకు యిచ్చి, ఇచ్చిన గంటలో ఆయన్ని వుద్యోగంలోంచి తీసేసిందట. ఈ సంఘటన ప్రభుత్వ వున్నతోద్యోగులకు వులిక్కిపాటు కలిగించిందట.

తొమ్మిదినెలల పిల్లకి నాలుగేళ్ల పిల్లాడికి పెళ్లి

కొత్వాయ్ అనే గ్రామంలో వుయ్యాలలో క్యార్ క్యార్ మని ఏడిచే తొమ్మిదినెలల పసిపిల్లకూ నాలుగేళ్ళ చంటి పిల్లాడికీ వివాహం జరిగిందట. ఇది బాల్య వివాహమవ్వా!! ఏమో బాబూ!

పారిపోవడానికి వీలుకాక ఆత్మహత్యకి పూనుకున్న నేరస్తుడు

336 అత్యాచారాలలో ప్రముఖపాత్ర వహించిన హరిసింగ్ అనే 35 ఏళ్ళ యువకుడు, తాను పోలీసులకు పట్టుబడడంకన్నా చనిపోడమే మేలని ఆత్మహత్య చేసుకున్నాడట. అతనికి కొంత ముఠా వుందట. దొంగనోట్ల వ్యాపారం యీతనికి వెన్నతో పెట్టిన విద్యట. 2వ తేదీన హరిసింగ్ [డిల్లీ] తిలక్ నగర్‌లో తనచుట్టాలింటికి వెళుతున్నట్టు పసిగట్టిన పోలీసులు అతన్ని వెంబడించారట. ఆ విషయాన్ని పసిగట్టిన హరిసింగ్ తన గమ్యాన్ని మార్చేసరికి, పోలీసులు అతన్ని వెంబడించడం మానలేదట. దాంతో అతను పరిగెట్టే కారులోంచి దూకి, అశోకనగర్లో ఒక ఇంట్లో దాక్కున్నాడట. పోలీసులు ఆ యింటిని చుట్టుముట్టేసరికి అతను పారిపోవాలని ప్రయత్నించి కుదరక, నేరుగా ... యటికి వచ్చి, పిస్తోలుతో పేల్చుకుని వెంటనే ప్రాణాలను తీసుకున్నాడట.

పట్టపగలు రు. 20 వేల దోపిడీ

పాటియాలలో మల్టీపర్పస్ స్కూలు వుద్యోగులకు జీతాలివ్వాలనే వుద్దేశంతో బ్యాంకునుంచి 2వ తేదీ పట్టపగలు 20 వేల రూపాయలు తీసుకుని ఇద్దరు వుద్యోగులు స్కూలుకు వెళుతుండగా వారిముందు వో కారు ఆగిందట. అందులోంచి దిగిన ఒకవ్యక్తి ఆ వుద్యోగులలో డబ్బు పట్టుకున్నవ్యక్తిని బలవంతంగా కారులోకి లాగాడట. మెరుపులా కారు కదిలిపోయిందట. ఆయన చేతిలోంచి ఆ డబ్బు లాక్కుని, పరిగెట్టే కారులోంచి ఆయన్ని నెట్టేశారట ఆ ఘనాపాటీలు — పాపం!



ముద్దు వద్దు

కేంద్ర ఫిలిం సెన్సారు బోర్డు వారు మద్రాసులో కూడి, ముద్దు మనకొద్దు అని ఏకగ్రీవంగా తీర్మానించారట. ముద్దు మన సాంప్రదాయానికి విరుద్ధమని [తెరమీద మాట] గనుక అట్టి ముద్దును మనం ప్రోత్సహించకూడదని వారు అన్నారట. మన జాతీయతనూ కుటుంబనియంత్రణనూ చాటే సినిమాలనే తీయమని ఆర్. సి. దత్ అన్నారట. వాటీజ్దట్! ఆరకంగా సినిమాలు తీస్తే అవన్నీ డాక్యుమెంటరీలంత బోరుకొట్టవూ!

డాక్టర్లకి అర్థంకాని పెరుగుదల

కెయిరోలో ఝూమ్మని ఎదిగిపోతున్న ఒకబాలు విషయం అర్థంగాక డాక్టర్లు తమ తమ బుర్రలు పట్టుకూర్చున్నారట. ఆ కుర్రవాడు త ఎనిమిది నెలల్లో 31 సెంటిమీటరు [12 అంగు



ళాలు] ఎదిగాడట. ఇప్పుడతని పొడవు 216 సెంటిమీటర్లట. ఇంతవరకూ ఎలా వున్నా ఇక మీద టూ కుర్రాడు ఎదిగితే కాస్త కష్టమని, రక్తప్రసారమూ, ఆహారమూ శరీరానికంతటికీ పంపిణీ అవడం కష్టతరమని డాక్టర్లంటున్నారట.

అలవాటు తప్పకుండా చేసిన సిగరెట్ కంపెనీ పై దావా

వర్జీనియా లారెన్స్ అనే ఆమె అతిబలవంతం మీద సిగరెట్లు కాల్చే అలవాటును వో రెండువారాలు ఆపుకున్నదట. వోనాడో పోస్టు జవాను రెండు సిగరెట్ల ప్యాకట్లను పడేసిపోయాడటామె యింట్లో, లారెన్స్ ఆ సిగరెట్లను కాల్చి, కాల్చగా మిగిలిన వాటిని తన భర్తకు చూపించిందట. న్యాయవాదయిన ఆతను తన భార్యచేత కోర్టులో ఆ ఉచిత సిగరెట్లు పంపిణీ చేసిన కంపెనీ మీద 500000 డాలర్లు దావావేశాడట. (3,75,00,00 రూపాయలట) ఈ కేసులో తన భార్య తరపున మాట్లాడుతూ



నెం. 83: 8 క్లూలు (తెలుగు తర్జుమా)

1. అహంకారం / అజ్ఞానం / అసహనత, మరియు స్వార్థతారహితమై యున్న పక్షములో మానవ స్వభావం జాలికరం మరియు దయాళువై యుండును.
2. కళాకారులందరూ బలాత్కారంగా కొంత మేరకు చలచిత్తులై / సంప్రదాయద్రుష్ట వాదులై / ధ్యానపరులై యుందురు.
3. ప్రతీసభ్యత / రాష్ట్రం / మతం తన స్థానము కలిగియున్నది. అభివృద్ధి కొరకు తన పాత్రను నిర్వర్తింపవలసి యున్నది. మానవ జాతికి తన సందేశమైనటువంటి మాటను ప్రపంచానికి చాటవలసి యున్నది.
4. పిల్లలతోపాటు నివసించుచున్నప్పుడ కొంచె మైనా రూఢపరాయణత / ఆదర్శత / ఆశాపాశత లేకుండా వుండదు
5. నిర్దయత్వం / బానిసత్వం / పిరికితనం పిల్లయందును, పెద్దలయందును కూడ హీన భావములను పెంపొందించును మరియు మాన—మర్యాదకు లోపమును పూర్తిగా కలిగించుతుంది.
6. జీవనం / సాహిత్యం / ప్రేమయొక్క శక్తి —ఆనందం మరియు భవ్యత అద్భుతం.
7. మీరు విశుద్ధ వ్యక్తిత్వం / లోకప్రియత్వం / నిపుణత్వం మరియుసన్మానమును కొనజాలరు.
8. అన్నిటికంటె అత్యంత ఆదర్శ స్వరూప ఆనందం బలిదానం / సేవ / సామాన్యత యందు లభించుతుంది.

గమనిక: ప్రతి క్లూయందును రెండు పదములను కొట్టి వేయవలెను.

రు. 5

లకు

6

కూపన్లు

No. 83 8 CLUES

(1) Human nature is compassionate and merciful when freed from Arrongance / Ignorance / Intolerance and selfishness
(2) All artists are of necessity in some measure Capricious / Conservative / Contemplative.
(3) Every Civilization / Nation / Religion has its oWn place, its part of evolution to perform, its word, to the world which is its message to mankind
(4) A little Conservatism / Idealism / Optimism is not out of place when living with young people
(5) Cruelty / Slavery / Timidity fosters in children, as well as in adults, inferior sentiments and generates an absolute lack of dignity.
(6) Wonderful is the might and mirth and majesty of Life / Literature / Love.
(7) You can't buy genuine Personality / Popularity / Proficiency and respect
(8) The most ideal joy is found in Sacrifice / Service / Simplicity.

Note; Cancel two words in each clue,

ఎక్కువ ఎంట్రీ ఫారములు

మా ఆఫీసు నుండి లేక మా ఏజెంట్ల నుండి మీకు కావలసినన్ని ఫారములు లభించును. 6 కూపనులు గల ఒక ఫారం వెల 5 పైసలు.

లిట్‌క్విజ్ కొటేషను లన్నియు రచయితల రచనల నుండి గ్రహింపబడినవి. అవి వేనికవే పూర్తి అర్థములు గలవి. ఒక్కొక్క క్లూకు మారు పదములు అక్షర క్రమమున యేర్పాటు చేయబడినవి. మొదటి మారు పదముల యొక్క అక్షరక్రమమున క్లూలన్నియు యేర్పాటు చేయబడినవి. లిట్‌క్విజ్ వీక్లీ అఫిషియల్ సొల్యూషనుతో రచయితల పేర్లు, వారి రచనల పేర్లు ప్రకటింపబడును.

ఒకవారం విపరీతం

అలాగ కిటికిలోంచి సిగరెట్లు పడెయ్యడం వలననే తన భార్యకు మళ్ళీ యీ దురల్వాటయిందన్నారట.

అడగని వారికి కూడ వుచితంగా సిగరెట్లు పంచడం అనే విషయాన్ని బహిష్కరిస్తూ లాస్ ఏంజలిస్‌లో వో బిల్లు ప్రవేశ పెట్టారటంతకు ముందే. కనుక యీాయన దాన్ని ఆధారం చేసుకొని యీ కేసు పెట్టారట. కేసులో తన అత్తగారు కేన్సర్ రోగంతో మరణించినట్టు ఆయనన్నారట.

9 అంతస్తుల భవనం పైనుంచి పడ్డ రెండేళ్ల బాలుడు

న్యూయార్క్‌లో వో రెండేళ్ళ పిల్లాడు తొమ్మిది అంతస్తుల భవనం మీంచి వో పొదలో పడ్డాడట. పొదలో పడడం వల్ల (27 మీటర్ల ఎత్తు) వొళ్ళు కాస్త గీసుకుపోవడం, చిన్నచిన్న దెబ్బలు తగలడం జరిగిందని, కుర్రాడు మాత్రం హాయిగా వున్నాడని వార్త!! ఆయురన్నం ప్రయచ్ఛతి అంటే యిదే గావును.

ఆకలి— ఆగ్రహం

సహదేవన్‌పట్టిలో 85 ఏళ్ళ మునుసామి అనే అతని భార్య పదేళ్ళ క్రితం అతన్ని వదిలి లేచిపోయిందట. 15 ఏళ్ళ కొడుకు వెంకటేశన్ వండి, తనింత తిని, తండ్రి కంత పెట్టేవాడట. అయితే అతను కుర్రవాడవడం వల్ల వీధుల్లో ఆటలకు పోయి వచ్చి, ఆలస్యంగా వంట ప్రారంభించేవాడట... ఈవిషయంలో తండ్రి కొడుకులకు తగూలొచ్చేవట. ఒకరోజున వెంకటేశన్ వేలూరు వెళ్ళి, సినిమా చూసి యింటికి వచ్చేసరికి, రోజంతా తిండి లేక వస్తున్న మునుసామి అతనికి మట్టి తీసే పారతో స్వాగతం చెప్పాడట నడినెత్తి మీద. దాంతో వెంకటేశన్ తల పగిలి, రక్తపు మడుగులో పడి, విలవిలా తన్నుకుని ప్రాణం వదిలాడట.

లైట్స్ ఆన్ :

బర్ద్వాన్ జైలు నుంచి కొత్వా సబ్ డివిజనల్ కోర్టుకు వో ఆరుగురు నక్సలైటులను పోలీసులు రైలులో తీసుకు వెళ్తూ, శ్రీ ఖాండా రేసరికి సాయుధులైన మరికొంతమంది నక్సలైటులు ఆ పోలీసులమీద పడి, ముగ్గురు పోలీసులను చంపి పారిపోయారట. దాంతో పోలీసులకు కోపం వచ్చి, విధినిర్వహణలో తమకు తగు రక్షణ కల్పించలేదని తమ పై అధికారులమీద తిరగబడ్డారట.

కలకత్తాకు చెందిన ఇల్ సో బా లో 32 ఏళ్ళ నిర్మార్ బెనర్జీ అనే సి. పి. యం. వ్యక్తిని 29వ తేదీ [మే] న ఎవరో పొడిచి, చంపేశారట. హవురా జిల్లాకు చెందిన బాలీలో 20 ఏళ్ళ శ్యామల్‌సేన్ అనే యువకుణ్ణి ఎవరో చంపి పారిపోయారట.

LITQUIZ No. 83

Rs. 1,15,000

5th ANNIVERSARY BUMPER

BIGQUIZ

1 ST PRIZE Rs 50,000 — UPTO 2 ERRORS Rs 15,000 — MAIN (ALL CORRECT) Rs 30,000

ANNIVERSARY GIFTS Rs 20,000 EVERY WINNER WILL GET A VALUABLE GIFT

ప్రధానాంశములు

1) గొప్ప బహుమతులు
2) ఎంట్రీ ఫీజులో తగ్గింపు
3) క్లూల సంఖ్యలో తగ్గింపు
4) ప్రతి విజేతకు వస్తురూపంలో బహుమతి
5) కొత్త సంవత్సరానికి — డాకీ క్విజ్
6) పూరిగా సరిక్రొత్త పథకము
7) అన్ని నగదు బహుమతులు (వోచర్లు కావు)

లిట్‌క్విజ్ నెం. 83 అధికార ఎంట్రీ ఫారము

మొత్తము బహుమతి రు. 1,15,000/— ఆఖరు ముగింపు తేదీ 7–7–71 బుధవారం

ADDRESS LITQUIZ No. 83 ALANKAR BALARAM STREET BOMBAY - 7

	1 Re. 1			2 Re. 1			3 Re. 1		
1	ARROGANCE	IGNORANCE	INTOLERA-	ARROGANCE	IGNORANCE	INTOLERA-	ARROGANCE	IGNORANCE	INTOLERA-
2	CAPRICIOUS	CONSERVA-	CONTEMPL-	CAPRICIOUS	CONSERVA-	CONTEMPL-	CAPRICIOUS	CONSERVA-	CONTEMPL-
3	CIVILIZA-	NATION	RELIGION	CIVILIZA-	NATION	RELIGION	CIVILIZA-	NATION	RELIGION
4	CONSERVA-	IDEALISM	OPTIMISM	CONSERVA-	IDEALISM	OPTIMISM	CONSERVA-	IDEALISM	OPTIMISM
5	CRUELTY	SLAVERY	TIMIDITY	CRUELTY	SLAVERY	TIMIDITY	CRUELTY	SLAVERY	TIMIDITY

	4 Re. 1			5 Re. 1			6 FREE		
1	ARROGANCE	IGNORANCE	INTOLERA-	ARROGANCE	IGNORANCE	INTOLERA-	ARROGANCE	IGNORANCE	INTOLERA-
2	CAPRICIOUS	CONSERVA-	CONTEMPL-	CAPRICIOUS	CONSERVA-	CONTEMPL-	CAPRICIOUS	CONSERVA-	CONTEMPL-
3	CIVILIZA-	NATION	RELIGION	CIVILIZA-	NATION	RELIGION	CIVILIZA-	NATION	RELIGION
4	CONSERVA-	IDEALISM	OPTIMISM	CONSERVA-	IDEALISM	OPTIMISM	CONSERVA-	IDEALISM	OPTIMISM
5	CRUELTY	SLAVERY	TIMIDITY	CRUELTY	SLAVERY	TIMIDITY	CRUELTY	SLAVERY	TIMIDITY

83 BIGQUIZ — ALL 3 FREE AFTER 6 COUPONS

	1 FREE			2 FREE			3 FREE		
1	ARROGANCE	IGNORANCE	INTOLERA-	ARROGANCE	IGNORANCE	INTOLERA-	ARROGANCE	IGNORANCE	INTOLERA-
2	CAPRICIOUS	CONSERVA-	CONTEMPL-	CAPRICIOUS	CONSERVA-	CONTEMPL-	CAPRICIOUS	CONSERVA-	CONTEMPL-
3	CIVILIZA-	NATION	RELIGION	CIVILIZA-	NATION	RELIGION	CIVILIZA-	NATION	RELIGION
4	CONSERVA-	IDEALISM	OPTIMISM	CONSERVA-	IDEALISM	OPTIMISM	CONSERVA-	IDEALISM	OPTIMISM
5	CRUELTY	SLAVERY	TIMIDITY	CRUELTY	SLAVERY	TIMIDITY	CRUELTY	SLAVERY	TIMIDITY
6	LIFE	LITERAT-	LOVE	LIFE	LITERAT-	LOVE	LIFE	LITERAT-	LOVE
7	PERSONAL-	POPULAR-	PROFICIE-	PERSONAL-	POPULAR-	PROFICIE-	PERSONAL-	POPULAR-	PROFICIE-
8	SACRIFICE	SERVICE	SIMPLIC	SACRIFICE	SERVICE	SIMPLIC-	SACRIFICE	SERVICE	SIMPLIC

ఈ క్విజ్ ప్రవేశమునకు సంబంధించిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/—. ఈ పూర్తి ఎంట్రీ ఫారము (6 కూపనులకు) ఫీజు రు. 5/— M. O. రసీదు / I. P. O. / లిట్‌క్విజ్ క్యాష్ రసీదు / ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. దాని నెం. ....

నెం. 84 ఫారములు పొందుటకై దీనిని పూర్తిచేయండి

FULL NAME ....
....
ADDRESS ....
....
....
POST.................. DIST..............

83 (ASVP)

IN ENGLISH BLOCK LETTERS

FULL NAME ....
....
ADDRESS ....
....
....
POST .... DIST..............

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

గమనిక: ఎన్నియు కొటేషనులు. ఏనికి రచయిత సాధన పదముతో పరియైన జవాబులు అఫిషియల్ సొల్యూషన్ తేది 11-7-71 గల సండే స్టాండర్ సిటి ఎడిషన్ కడపటి పేజీ యందున్నూ, బహుమతుల పట్టి లిట్‌క్విజ్ 83కి అద్యాప్తు 18-7-71 యందును ప్రార్తి కూపనులు తేది 25-7-71 సండే స్టాండరు యందున్నూ ప్రకటింపబడగలదు. 30 పైసలు పంపి 9 భాషలలో, అనగా తమిళము, తెలుగు, కన్నడ భాషలందుగూడ తర్జుమాలను పొందండి.

6 వ సంవత్సరం ప్రారంభము

సూచిక. 1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే రెండు పదములను గీతతో కొట్టివేయండి. 2) ఒక కూపన్ మాత్రమే పంపినచో ఇతర కూపనులన్నీ కొట్టివేయండి. (3) ఎంట్రీ రుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండి పొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. 4) I.P.O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 83, బొంబాయి—7 వారికి చెల్లించవలసినట్లు ఉండవలెను.

ప్రశ్నోత్తరం

....కె. రామలక్ష్మి....

వై. కె. ఆర్, కొత్త తుంగపాలెం

జీవితంలో మరపురాని సంఘటన ఏది?

ఉంది బ్రదర్, కాని చెప్పలేను!

తారాకృష్ణ, పిఠాపురం

సినీ పాటలు వ్రాసే జయదేవ్‌గారు, పత్రికలో కార్టూనులువేసే జయదేవ్‌గారు ఒకరేనని విన్నాను. నిజమేనా?

కానే కాదు, సార్.

కె. ఎస్. ఆర్, ముదిగొండ

మీ జవాబులు అహంభావంగా వుంటాయి: కారణం?

అహంభావం కాదు. ఆత్మవిశ్వాసం అనండి. నంగిరితనం లేకుండా అనండి.

డి. జె. పి, బరంపురం

కొందరికి కూతురు పుడితే ఎందుకండీ అంత అసంతృప్తి?

పుట్టేవందుకు కాదా అసంతృప్తి. రాబోవు రోజులను తలచుకొని!

పి. ఎ. ఎల్, నెల్లూరు

మొగవారికి గ్రంధాలు అంకితం యిస్తే కృతిభర్త అంటారు ఆడవారికిస్తే?

కృతిసఖి అంటే తప్పని అనుకోను.

జె. ఎస్. పి, విశాఖపట్నం

ఏమండీ మగవారంటే పగ ఎందుకండీ?

ఎవరు చెప్పారు మీకు?

రమణశ్రీ, నారాయణపురం

మీరు అరుద్రగారిని చూసి ఏమి నేర్చుకున్నారు?

ఓర్పు!

దేవుడికీ దెయ్యానికీ తేడా ఏమిటి?

దెయ్యానికి పాదాలు వెనక్కుంటాయిట?!

ఎ. ఆర్. కె, ఎల్లమ్మపురం

ముగురాడువారు కూడిన పట్టపగలు చుక్కలు పుట్టించును అన్నారు కదా మరి ముగ్గురు మగవారు కూడిన?

మూడుసార్లు పుడుతాయి.

ఎన్. ఎస్. ఆర్, వెల్లంపల్లి

ఈ జన్మల పరంపరలో మొదటి జన్మ ఏది? చివరి జన్మ ఎప్పుడు?

సుందూరివారి మానవావతారం చదవడం లేదా?

ఎస్. పి, హైద్రాబాదు

చీలం చినిగిన బట్ట పారవేసి కొత్తది తెచ్చుకున్నట్టే భార్యపోయిన మరుక్షణం ఆ స్థానం నిండిపోతుంది. ఆ స్థానగ్రహీత కైనా అదే జరిగేది. కాబట్టి ఆడదాని విలువ మగవాడు గుర్తించవేలేడు.

గుర్తించవలసేకదా— ఆ స్థానం భర్తీ చేయవలసి రావడం, ఏమంటారు?

ఐ. ఎస్, పెనికెల్లు

మీ జవాబులను పట్టి చూస్తే మీరు స్వార్థపరులు అనుకొంటా. ఏంతవరకు నిజం?

మాటికి నూరుపాళ్ళూ.

కె. ఐ. వి, ద్రోణాచలం

బాధలకు నిలయమైన హృదయంలో ప్రేమ అభిమానం ఆత్మీయత అనురాగం వీటికి చోటుండదా?

ఎందుకుండదు— కొంచెం కొంచెం!

టి. జె. ఆర్, కేరాఫ్ 99 ఎ. పి. ఓ.

ఈ రోజుల్లో నటీమణులంతా చివర శ్రీ పెట్టుకుంటూ రెండుచేత?

అది వున్న ఒకరిద్దరు బాగుపడ్డం చూసి.

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

కొంత ఆడవాళ్ళకి గయ్యాళితనం అందం యిస్తుంది సుమండీ!

నిజమే. అందుకే మగవాడు సత్యభామలాంటి భార్యని కోరుకుంటాడు— వస్తు రుక్మిణిలాంటిది కావాలని డిస్తున్నా!

కుమారి అనిత, టి. బి. రం

రామలక్ష్మిగారూ రచయితలూ రచయిత్రులూ మీ కంటె గొప్పవారుండగా ప్రశ్నావళికి సమాధానాలివ్వడానికి మీరెలా నియమింప బడ్డారో చెప్పకలరా?

ఏముందీ, వో రోజు ఉదయాన్నే సంపాదకులు పుష్పకం క్కి లోకసంచారం చేస్తూ ప్రశ్నావళికి సమాధానాలు ఎవరిస్తారంటూ ముల్లోకాలూ తిరిగారట అంతా నమ్మకా లుల్లాగా పిండి రుబ్బుతూ తెరిపిలేకుం ఉన్నారట. ఒకటే రచనా వ్యాసంగం! 'ఎలాగబ్బా' అని వో చోట ఆగారట. ఇక్కడే పక్కని చెట్టుకానుకుని రామలక్ష్మి జేమ్సుబాండ్ చదువుతూ, పెప్రిమేన్ నల్చుకుంటూ పక్కనే బటాణీలూ, వేరుసెనక్కాయలూ పెట్టుకు నవులుతూ వుందట. 'ఈమే నా ప్రశ్నావళికి తగిన సమాధానం' అనుకుని 'యమభటులను పంపుతానన' గ్రుయి పట్టు తెచ్చారట సంపాదకులు!!

జె. పి. కె, మద్రాసు

మీరీ మధ్య సెన్సారు వారిపై నింద ఆరోపిస్తున్నట్టు తోస్తోంది. అసలు సెన్సారుపై మీ అభిప్రాయం వినాలని ఉంది.

తెలిసిన నిజాల్లో వెయ్యోవంతు కూడా రాయ లేదు నేను. అదే నిందా రోపణ అంటున్నారే! అసలీ సెన్సారెందుకు? ప్రజల అభిరుచులకి ఈ అభిరుచులు కొలబద్దలా ఏమిటి? వద్దన్నది చేస తీరాలన్న బలహీనతలు కల మానవాళికి ఎవరో కొందరు అసభ్యం అన్నంత మాత్రాన చూడగూడదనీ, వినగూడదనీ చెప్పకూడదని గాంధిగారి కోతుల్లాగా కళ్ళు మూసుకుంటూరా? సెన్సారింగ్ పద్ధతి డెన్మార్కులోలాగా తీసెయ్యాలంటాను. తీసేసిన కొత్తలో జనం, సినిమాలూ, పుస్తకాలూ వెర్రితలలు వేయవచ్చు. కాని అది యిట్టే సమసిపోతుంది—మోహంమొత్తి. కాని అవాంఛనీయమైన కట్టుబాట్లు శాశ్వతంగా మనిషి మనస్సుని 'ఇపమాడు' అని ప్రోత్సహిస్తూనే ఉంటాయి.

సాగరశ్రీ, అర్కగడ్డ

మీకు అంతా కూతుళ్ళనే విన్నాను. వంశోద్ధారకునికై ప్రయత్నించ లేదా? మీ మరణాంతరం నిర్వహించవలసిన కార్యక్రమం గురించి ఆలోచించారా?

బ్రతికున్నన్నాళ్ళే యీ ప్రాకులాటలన్నీ బ్రదర్, చచ్చిన మరుక్షణం ఈ శరీరం గతి ఏమిటో అందరికీ తెలుసు. అనాథప్రేత సంస్కారం మొక్కుబడి చేసినంత పుణ్యంట— ఏ చిరునామా గుర్తుంచుకుంటాను. ఆ పుణ్యం మనవే దక్కించుకుందువు గాని. సరేనా.

ఎన్. ఎస్. ఎన్, యూపర్ల

ఈ ప్రపంచంలో కెల్లా విచిత్రమైనదేమిటి?

మానవుల ప్రవర్తన. వో క్షణంలో ఒకలాగ మరుక్షణంలో ఒకలాగా ప్రకృతి కూడా మారదనంత తరతాతరాల మానవ మనస్తత్వంకు టొ వింతేముంది?

పి. ఎం. పి, రావలి

వివాహ విషయంలో ఎన్ని ఆటంకాలొచ్చినా మా మనసు మారలేదు. చెప్పడు మాటలవల్ల నేమో ఆమె ముభావంగా ఉంటుంది.

బహుశా చెప్పుడు మాటల అవాంతరం ఆమె ఊహించి ఉండదు. అదే పెద్ద అవాంతరం!



సమాంతర రేఖలు

మదిర భానుమూర్తి

'రాజ్యాన్ని మొగుడు వదిలేశాట్ట — విన్నావా?'...అని అడిగింది అత్తయ్య.

'ఊహు! రాజ్యమే మొగుణ్ణి వదిలేసిందట...' ఇది మామయ్య వ్యాఖ్య.

అత్తయ్య ఆడదాన్ని, మామయ్య మగవాణ్ణి సమర్థించటానికి ప్రయత్నిస్తున్నట్టు కనిపించింది. ఏది ఏమైనా ఒకటి మాత్రం నిజం! రాజ్యం, ఆమె భర్త రమణారావు ఇప్పుడు భార్యాభర్తలుగా ఉండటం లేదన్న మాట!... అదే అడిగాను అత్తయ్యనూ మామయ్యనూ. వాళ్ళకీ వివరాలేమీ తెలియవన్నారు.

సవివరంగా తెలియకపోయినా ఆ వార్త నన్ను బాగా కదిలించిందనే చెప్పాలి! ఎందుకంటే వాళ్ళ పెళ్ళి విషయంలో నా ప్రమేయమూ కాస్త ఉంది. నా ప్రమేయం లేకపోతే వాళ్ళు పెళ్ళి చేసుకునేవారా? కాదా? అన్నది ఇప్పుడు ప్రశ్న కాదు. ఆ మాటకు వస్తే ఎవరి ప్రమేయమూ లేకపోయినా వాళ్ల పెళ్లి తప్పకుండా జరిగే ఉండేది! వాళ్ల స్వభావాలే అల్లాంటివి.

నాకు మాత్రం ఆ వార్త వినగానే అనేక విధమైన ఆందోళన కలిగింది. అసలిది నిజమా? కాదా? అన్న సంశయమూ కలిగింది.

వాళ్లిద్దరూ ఒకరి నొకరు ఎంతగా వాంఛించారో, ఒకరి కోసం ఒకరు ఎంతగా వెంపర్లాడారో తెలిసిన వాళ్ళకి ఈ వార్త ఒక పట్టాన నమ్మరానిదే!

వాళ్ళ పెళ్లిని ఎవరూ ప్రోత్సహించలేదు. రాజ్యం తన కోడలు కావటానికి రమణారావు తండ్రి సుతరామూ ఒప్పుకోలేదు. దానిక్కారణం ఇదమిత్థమని ఆయనే చెప్పలేక పోయాడు. కులం, శాఖ ... ... ఇలాంటి వేమీ కాదు ఆయన అభ్యంతరాలు, రాజ్యం అంటే అదోకరకమైన అయిష్టత — అంతే! నిజానికి అదొకరకమైన 'ఎలర్జీ'. కారణం పైకి చెప్పలేని బలహీనతైనా కావచ్చు; లేకపోతే నిష్కారణంగానే అందరికీ కొందరిని చూచినప్పుడు కలిగే అయిష్టతైనా కావచ్చు. రాజ్యం చదువుకున్నది కావటం ఆయనకు ప్రతిబంధకంగా తోచిందా? కుండ పగలగొట్టినట్టు నిర్మొగమాటంగా ముఖంమీద చెప్పే రాజ్యం తీరు ఆయనకు నచ్చలేదా? ఈ పిల్లే గనుక కోడలైతే తన చెప్పు చేతల్లో ఉండదనే భయమా? ఏమో!...ఆయనకే తేలలేదు.

రాజ్యం తండ్రికి రమణారావుపట్ల విముఖత లేకపోయినా ఆత్మీయతమాత్రం కలగలేదు. దానిక్కారణం రమణారావుకు ఆస్తి లేకపోవటంకాని, ఉద్యోగం లేకపోవటం కాని, మరే యితర ఆర్థిక సంబంధమైన అభ్యంతరం కాని కాదు. తన కుమార్తెపట్ల విముఖతను స్పష్టంగా వ్యక్తం చేసిన వ్యక్తి కొడుక్కి పిల్లనివ్వటం ఇష్టంలేదాయనకు. మనసులో ఒక అభిప్రాయం కలిగాక మార్చుకునే తత్వం కాదాయనది.

ఆ పోలికేవచ్చి ఉండాలి! రాజ్యంకూడా అలాగే తయారైంది. రమణారావుని పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకోగానే తండ్రికి చెప్పిందామాట. ఆయన వద్దన్నకొద్దీ ఆమెను చేసుకోవాలన్న కోరిక తీవ్రతరమైంది. 'పెద్దవాణ్ణి, నిన్ను కన్నవాణ్ణి, నామాట వినవా?' అని తండ్రి అడిగినప్పుడు 'చిన్నదాన్ని—నా మనస్సెరిగి తీర్చవా' అని అడిగిందామె. మింగనూలేక కక్కనూ లేక పచ్చి వెలక్కాయ గొంతుకకు అడ్డుపడి కొట్టుమిట్టాడి పోయాడా తండ్రి.

అయినా ఆమె ఆయన అనుజ్ఞకోసం దేవుళ్ళాడలేదు. తండ్రిమాటను తాను ఈ ఒక్క విషయంలోనూ వినలేనని స్పష్టంగా చెప్పింది. కన్నవాళ్ళందరినీ కాదని రమణారావుని పెళ్ళి చేసుకోవాలనుకున్నప్పుడు ఆమెకు అతనిమీద పరిపూర్ణమైన విశ్వాసం కలిగింది.

రమణారావు ఆ విశ్వాసాన్ని ఆమెకు కలిగించాడు. సాధారణంగా పురుషుల్లో కనిపించే లోపాలను రమణారావు ఖండించేవాడు. అది అతనిలో ఒకఆకర్షణైంది ఆమెకు. అతడు అందరిలాంటివాడు కాదు. మనుష్యులలో మంచిని మంచిగాను, చెడుని చెడుగాను అర్థం చేసుకుని వ్యవహరించగల విజ్ఞత ఉన్నదతనికి. తనని గుడ్డిగా ఆరా

ధించేవాడుగాని, లోకంకోసం గౌరవించేవాడు కాని తనకు నచ్చడు. అందులో ఒక రకమైన అసహజత్వం, నటన కనిపిస్తాయి తనకి. అటువంటి నటన రమణారావులో లేదు. అతనికి కిట్టదు కూడా. తనతో మాట్లాడేటప్పుడు తనలోని లోపాలను నిస్సంకోచంగా ఎత్తి చూపించేవాడు. అదే తనకి ఇష్టం. అందువల్లనే ఎందరు ఎన్ని విధాల చెప్పినా వినకుండా అతడివైపుకే తను మొగ్గింది.

మరి ఇంతగా ఒకరినొకరు కోరి పెళ్ళి చేసుకున్న వాళ్ళు ఇప్పుడు భార్యాభర్తలుగా లేరని వింటే ఆశ్చర్యం కలగక మానదు.

ఇద్దరూ పెళ్ళిచేసుకోవాలని నిశ్చయించుకున్న తర్వాత పెద్దలకు తెలియపరిచారు. రెండువైపుల పెద్దలూ వ్యతిరేకించారు. ఎలాగైనా పెద్దవాళ్ళని ఒప్పించాలనే ప్రయత్నాలు ఇద్దరూ చెయ్యలేదు. ఎవరి పట్టుదలలు వాళ్ళవి. పిల్లలు పెద్దవాళ్ళమాట వినటం ఆచారమని పిల్లలకు చెప్పబోయా నొకనాడు. 'వాళ్ళనే మా ముచ్చట తీర్చమనండి!' అన్నారు ఇద్దరూను.

'నాకు రాజ్యాన్నే పెళ్ళాడాలని ఉంది! తనకూడా నన్నే చేసుకుంటానంటోంది! ఇందులో అడ్డుపడవలసినదేముంది చెప్పండి?' అని రమణారావు అడిగినప్పుడు నేను ఏమీ చెప్పలేకపోయాను.

పిల్లల తరఫున ఉభయుల తల్లిదండ్రుల తోనూ నేను మాట్లాడాను. చెప్పుకోదగినంతగా అభ్యంతరమేమీ లేనప్పుడు పంతాలు వదిలిపెట్టి పిల్లల్ని ఏకంచేస్తే బాగుంటుందని నేను అంటే 'పంతాలు వాళ్ళూ వదలొచ్చునుగా!...' అన్నారు రెండు కుటుంబాల పెద్దలూ.

తమ అనుమతి లేనిదే ఈ పెళ్ళి ఎలాగూ జరగదనే ధైర్యంతో ఉండిపోయారు పెద్దలు. తామొక నిర్ణయానికి వచ్చాక ఎవరి అనుమతీ తమకు అవసరం లేదని పిల్లల నిర్ణయం. అందునా ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు. స్వతంత్రంగా బ్రతకగల స్తోమతు కలిగింది. పెళ్ళి ఖర్చులకి కూడా పెద్దవాళ్ళని ఏమీ అడగలేదు. ముహూర్తం పెట్టుకుని నాకు తెలియపరిచారు.

'[illegible] పెళ్ళి చేసుకోవటం మీకు అభ్యంతరం లేదనుకుంటాను... పెళ్ళి 'ఫలానా' — నిశ్చయించుకున్నాం. మీకు అభ్యం

సమాంతర రేఖలు

తరం లేకపోతే తప్పకుండా రండి! పెద్దవారు మీరైనా వస్తే బాగుంటుంది. రానంటే నిర్బంధం లేదనుకోండి! మీరు వస్తారని మాకొక నమ్మకం!...' అన్నాడు రమణారావు.

'మరి మీ తల్లిదండ్రులకి తెలియబరిచారా?...' అనడిగాన్నేను.

ఈ ప్రశ్నకు రాజ్యం చెప్పింది జవాబు: 'లేదండి! ఏకంగా పెళ్ళయిపోయాక తెలియపరుస్తాము. అలాగని దొంగతనంగా పెళ్ళాడాలనుకుంటున్నామనుకోకండి! మాకు అటువంటి అభిప్రాయమూ లేదు; అవసరమూ లేదు. వాళ్లకి ముందుగా తెలియపరిస్తే వాళ్ళు వచ్చి మా పెళ్ళి ఆపుతారన్న భయం అంతకన్నా లేదు. కాని సంతోషంగా జరగవలసిన పెళ్ళి సమయంలో వాళ్ళు వచ్చి వాళ్ళ అయిష్టతను వ్యక్తం చెయ్యటం, వీలైతే పెళ్ళి ఆపాలని ప్రయత్నించటం, నలుగురూ పోగై ఇదంతా చూడటం అనవసరమని మా అభిప్రాయం. అంత మాత్రంచేత ఈ పెళ్ళి ఆగుతుందని కాదనుకోండి! ఆ మాటకు వస్తే ఎవరెన్ని విధాల ప్రయత్నించినా ఈ పెళ్ళి ఆపటం జరగదు. అయినా ఆ సమయంలో ఇవన్నీ జరగటం మాకు ఎంతమాత్రం ఇష్టం లేదు. అందుకనే మిమ్మల్ని పిలుస్తున్నాం! మీరైతే ఇటువంటి గొడవలుండవు కదా అని ... పెళ్ళయిపోయాక అంటారూ— తిన్నగా మా తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి చెప్తాం! వాళ్లు అంగీకరిస్తే అక్కడే ఉంటాం! కాదంటే మా బ్రతుకులు మేం బ్రతుకుతాం! ఎలాగైనా బాధ లేదు...' అందామె.

వాళ్ళ దృఢ నిశ్చయాన్ని చూస్తే ఆశ్చర్యం వేసింది. ఎవరూ లేకపోయినా వాళ్ళు పెళ్లి చేసుకోదలుచుకున్నారు. నా మీద ఒకరకమైన నమ్మకంతో నన్ను పిలిచారు. వెళ్ళటం నా విధి అనిపించింది. అందుకనే నేను వెళ్ళాను.

చాలా నిరాడంబరంగా జరిగిపోయింది. వాళ్ళ పెళ్ళి. కొద్దిమంది మిత్రులు, వాళ్ళ ఆఫీసులో పనిచేసేవాళ్ళు వచ్చారు. పెళ్ళి అయాక అన్న ప్రకారం ముందుగా వాళ్ళ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి నమస్కరించారు.

'నాకే పెళ్ళి ఇష్టంలేదని నీకు ముందే చెప్పాను— అయినా చేసుకున్నావు. నాతో నీకేం పని? మీరు వెళ్ళి మీ ఇష్టం వచ్చినట్టు సుఖంగా ఉండొచ్చు!...' అన్నాడు రమణారావు తండ్రి.

'నీకు కావలసిన మొగుణ్ణి నువ్వే ఎన్నుకున్నావు. నీ పెళ్ళి నువ్వే చేసుకున్నావు. ఇంక మీ సంసారం మీరే చక్కబెట్టుకోగలరు! నేను చెయ్యవలసినది, చెయ్యగలిగింది ఏముంది?...' అన్నాడు రాజ్యం తండ్రి.

'ఇప్పుడు మేం మీ సహాయాన్నపేక్షించి రాలేదు. పెద్దవాళ్ళు గనక తెలియపరచటం మా విధి అని వచ్చాం! మావల్ల ఎవరికీ ఏవిధమైన ఇబ్బందీ రానివ్వం!...' అని రమణారావుతోసహా చరచరా బయటకు నడిచి వెళ్ళిపోయింది రాజ్యం. తల్లి, పిల్లలు మాట్లాడకుండా నిశ్చేష్టులై అలా చూస్తూ ఉండిపోయారు.


ఒక చిన్నవాటా అద్దెకు తీసుకుని అందులో మకాం పెట్టారు. క్రొత్త సంసారానికి కావలసినవన్నీ వాళ్ళే నెమ్మదినెమ్మదిగా సమకూర్చుకున్నారు. కాలక్షేపం బాగానే చేస్తున్నారు.


ఇద్దరూ సంపాదన పరులు కావటం వల్లా, ఇద్దరూ ఒకే ఆఫీసులో పనిచేస్తుండటం వల్లనూ వాళ్ళిద్దరూ ఏ చీకూ చింత లేకుండా కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

ఆ తరువాత నేనొకసారి వాళ్ళయింటికి వెళ్లటం తటస్థ పడింది. అప్పుడు వాళ్ళ కాపరం చూస్తే నాకు ముచ్చటయింది. మామూలుగా భార్యా భర్తలకు మధ్య వచ్చే చిన్న చిన్న తగాయిదాలు కూడా వాళ్ళకున్నట్టు కనిపించలేదు. ప్రేమ వివాహాలు చేసుకున్న వాళ్ళల్లో మామూలుగా కనిపించే 'నేను నీకోసం ఎంతో త్యాగం చేశాను!' అనే ధోరణి కూడా ఈ యిద్దరిలోనూ కనిపించలేదు.

ఇదంతా కళ్ళారా చూసి ఉన్న వాణ్ణి కావటం మూలాన ఇప్పుడు రాజ్యం రమణారావుని వదిలేసిందన్నా, రమణారావు రాజ్యాన్ని వదిలేశాడన్నా నమ్మశక్యం కాని వార్త అయింది నాకు.

ఇంటికి వచ్చి మా ఆవిడకేమైనా తెలుసునేమోనని అడిగాను. తాను చూచాయగా ఈ వార్త విన్నట్టూ, అంతకంటె వివరాలేమీ తనకూ తెలవ్వని చెప్పింది. అయితే





మరొక విషయం మాత్రం చెప్పింది — 'వాళ్ళిద్దరూ ఒక యింట్లోనే ఉంటు న్నారట! అందుచేతనే ఈ విషయం గురించి విడమిత్యంగా అనుకోవటం లేదెవ్వరూ.'

సమాంతర రేఖలు

అని.

ఇప్పుడసలే అర్థం కాలేదు. వాళ్ళు పోట్లాడుకుని విడిపోయి ఉంటే అదొక పద్ధతి. మరి యిదేమిటి? వాళ్లు నిజంగా పేచీలు పడ్డట్టా? కాక వాళ్ళు అన్యోన్యంగా ఉంటున్నారని కిట్టని వాళ్ళు సృష్టించిన కట్టుకథా?

ఈ వార్తలోని నిజా నిజాలను తెలుసుకునే దాకా నాకు ఊరట కలగదు ఇది నిజం కాదని నాకనిపించింది. ఇది అబద్ధమని ఋజువైతే బాగుండునని నామనస్సు పదే పదే కోరుకుంది.

వాళ్ళు పనిచేస్తున్న ఆఫీసులో నన్నెరిగిన వాళ్ళు ఇద్దరు ముగ్గురున్నారు. వాళ్ళ పై ఆఫీసరు నాకు బాల్య స్నేహితుడు. మా ఆవిడ తరపువాడైన భార్గవయ్యగారు వాళ్ళుంటున్న యింటికి ప్రక్క యింట్లో ఉంటున్నారు. వీరిలో ఎవరినేనా అడిగి రాజ్యం వాళ్ళవిషయం పరస్పరంగా వాకబు చేద్దామని మొట్టమొదట్లో నాకనిపించింది. కాని తరువాత ఆలోచించగా అదంతా అనవసర మనిపించింది. పైగా ఈ ప్రయత్నాలవల్ల నిజం తెలిసే అవకాశం అంతగా లేదనిపించింది. అంతకన్న సూటిగా వాళ్ళయింటికి వెడితే నిజం అదే తెలుస్తుందని నానొక ధైర్యం. రాజ్యం గమణా రావుకూడా నన్ను అబద్ధాలు చెప్పి మోసగించరని నా నమ్మకం. ఎటువంటి నిజాన్నైనా ధైర్యంగా చెప్పగలరు వాళ్ళు. వినటానికి మనకి ధైర్యం ఉండాలి కాని చెప్పటానికి వాళ్ళకి భయముండదు. అందుకని తిన్నగా వాళ్ళయింటికే బయలుదేరి వెళ్ళాను.

నేను యింటికి వెళ్ళేసరికి ఆఫీసునుంచి ఇద్దరూ తిరిగి వచ్చేశారు. ఇద్దరూ ఇంటి దగ్గరే ఉన్నారు. ఎంతో ఆప్యాయంగా నన్ను ఆహ్వానించారు. నేనూ రమణారావు కూచుని కబుర్లు చెప్పుకుంటుండగా రాజ్యం క్షణంలో కాఫీ కలిపి తెచ్చింది. ముగ్గురం కూచుని కాస్సేపు లోకాభి రామాయణం మాట్లాడాం. నేను వాళ్ళతో మాట్లాడుతున్నానన్న మాటేగాని నా మనస్సులో ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి. నా కళ్ళు వాళ్లయిల్లంతా నిశితంగా పరీక్షిస్తున్నాయి:

ఎడమొగాలు, పెడమొగాలు లేవు; మూతి విరుపులు, అన్యాపదేశాలు లేవు; ముటముటలాడటం లేదు ఏ ఒక్కరూ; ఇటువంటి పరిస్థితులో మనం సాధారణంగా ఉంటుందనుకొనే ఏ ఒక్క లక్షణమూ అక్కడ కనిపించలేదు నాకు. పైగా వాళ్ళు మాట్లాడేతీరు వాళ్ళ ప్రవర్తన చూస్తే నే విన్నదంతా కట్టుకథేనన్న నమ్మకం కుదిరింది నాకు. అందుకే చెప్పుడు మాటలు వినకూడదనటంలో విజ్ఞత ఉందనిపించింది. ఇంకా నయం! తొందరపడి నేనేమి ప్రశ్నించాను కాదు. విన్న దాన్నిగురించి ప్రశ్నించి ఉంటే చాలా చిక్కులో పడిపోయేవాణ్ణి అప్పటినుంచి నా కళ్ళనుకూడా అదుపులో పెట్టుకున్నాను. అనుమానంగా చూడటం వాళ్ళు గమనిస్తే బాగుండదు. చిలకా గోరింకల్లాగ ఉన్న వాళ్ళ కాపరాన్ని చూసి కిట్టని వాళ్ళు ఈ కథని అల్లి ఉంటారు ఈ నమ్మకం కలిగాక నాకు చాలా ఆనందంగా ఉంది. వాళ్ళిద్దరూ నాలుగు కాలాలపాటు సుఖంగా ఉండి ఆనందంగా సంసారం చేసుకుంటే నాకు తృప్తి, సంతోషమూను

ఆ పూట అక్కడ భోజనం చేస్తేనేగాని కదలనివ్వలేదు నన్ను ఇద్దరూ. భోజనాలు చేసి కూచున్నాక రాజ్యమే అంది.

'మీ కిదివరకే తెలియపరుద్దామనుకున్నాం' ఇంతలోకి మీరేవచ్చారు...ఇప్పుడు మేమిద్దరం భార్యాభర్తలం కాదు...' అని

నామీద పెద్ద పిడుగుపడ్డట్టయింది. నా చెవులని నేనే నమ్మలేకపోయాను. ఇది కలో, నిజమో తేలని స్థితి. బిత్తరపోయి వాళ్ళిద్దరి కేసి చూశాను ఇద్దరూ ఇదివరకటిలాగే ఉన్నారు. అదే ప్రశాంతత, అదే అప్యాయత; అదే ఆత్మవిశ్వాసం; అదే ప్రసన్నభావం.

ఏ ఒక్కరి ముఖంమీద విషాదరేఖలు గోచరించటంలేదు క్రోధమూ లేదు. 'అవునండీ! రాజ్యం చెప్పింది నిజమే!...' అని వంత పాడాడు రమణారావు.

అసంతృప్తినీ, అసహ్యాన్నీ అతడేనా వ్యక్తపరిస్తాడనుకుంటే అదీ జరగలేదు. చాలా నిర్లిప్తంగా తమకు సంబంధించని విషయాన్ని చెపుతున్నట్టుగా చెపుతున్నారు. నా కళ్ళు, చెవులు నన్ను మోసగిస్తున్నా

కేమో నశిసించింది. ఏమినాలో తోచటం లేదు. ఆ నిర్ణయం వాళ్ళెందుకు తీసుకున్నారో తెలవదు. వీళ్ళేనా ఆనాడు అందరినీ ఎదిరించి పెళ్ళి చేసుకున్న వాళ్ళు? మరి ఇంతలోకే వీళ్ళ మనసులు ఎందుకు మారాయి? ఆనాడు వీరి మనస్సుల ఏమిటి? ఒకరి నొకరు ద్వేషించుకుంటున్నారా? ఒకరిమీద ఒకరికి గల అచంచలమైన విశ్వాసం ఏమైనట్టు? మరి విభేదాలు వచ్చాక ఇంకా కలిసి ఎలా ఉంటున్నారు? ఎందుకు ఉంటున్నారు?... ఇవన్నీ జవాబులేని ప్రశ్నలుగా నా మనస్సులో పరిభ్రమిస్తున్నాయి.

'మా నిర్ణయం అందరికీ ఆశ్చర్యకరంగానే ఉండొచ్చు. కాని ఇదే మంచిదని మేం అభిప్రాయపడ్డాం! అభిప్రాయ భేదాలొచ్చి సరిపెట్టుకోలేనప్పుడు ఆ బంధాన్ని అలాగే ఉంచుకుని రోషాన్ని ద్వేషాన్ని రగుల్చుకుంటూ నిత్యం రభస చేసుకుంటూ కీచులాడుకోవటంకన్న ఇది మంచిదనుకున్నాం ఇద్దరమూను! ... ఏమంటారు?' అనడిగిందామె.

'అంటే!...' అని ఇంకా ఏదో అనబోతున్నాన్నేను.

నా అభిప్రాయాన్ని రమణారావు గుర్తించినట్టున్నాడు: 'అబ్బే! అటువంటిదేం లేదండీ! విడాకులు, ఆర్భాటం ఇలాంటివన్నీ అనవసరమైన ఐతంగాలు! అనేమీ మా కివ్వం లేదు.' అన్నాడు

'అందుకనే వాటి జోలికి మేం పోలేదండీ! అయినా ఇవన్నీ లోకం కోసం గాని మనకోసం కాదు గదా?...మేం పెళ్ళి చేసుకున్నప్పుడెవరేనా సంతోషించారు గనకనా? ఈనాడు బాధ పడతారనుకోవటానికి?... అసలు ఆ రోజు మేం ఎవరి సంతోషం కోసమూ పెళ్ళి చేసుకోలేదు; అప్పుడు కావాలనుకున్నాం — పెళ్ళి చేసుకున్నాం; ఇప్పుడిక ఇద్దరికీ కుదరదనుకున్నాం—ఇలా నిర్ణయించుకున్నాం !...అంతే!' అంది ఆమె.


ఇన్నాళ్ళూ, వీళ్ళిద్దరినీ నేను బాగా అర్థం చేసుకోగలిగా ననుకునేవాణ్ణి. అప్పుడది సరికాదని బుజువైంది. నాకు ఉత్సుకత ఎక్కువైంది. ఈనాడు వీళ్ళకి వచ్చిన అభిప్రాయ భేదాలేమిటి? వీళ్ళని వేరు చేస్తున్న పరిస్థితులేమిటి? ఇది ఏమిలా అర్థంకాక నేను ఏమనక పడుతూంటే రమణారావు మళ్ళీ మొదలుపెట్టాడు!

'మొదట్లో మా యిద్దరి అభిప్రాయాలూ బాగా కలిశాయి. ఇద్దరికీ ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించగల శక్తి ఉన్నదనుకున్నాం ... తీరా పెళ్ళి అయ్యాక చూస్తే, మా యిద్దరికీ కూడా ఎవరి అభిప్రాయాలపట్ల వాళ్ళకి మక్కువ ఎక్కువగా ఉన్నట్టు గ్రహించగలిగాం. అంతేకాదు— ఎవరిమట్టుకు వాళ్ళకే తమ మాటే నెగ్గితీరాలన్న పట్టుదలా ఉంది. అలా జరక్కపోతే సహించలేని అసమర్థతా ఉంది. ఇద్దరిలో ఏ ఒక్కరికి సర్దుకుపోయే స్వభావం ఉన్నా ఫరవాలేకపోను. అది లేకపోవటంవల్ల సర్దుకుపోలేక పోయేవాళ్ళం. క్రమక్రమంగా మేం మానసికంగా దూరం కాజొచ్చాం. ఇది ఇలా జరగటానిక్కారణం మా యిద్దరిలోనూ ఉన్న మంకుతనం, పట్టుదలా అని ఇద్దరకూ తెలుసును. కాని ఏం లాభం? వాటిని అదుపులో పెట్టుకోలేకపోయాం...' అన్నాడు రమణారావు.

రాజ్యం అందుకుంది: 'మరి అటువంటప్పుడు ఈ మానసిక వ్యథ తప్పాలంటే మాకై మేం ఏర్పాటు చేసుకున్న ఈ బంధాన్ని విడనాడాలని అనిపించింది. ఈ విషయంలో ఇద్దరకూ ఏకవాక్యత కుదిరింది. కూలంకషంగా చర్చించుకుని నిర్ణయించుకున్నాం...' అందామె.

అప్పుడు కొంచెం ధైర్యంచేసి నేను నోరు మెదిపాను. నాకు తెలుసు— నేను చెప్పినంతమాత్రాన వారిద్దరిలో ఏ ఒక్క మారరని. అయినా మానవప్రయత్నం 'కదా! అందుకే అన్నాను వాళ్ళతో ద్దరు చెప్పిందీ బాగానే ఉందనుకో ఈ మాత్రం పేచీలు అభి లేని వాళ్ళసలు ఉండరు. కొన్ని అభిప్రాయాలు కలు కలవ్వు, అంతమాత్రం చే ఉండకూడదనుకుంటామా ఆలోచిస్తే మీ నిర్ణయ మార్చుకుంటారని నాకు నమ ఆలోచించగల శక్తి కూడా మీ దృక్పథాన్ని ఒకరు అర్థం ఇలాంటి నిర్ణయాని క మామూలు దంపతులంతా మరుక్షణంలోనే విడిపోవలసి అన్నాను.

రాజ్యంలోగాని, రమణారావులో గాని ఆశించిన మార్పు రాక పోగా, 'మీ మాలో ప్రత్యేకతగా చెప్తున్నార వాలో ఒ బలహీనత నిప్పి... ఆలోచించటం అంతా ఇదివరకే అయిపోయింది. ... కలిసే



ఓ, యువకవీ!

స్వతంత్రమంటే
స్వేచ్ఛను అడిపోసుకోవటం కాదు,
ఉద్యమంటే
ను తిట్టిపోయ్యటం కాదు.
గీతాలలో
క్షవం.
ండి
మ శాంతి.
స పదాలతో
వి గుండెను గుచ్చకు.
వ్యమైన నీ లాన్ని
ంగా మార్చకు.
మున్కొ__ తా ప్రభావితయుత
సమ్మత ధారన.
డీ వత్సాల దురంతాలను
వ జీవుల కడగండ్లను
కలం ద్వారా చిత్రించి
గించ కిరాతక హృదయాలను.
తిక నేత్రాలక కనపడే
సామ్రాజ్యవాద పాషాణ హృదయాలను,
వికృత స్వరూపాలలోని వివ లాంతరంగాలను
నీ వింత స్టైలిలో విప్పి చూపి
కదిలించు పాఠక హృదయాలను.
కవివైన నీవు మనిషిలోని
బలహీనతను మెచ్చుకున్నా,
మనిషిని మనిషిగా ప్రేమించాలి.
మానవత్వాన్ని విశ్వసించాలి,
నీలోని విప్లవ జ్వాలలు
వేయి వాల్కలు సాచి
విశ్వాన్ని మండించటం కాదు నేను కోరేది,
విశ్వ దీపశిఖలా
నీ కవిత జనతకు త్రోవ చూపాలి.
నీలోని కసివి, అసంతృప్తిని
పంచిపెట్టకు పాఠకలోకానికి.
నీ నవ్వులనే సాహితీ సుమాలుగా మార్చి
వెదజల్లు రసి ప్రపంచంలోకి.
నీ ఆవేదననే మధురగాథగా మార్చి
మురిపించు ప్రజానీకాన్ని
వెలుగుతున్న క్రొవ్వొత్తిలా
నువ్వు ఆహుతైనా సరే
నీ వెలుగుతో అంధకారాన్ని తరిమివేయాలి.

—వరిమళా సోమేశ్వర్

సమాంతర రేఖలు

విడిపోయి ఉంటున్నాం. ఒకరిమీద ఒకళ్ళం ఏ విధమైన ఒత్తిడి తేలేదుకూడా. అంతేకాదు—మాయిద్దరిలో ఏవళ్ళం మళ్ళా పెళ్ళి చేసుకోదలుచుకున్నా రెండవ వాళ్ళకి అభ్యంతరం లేదని కూడా స్పష్టంగా చెప్పుకున్నాం...అందుచేత ఇంక ఈ విషయాన్ని తిరగ తోడవలసిన అవసరం లేదు...' అని నిష్కర్షగా చెప్పింది రాజ్యం. పెళ్ళికి ముందు తండ్రికికూడా ఇలాగే చెప్పినవైనం గుర్తుకి వచ్చింది. ఇంక ఆ నిర్ణయానికి తిరుగులేదన్న మాట!

'అయితే మీకింకొక్క అనుమానం ఉండొచ్చు! ఎలాగూ విడిపోయిన వాళ్ళం మకాములు వేరే పెట్టుకోక ఈ కలిసి ఉండటమేమిటని? ఇది ఆత్మవంచన కాదా? అని అడిగినవాళ్ళు కూడా లేకపోలేదు. దానికి మా జవాబు ఒక్కటే! 'ఏం కలిసి ఉంటే తప్పా? విడిపోయి తీరాలా?' అన్న ప్రశ్నే!...' అంది రాజ్యం.

ఇది కేవలం వితండవాదంలాగ కనిపించింది నాకు. ఆ మాట నేను పైకి అనలేదు కాని ఆమె మాత్రం నా మనస్సులోని మాటకు జవాబు చెప్తోందా అన్నట్టు 'ఇదంతా మీకు వితండవాదంలాగ కనిపించవచ్చు. కాని కేవలం వాదంకోసం చెప్తున్నది కాదు. మేం యిద్దరం ఒకరి నొకరం ఆనాడూ అర్థం చేసుకున్నాం. ఇప్పుడూ అర్థం చేసుకుంటున్నాం. స్నేహితులుగా ఒకరి నొకరు గౌరవించుకోగలం! భార్యా భర్తలుగా కలిసి ఉండటానికి కావలసిన సహనశక్తి లేదు ఇద్దరిలోనూ. ఆ బంధం లేనప్పుడు స్నేహం చెడకుండా పూర్వంలాగే ఉండగలం!...' అందామె.

నేను ఆశ్చర్యంగా చూశాను. ఇదంతా ఏమిటో నా కర్థం కావటం లేదు. రమణారావు నా పరిస్థితిని గమనించి నట్టున్నాడు. ఆమె అభిప్రాయాన్ని వివరిస్తున్నట్టుగా 'అది కాదండీ! ఇద్దరు స్నేహితులు కలిసి ఉండటంలేదూ? —కొద్దిపాటి అభిప్రాయ భేదాలున్నాను?...అలాగే మేమూ స్నేహితులుగానే ఉంటున్నాము—తప్పా?...' అనడిగాడు.

రాజ్యం అందుకుని 'అయితే ఆ యిద్దరూ పురుషులైనా, ఇద్దరూ స్త్రీలయినా అంతగా పేచీ ఉండదనుకుంటా! మా యిద్దరిలో ఒకరు పురుషుడూ, రెండోవ్యక్తి స్త్రీ అవటమే, అంటిరి దృష్టి ఆలోచిదే ఉంది... ఏం మాయిద్దరిమధ్యా స్నేహం అనేది ఉండకూడదా? మేం స్నేహితులుగా ఉంటే తప్పా? మీరే చెప్పండి!...' అందామె.

'అబ్బే! తప్పేముందమ్మా!... అని అనకుండా ఉండలేకపోయాను.

'అయితే ఇంకొక్క అనుమానం ఉండొచ్చు. ఇలా ఉంటే క్రొత్త పేచీలు రావా?—అని... రావని మాకు నమ్మకముందండి! ఎందుకంటే ఇప్పుడు ఒకేచోట ఉన్నా ఎవరి ఖర్చులు వాళ్ళవే! వంటా వార్పూ కలిపి చేసుకున్నా ఎవరి వాటా ఖర్చు వాళ్ళే పెట్టుకుంటున్నాం! అపార్థాలకి అనవసరపు బాధలకి అవకాశం ఇవ్వటంలేదు... ఈ పద్ధతివల్ల మాకేం బాధ కలగటం లేదు; పైగా ఒకరి కొకరం ఆసరాగా ఉంటున్నాం...' అంది రాజ్యం.

'మీరు చెప్పిందంతా బాగానే ఉందనుకోండి!...కాని లోకం—' ఇంకా నేను వాక్యం పూర్తి చెయ్యనే లేదు. రాజ్యం వెంటనే జవాబిచ్చింది.

'ఎవరండీ లోకం అంటే? మేం పెళ్ళి చేసుకుందామనుకున్నప్పుడు ఈ లోకం అంతా ఒక్కటై వీల్లేదంది! ఇప్పుడు మేం విడిపోయామంటే వీల్లేదంటుంది— లోకానిది మాత్రం వితండవాదం కాదూ! మాకు ఈ లోకంతో ఏమిటి చెప్పండి! నాల్గు రోజులుపోతే ఈ లోకమే మళ్ళీ చేస్తున్న పని మంచిదంటుంది' అంది.

ఆమె చెప్పిందీ సబబుగానే తోచింది. నేనేం జవాబు చెప్పలేకపోయాను. అందుకని ఇంక వాళ్ళదగ్గర సెలవు పుచ్చుకుని బయల్దేరాను. వచ్చేస్తుంటే ఇద్దరూ అన్నారు: 'ఎప్పుడేనా వచ్చి వెడుతూ ఉండండి!... మీరైనా!...' అని.

'అలాగే'నన్నాను. కాని చిట్టచివరగా ఒక్కమాట అడక్కుండా ఉండలేకపోయాను.

'అప్పుడు తొందరపడి పెళ్ళిచేసుకుని ఇప్పుడు అనవసరంగా ఇబ్బంది పడుతున్నారు'అన్నాను.

రమణారావు జవాబిచ్చాడీసారి 'అదేం లేదండీ! ఆనాడు కాని ఈనాడు కాని మేం తొందరపడ్డదేమీ లేదు. మరొకమాట!... మేం చేసుకున్నాం కనక ఈ పెళ్ళిమీద ఇన్ని వ్యాఖ్యలు కాని, ఈ పెళ్ళి పెద్దలే కుదిర్చినా కాని ఇలాగే జరిగేదని ఎందుకనుకోరు?...పెళ్ళి అప్పుడు కావాలను


కున్నాం; పెళ్ళాడాం! ఇప్పుడు కుదరదను కున్నాం; ఇలా ఉండాలని నిర్ణయించు కున్నాం...ఇందులో ఇంక ఇబ్బందీ లేదు: విచారించవలసిందీ లేదు...' అన్నాడు.

'మీరు మమ్మ న్నర్థం చేసుకోగలరని మీ కిదంతా వివరంగా చెప్పాం! తరుచు వస్తూ ఉండండి...!' అంది రాజ్యం చివరిసారిగా.

త్రోవలో నాకే సందేహం వచ్చింది.

'నాకు వాళ్ళు నిజంగా అర్థమయ్యారా? నేను వాళ్ళని ఇప్పటికేనా సరిగా అర్థం చేసుకోగలనా?...' అని.

చూడగా చూడగా వాళ్ళిద్దరూ రెండు సమాంతరరేఖల్లాగ కనిపించారు— దూరాన ఎక్కడో కలిసినట్టు కనిపించినా వాస్తవానికి ఎక్కడా కలియని సమాంతరరేఖలు. ●



జరిగిన కథ

పార్వతికి అందమయిన రాజారావుతో పెండ్లవుతుంది. బొంబాయిలో వుంటున్న రాజారావు పార్వతిని కలకత్తాది మోజాలోనే చేసుకుంటాడు. రాజారావుకి వ్యాపార స్నేహితుడు మధుని పార్వతి నిరాడంబరత సౌమ్యత బాగా ఆకర్షించాయి. మధు చెల్లి రేణుక. సంఘసేవం తే ఆమెకి చాల ఇష్టం. నాయకురాలిలాంటి నాగమ్మ రాజా తల్లి. ఆమెకి కొడుకే ప్రాణం. నాపురానికి వెళ్ళిన వారి రోజులకె రాజారావు పెడదారి పట్టినవాడని తెలిసి పార్వతి బాధపడుతుంది. రేణుక పార్వతికి ధైర్యం చెప్పింది. రాజాని వలలో వేసుకుని కోలా అతనిదగ్గర డబ్బంతా లాక్కుంది. రేణుక రాజారావు ప్రవర్తన గురించి చెప్పి పార్వతిని ఉద్యోగం చెయ్యమని ప్రోద్బలం చేస్తుంది. పార్వతికి నెల తప్పింది.

7

పెద్దవాళ్ళింట్లో పెళ్ళి...మాటలా? ఎంతో బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేస్తున్నాడు మధు. పెళ్ళికి వారంరోజులు ముందుగానే ఇంటికి వచ్చేయమంది రేణుక పార్వతిని. కానీ పార్వతి మొగమాట పడింది. రోజూ వచ్చి కలుసుకుంటానంటూ మాట ఇచ్చింది. రాజారావుని సాయంకోరాడు మధు చెల్లి పెళ్ళికి. వస్తానని తల వూపాడేగాని ఎక్కడా వెళ్ళినట్లు కనిపించలేదు. నాగమ్మ, కావేరి, రంగనాథం ... ముగ్గురూ పెళ్ళింట్లోనే వుండి పోయారు ఆ వారంరోజులు, యింగా వుంటామన్న సాకుతో...

రవిచంద్ర రేణుకతో పోల్చిచూస్తే రంగులో తక్కువ. చామనఛాయ. రేణుక తెల్లగా అందంగా వుంటుంది. రూపంలో కూడా రవి రేణుకదగ్గర తీసికట్టుగానే వున్నాడు.

రవిచంద్రమాట తేనె పలుకు. అతను మాట్లాడుతుంటే అలా అలా చల్లని మల్లెపూల పరిమళం వెదజల్లినట్లు, మంచి గంధం పూసినట్లు వుంటుంది. ధారాళంగా తెలుగుగానీ, ఇంగ్లీషుగానీ, హిందీగానీ, ఇతరులకి కాసింతకూడా విసుగనిపించకుండా మాట్లాడెయ్యగలడు. అదే భగవంతుడిచ్చిన వరం, డాక్టర్లు కుండవలసిన లక్షణం.

'మీరు రేణుక ప్రాణస్నేహితులట కదా! నాకు పరమ ఆప్తులు' అన్నాడు రవి మొదటిసారి పరిచయమయినప్పుడు పార్వతితో చేతులుజోడించి. పార్వతి అతన్ని నిశితంగా పరికించి చూస్తూ ప్రతినమస్కారం చేసింది.

'ఏమిటీ, నన్ను పరీక్షిస్తున్నారా రేణుకకి తగినవాడినా కానా? అని' చెణుకు విసిరాడు. అందరూ నవ్వుతుంటే రేణుక సిగ్గుపడింది. పార్వతి తృప్తిగా నవ్వింది.

* * *

పెళ్ళి హడావిడిలో పడి మధు పార్వతిని మర్చిపోయాడంటె పొరబాటే. ఏపనిచేస్తున్నా అతనికి పార్వతే కనిపించేది. ఆవిడ తలపు అతనికి ఉత్సాహాన్నిచ్చేది. అనుకున్న దాని కంటె తొందరగా ముగించేవాడు ఏపనైనా. చెల్లికి తల్లీతండ్రీ తనే అయి అత్యంత వైభవంగా జరిపించాడు వివాహం.

సాయంత్రం రిసెప్షన్. ప్రసిద్ధ గాయని పాట ఏర్పాటు చేశారు. అతి బ్రహ్మాండంగా జరిగాయి ఏర్పాట్లు. పాటకి ముందు విందు. తోటంతా వింతో అందంగా అలంకరించారు. రకరకాల దీపాల తోరణాలు. చెట్లనిండా పళ్ళలాంటి ఎర్ర ఎర్రని, పచ్చ పచ్చని దీపాల వరసలు. ...వోహ్...సంబరం ... సంతోషం...వాతావరణం వింత వింత సువాసనలతో నిండి వుంది. రంగు రంగుల చీరల విలాసాలు... ఎక్కడ చూచినా ఆనందం...

గేటు దగ్గర నిలబడి నవదంపతులు అందర్నీ ఆహ్వానిస్తున్నారు.

రేణుకకి అలంకరణలో సాయపడడం అయ్యాక పార్వతికి మరి ఏం తోచలేదు. ఒక మూలగా బల్ల దగ్గరకెళ్ళి కూర్చుంది. ఆహ్వానితులందరూ వచ్చేశారు. విందు ప్రారంభమయింది.

చాలా అలసిపోయింది పార్వతి. ఏమీ తినలేకపోయింది. కాఫీ తాగుతూనే రాజారావు కోసం వెతికింది. అతనో మూలగా స్నేహితులందరితో ముచ్చట్లాడేస్తున్నాడు.వాతావరణం. విందు ముగిశాక పాటకచేరీ మొదలయింది. అదేం ఖర్మమో! పాట ప్రారంభమయ్యేసరికి అలసట మూలంగానో ఏమో పార్వతికి సన్నగా తలనొప్పి వచ్చింది. విశ్రాంతి కోరుతోంది పార్వతి మనసు. ఆగాయని పాటకోసమే ఇంత శ్రమా ఓర్చుకుంది ఇంతసేపూ.

ఇప్పటిదాకా పుట్టు అలసటె ... అయినా నిగ్రహించుకుంది. కాని... ఈ తలనొప్పి... భగవాన్...కోరుకున్నది ఎంత చిన్నది అయినా తనకి దక్కనివ్వేట్లు లేదు.

మొదటిపాట...పార్వతికి చాలా నచ్చినదే... మరోపాట కూడా. పాట సందట్లో తలనొప్పి మరిచిపోదామనుకుంది... కానీ భరించలేదు. వెళ్ళిపోతేనె మంచిది ఇంటికి. తాళం చెవులు తన దగ్గరే వున్నాయి. తను దూరంగా వున్నందువల్ల ఎవరూ గమనించరు కూడా. కాని...చెప్పకుండా పోతే ఎలా? బాగుంటుందా? కొంత దూరంలో నాయన వున్నారు. అతనితో చెప్పి పంపుతే సరిగా కదా... మధుకా...ఊ...హూ...అక్కర్లేదు.

ఎవరూ గమనించరు. వెళ్ళిపోతేనే మంచిది. అందరూ పాట తన్మయత్వంలో ఉన్నారు. తరువాత ఎవరిదారిన వారు పోతారు—అనుకుంది పార్వతి. వరండా దాటి మల్లెపందిర దగ్గరకు వచ్చింది వెనక వైపుగా. ఆ పందిర దాటితే వీధిగేటు వస్తుంది. అక్కడ టాక్సీలుంటాయి.

పందిర ఎంత అందంగా వుంది! కాసేపు ఆగింది అక్కడ.

'తలనొప్పి ఎక్కువగా వుందా?'

ఉలికిపడి తలెత్తింది. మధు

ఒక్క క్షణం...మనసు మూగబోయింది. సర్దుకుని సన్నగా నవ్వింది.

'ఎక్కువగానే వుంది. అయినా మీకెలా తెలుసు?' ప్రశ్నార్థకంగా అతని వైపు చూసి అడిగింది. ఇద్దరూ నడక ప్రారంభించారు వీధిగేటు వైపు.

'నా హృదయానికి ఏమేమవుతుందో అనుక్షణం నాకు తెలుస్తూనే వుంటుంది'

గురి చూసి వదిలిన బాణం ఆ సమాధానం.

చకితురాలైంది పార్వతి. ఏం మాట్లాడలేదు ఆమె. ఇది అభిమానమా? ఆలోచిస్తోంది.

'మీరు మాట్లాడరు. నాకు తెలుసు. పెళ్ళయిన అమ్మాయితో మాట్లాడే మాట కాదు ఇది. చాలా తప్పుకదూ! అయినా ఇది నా ఆరాధన. దేవతతో చెప్పుకు తీరాలి. మాటకన్న ఒక్క అడుగు కూడా ముందుకు వేసి హద్దు మీరను. అంత అల్పుణ్ణి కాను ... పార్వతీ... మీరు నాకేదో అవుతారు ఏ జన్మలోనో! మీరు నా ప్రియబాంధవి: ఇంతే నాకు తెలుసు. మీరు ఇది నమ్మితీరాలి. నేను ఎప్పటికి మిమ్మల్ని నా హృదయంలో నిలుపుకుని ఆరాధిస్తాను...ప్రేమిస్తాను...అంతే... ఇది మరవను ... మరువలేను ... అంతే పార్వతీ... మిమ్మల్ని నన్ను ఇష్టపడమని కూడా అడగను ... కానీ మీరంటే నాకు వెర్రి అభిమానమని మాత్రం మీరు గ్రహించండి...అది చాలు నాకు...'

ఆవేశంలో తను ఏం మాట్లాడుతున్నాడో కూడా ఆలోచించలేదు మధు.

అంతసేపూ పార్వతి ఆగి వింతగా చూస్తోంది మధుని. ఎంత హుందాగా వుండే మనిషి ఎంత బేలగా, ఆర్ద్రతగా, ఆప్యాయతగా మాట్లాడతాడని ఎన్నడూ అనుకోలేదు పార్వతి. అలా చూస్తోంది మధునే...



ధ్వనిన గంభీరంగా అయిపోయాడు మధు.

'రండి...అలా చూస్తా రేమిటి ? రెండు బొట్లు వేసుకుని కాఫీ తాగుదురుగాని... లోపలికి రండి' అన్నాడు మధు ఒక అడుగు ముందుకు వేస్తూ.

'ఊహూ...కాదు మధూ, ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకోవాలి. నన్ను ఇంటి దగ్గర దిగబెట్టడానికి మీ నౌకర్నెవర్నన్నా పంపండి చాలు.'

'నేనే వస్తాను' కారు తీసుకువచ్చి పార్వతి ముందు నిలబెట్టాడు. వెనకవైపు తలుపు తీసుకుని కూర్చోబోయేదల్లా మానుకుని ముందువైపుకు వచ్చి కూర్చుంది. మధు మొహం ఒక్క క్షణం ప్రఫుల్లితమైంది.

మెల్లిగా కారు ముందుకు సాగింది.

'మధు బాబూ.'

'ఊ' ఒక చేత్తో కారుని నడుపుతూనే మరో చేత్తో పక్కనున్న పార్వతి చేతిని తన చేతిలోకి తీసుకుని కొద్దిగా నొక్కాడు.

మంచుగడ్డలా వుంది పార్వతి చెయ్యి.

సున్నితమైన ఆమె వేళ్ళు మధు బాబుకి ఎంతో అందంగా కనిపించాయి.

మెల్లిగా చెయ్యి విడిపించుకుంది పార్వతి.

'ఏదో చెప్పబోతూ ఆపేశారేం?' అడిగాడు మధు.

'కాదు మధు బాబూ!' మన ఈ స్నేహం లోకం ఆమోదిస్తుందా?'

'మీరు ఆమోదిస్తున్నారా ?'

ఏం చెప్తుంది సమాధానం ?

'నేను గట్టిగా ఏమీ చెప్పలేను మధూ! వివాహితను కదా! నాలో ఎలాంటి ఆలోచనలు రానీయకూడదు.'

'రానీయకూడదనుకోటం ఆత్మ వంచన కదా పార్వతీ!'

'కావచ్చు...కానీ ఏనాడూ తప్పటడుగు వేయకూడదని నా భావన.'

'తప్పటడుగు వేస్తామని కాదు. మీరు నన్ను స్నేహితుడిగా భావించి, మంచికి, చెడుకి నన్ను మీ భావాలు, బాధలు పంచుకోనివ్వండి చాలు...ఆ తృప్తిలోనే జీవిస్తాను.'

'చాలా సెంటిమెంటల్‌గా మాట్లాడుతున్నారు.'

'కాదు. మనసు శరీరం కూడా చాలా అలసిపోయి వున్నాయి నా తోడు నీడగా నో స్నేహితురాలుందంటే అదో ఆనందం.'

ముగింపు...

కొన్ని నిమిషాలు మౌనం రాజ్యం చేసింది వారి మధ్య.

'మధు బాబూ.'

'ఊఁ.'

'మీరు పెళ్ళి చేసుకోకూడదూ?'

'అది జరగని పని పార్వతీ! మీరు నాకు కనిపించకుండా వుంటే ఏమయివుండేదో కానీ...ఇప్పుడు మాత్రం అది జరగని పని.'

'నా ఉనికే కొందరి దురదృష్టానికి కారణం అన్నమాట.'

'ఛ...అదేమిటి? మీరు వుంటేనే ఇంకా ఇప్పుడిలా వున్నాను నేను. మిమ్మల్ని తల్చుకుంటూ, ధ్యానిస్తూ...ఎందుకు లెండి ?' ఉద్వేగాన్ని ఎంతో అణుచుకుంటూ అన్నాడు మధు. అతనికి ఈ వంటరితనం, ఈ చల్లదనం... కారులోంచి దూసుకువచ్చే గాలి ...పక్కన పార్వతి.

నిగ్రహించుకోలేని పరిస్థితి అది. పార్వతిని తన ఒడిలోకి లాక్కుని 'నేను వున్నాను అన్ని వేళలా' అని చెప్ప బుద్ధేసింది. కానీ...హద్దు మీరితే ఎంత ప్రమాదం? తనూ మనిషే...పార్వతి సమక్షం అతన్నెప్పుడూ బలహీనుణ్ణి చేస్తుంది. ఏది దారి? పార్వతిని తీసుకుని ఈ కారులోనే, ఇలాగే ఎక్కడికో దూరంగా వెళ్ళిపోయి హాయిగా అక్కడ......'పార్వతీ' అస్పష్టంగా గొణుక్కున్నాడు.

'ఆపండి మధు బాబూ! మా యిల్లు వచ్చేసింది.'

ఇల్లు రాకపోతే తన మనస్థితి ఏ రీతిలో వుండేదో చెప్పడం కష్టం, అనుకున్నాడు మధు.

కారులోంచి దిగిపోయి నమస్కారం చేస్తూ 'రేణుక పెళ్ళయిపోయింది గనక ఆవిడ స్థానంలో మిమ్మల్ని పిలుపుకుంటున్నాను. వస్తా మరి.'

'ఓ. కె. థేంక్స్.'

వెళ్ళిపోయాడు మధు.

* * *

పొద్దున్నే నాగమ్మ, కావేరి, రంగనాదం కలిసి మహాలక్ష్మి కోవెలకి వెడదామనుకుంటున్నారు. తయారవుతున్నారు.

ఆరోజు ఉదయం లేచిందగ్గర్నుంచి పార్వతి ఒంట్లో కులాసాగా లేదు. కడుపంతా నొప్పిగా వుంది. చాలా గాబరాగా వుంది. ఆమాటే నాగమ్మతో చెప్పి 'మీరు వుండండి, నాకేదో భయంగా వుంది' అంది పార్వతి.

'ఏమిటో రాణీ! భయమేమిటే ? ఉద్యోగం చేస్తున్నావు. చదువుకున్నదానివి. అయినా మూడోనెలకే నెప్పులొచ్చి పిల్లాడు పుడతాడనుకున్నావా ఏమిటే? కాస్త మజ్జిగ తాగు. అదే తగ్గుతుంది.' అంతా హాస్యంగా తీసి పారేస్తూ అంది నాగమ్మ. పార్వతి ప్రతి చిన్న విషయం గోరంత కొండంత చేస్తుందని నాగమ్మ ఉద్దేశం. ఒక్కత్తే పిల్ల కాబట్టి వాళ్ళింట అంతా అపురూపంగా పెంచారు అనుకుందావిడ.

స్నానంచేసి అటువేపు వచ్చిన రాజారావు 'ఏమిటమ్మా గొడవ?' అని అడిగాడు.

'ఏముంది నాయనా! మనమంతా వెళ్ళిపోతున్నామని నీ భార్యామణికి కాస్త కుళ్ళుగా వున్నట్లుంది. నెప్పులట... కాస్త దానికే ఇంత గాబరా ఏమిటమ్మా! నేం విడ్డూరం' అంది నాగమ్మ.

'ఒక్కతే కూతురు కదమ్మా! అపురూపంగా పెంచారు. అందుకే పాపం హడావిడి. అయినా మూడోనెలకే పిల్లాడిని నిత్తుకోవాలనుందా రాణిగారూ!' వెటకారంగా అని ఈలవేసుకుంటూ గదిలోకి వెళ్ళిపోయాడు.

మరో గంటకి అందరూ పార్వతిని వదిలేసి వెళ్ళిపోయారు.

రాజారావు వెళ్ళిపోయేముందు అతన్ని గదిలోకి పిలిచి బతిమాలింది.

'మీరు ఈరోజుకి వుండిపొండి. నాకేదో భయంగా వుంది హాస్పిటల్‌కి వెళ్ళాలేమో!'

వికటంగా ఒక నవ్వునవ్వి సమాధానం కూడా చెప్పకుండా వెళ్ళిపోయాడు రాజా.

పార్వతికి ఒక్కపెట్టున దుఃఖం వచ్చేసింది. కాస్సేపు ఏడ్చేసి కళ్ళుతుడిచేసుకుని తనకు తనే నోదార్చుకుంది. తన కర్తవ్యం ప్రస్తుతం ఆస్పత్రికి వెళ్ళడం అనుకుంది.

ఆఫీసుకి సెలవు చీటీ రాసింది పార్వతి కడుపు ఒకవైపు పట్టుకునే. ఇందాకటి కన్న కాస్త ఎక్కువయాయి నెప్పులు.

మంచంమీద పడుకునేసింది. ఎలాగ? లేవాలి లేచి హాస్పటల్‌కి వెళ్ళాలి. క్రిష్ణని పిలిస్తే బాగుండును... ఎన్నో ఆలోచనలు ... ఒక నిశ్చయానికి వచ్చింది పార్వతి. నొప్పి


మీ ముఖ కాంతికి
కొన్ని కళలను
తీరుస్తుంది
POND'S
VANISHING CREAM
V
MADE IN INDIA
GREASELESS FOUNDATION
P-6160
మెత్తగా,
మృదువుగా,
యౌవనంగా
వుంచుతుంది—ఏదో తెలుసా ?
పాండ్స్ వ్యానిషింగ్ క్రీము. అందులో గల
ప్రత్యేకమైన హ్యూమెక్టెంట్ దుమ్ము వాతావరణాలకు
తగిన సంరక్షణను ఇచ్చుటయేగాక చర్మానికి సహజంగా
వుండవలసిన ఆర్ద్రతకు భంగం రానీయదు. తేలికగా
మంచులా వుండే పాండ్స్ వ్యానిషింగ్ క్రీము వాడండి
మ్యాట్ ఫినిష్‌కు దానిని ఒక్కటే వాడవచ్చు. లేకపోతే
మీ సింగారం చెక్కు చెదరకుండా గంటలకొద్దీ వుండ
పౌడర్ పునాదిగా వుపయోగించవచ్చు. 4
సైజులలో లభించగల వ్యానిషింగ్ క్రీము ఇదొక్కటే
ఎకానమీ - లార్జి - మీడియము - స్మాలు.
పాండ్స్
వానిషింగ్ క్రీమ్
విశిష్టమైన పౌడరు పునాది.
చీస్‌బ్రో పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్

'కూడా కాస్త తగ్గినట్టయింది. లేచి పక్కి ల్లొ బాత్‌రూంకి వెళ్లింది.

సుభద్ర పిల్లాడికి పాలు పడుతోంది.

'ఏమిటండీ పార్వతీ అలా వున్నారేం?'

'ఒంట్లో బాగా లేదండీ ఆస్పత్రికి వెళ్లాలి.'

'వెడదామా?' అందావిడ. పాలు సరిగా అందలేదని కుర్రాడు గోల పెట్టాడు.

'మీరు పని కానివ్వండి. ఈ లోపుగా నేను ఫోన్ చేస్తాను' మధుకే ఫోన్ చెయ్యాలి రేణుక హానీమోన్ వెళ్లింది.

'హలో'

మధు పలికాడు.

'ఎవరు?' మధుగొంతు.

'మధుబాబూ!' బాధగా వుంది పార్వతికి మళ్లీ కడుపులో నొప్పి.

'ఏం కావాలి పార్వతీ'

'మధూ, త్వరగా రండి, నాకు వంట్లో బాగాలేదు. ఎంత త్వరగా వీలయితే...అంత త్వరగా రావాలి' ఇంక మాట్లాడలేక పోయింది పార్వతి.

సుభద్ర లేచి పిల్లవాడిని పక్కమీద పడుకోబెట్టి వచ్చింది.

చాలా బాధగా వుందా పడుకోండి

ఎవు

'అలాగే మీరురండి నాతో మాఇంటికి' అంది పార్వతి. ఇంటికొచ్చి పక్కమీద పడుకుంది పార్వతి దేవుణ్ని ధ్యానిస్తూ. పార్వతి వెంట సుభద్రకూడా వచ్చింది: ఇల్లంతా వెతికి తాళంకప్ప చెవి తీసుకొచ్చి బల్లమీద పెట్టింది. క్షణంలో ఇంటికి వెళ్లి కాస్త కాఫీ కలిపి తీసుకొచ్చింది.

'ఈ కాఫీ తాగండి...తగ్గుతుంది' అంది సుభద్ర. పార్వతి లేచి కాఫీ తాగింది.

మధు వచ్చేశాడు ఉరుకులు పరుగులతో.

'పార్వతీ! ఏమయింది?'

సుభద్ర చెప్పింది.

'రండి మరి'

మెల్లగా పార్వతి వెళ్లి కారులో కూర్చుంది.

'మీరూ రండి' అంది సుభద్రతో.

రెండు ఇళ్ళ తాళాలు వేసి బాబుని ఎత్తుకుని వచ్చింది సుభద్ర.

మరో అయిదునిమిషాల్లో గణపతి నర్సింగ్‌హోమ్‌కి చేరింది కారు.

డాక్టర్ గణపతి మధుకు బాగా తెలుసు. వీళ్ళు వెళ్ళే సమయానికి గణపతి లేడు.

ముగింపు...

అతని అసిస్టెంటు ప్రకాశ్ రోగిని ఆస్పత్రిలో చేర్చుకున్నాడు. అతను కొత్తగా చేరాడు గణపతి దగ్గర— అందుకే మధుకు తెలీదు.

లోపలికి వెళ్ళి రోగిని పరీక్షించి ఇవతలకు వచ్చాడు డాక్టర్ ప్రకాశ్. డాక్టర్ ఏం చెప్తాడోనని ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు మధు—సుభద్ర.

'మరో గంటలో అబార్షన్ అయిపోతుంది' అన్నాడు డాక్టర్ ప్రకాశ్ మధు వంక చూస్తూ. ఆ చూపు...ఎంత అసహ్యకరంగా వుందో! ఎందుకు తన వంక అంత అసహ్యంగా చూస్తున్నాడీ డాక్టర్? అర్థం కాలేదు మధుకి.

'చూస్తే చదువుకున్న వారిలాగ వున్నారు. మీరు చేసిన పని ఏమీ బాగాలేదు. వెధవ తిరుగుళ్ళు తిరగడము, ఆడవాళ్లని బాధ పెట్టడము. ఛీ...ఛీ...' అంటూ నాలుగు దులిపేశాడు మధుని.

విర్భాంత పోయాడు మధు.

ఇంకో అసిస్టెంట్ డాక్టర్ స్నేహలత అప్పుడే వచ్చి విని అడ్డు వెళ్ళింది.

'నో. నో. డాక్టర్ ప్రకాశ్! ఆగండి. ఆవేశపడకండి. ఈయన ఆవిడ భర్త కాదు. మీది పొరపాటు. రాజారావుగారని మీకు తెలిసే వుంటుంది. పార్వతి రాజారావు భార్య. ఈయన మధు. వారి స్నేహితులు అంతే ..' అంది.

తెల్లబోయాడు ప్రకాశ్.

'వెరీసారీ! మిస్టర్ మధు' అంది స్నేహలత. ప్రకాశ్ కూడా క్షమాపణలు చెప్పుకున్నాడు. మధుకి ఏ మాటలేమి చెవిని బడటం లేదు. ఎంత కష్టం వచ్చింది పార్వతికి! అదొక్కటే అతని మనసులో మెదులుతోంది.

సుభద్ర పిల్లాడు గోల పెడుతున్నాడు. పార్వతి దగ్గరకు వెళ్లి ఏం భయం లేదని చెప్పి మధు సుభద్రని ఇంటి దగ్గర దింపి రాజా ఆఫీసుకు వెళ్లాడు.

రాజా పనిచేసే ఆఫీసుకి వచ్చేశాడు మధు. వీధిగేటు దాటి లోపలికి వెళ్తుండగా ఎదురు వచ్చాడు రాజారావు. పక్కనే కోలా వుంది. కోలాపక్కన లేకుండా రాజా కనబడటమేలేదు అనుకున్నాడు మధు ఎక్కడికో అత్యవసరమైన పనిమీద వెళ్తున్నట్టున్నారు ఇద్దరూ.

'ఏమిటి మధు బాబూ? ఇలా వచ్చారు?' రాజా అడిగాడు గడియారం చూసుకుంటూ.

సంగతంతా చెప్పి 'మీరు రండి' అన్నాడు మధు

'అర్జంటు పనిమీద వెళుతున్నాం. ఒక్క అరగంట పని ఆ తర్వాత వస్తాను. సరాసరి ఆస్పత్రికే వచ్చేస్తాను' అన్నాడు కంగారు పడిపోతూ!

'తప్పకుండా వచ్చెయ్యాలి ఈ సమయంలో మీరు పక్కనుంటే బావుంటుంది'

'ష్యూర్...ష్యూర్ ..తప్పకుండావస్తాను. మీరు వెళ్ళిపొండి. మీకు అనవసరశ్రమ ... ఆస్పత్రిలో వాళ్ళందరూ బాగానే చూస్తారు, మీరు ఇంటికి వెళ్ళిపొండి' అన్నాడు. రాజా కోలాతో వెళ్ళిపోతూ, మరో మాటకు అవకాశమివ్వకుండా.

ఆశ్చర్యపోయాడు మధు. రాజాలాంటి వ్యక్తికి పార్వతిలాంటి భార్య. చిత్రం! అనుకున్నాడు.

* * *

మధు మళ్ళీ హాస్పటల్‌కి వచ్చాడు. రాగానే కబురు తెలిసింది. పార్వతికి అబార్షన్ అయింది. చలించిపోయాడు మధు విషయం తెలిసిందే అయినా హృదయం బరువెక్కిపోయింది. కంట నీరు వస్తోంది. ఎలా పార్వతిని చూడడం? ఇలాంటి సమయంలో పక్కనుండి ధైర్యం చెప్పవలసిన వ్యక్తి లేను పంపించడం? తను వెళ్ళి ఎలా ఆమెను ఓదార్చడం? పార్వతిని చూస్తూ తను ఉత్త కబుర్లు, నాలుగు ఓదార్పు మాటలు చెప్పగలడా? తన కబుర్లతో పార్వతికి శాంతి లభిస్తుందా? తను దగ్గరుంటే వచ్చిన ఉపశమనం ఏదైనా కలుగుతుందా? కానీ... తనేనా వెళ్ళాలి వెళ్ళకపోతే పార్వతి వంటరిదవుతుంది. ఆవిడకెవరూ లేరు అన్నభావం ఆమెకు కలగకూడదు. తనలాంటి స్నేహితుడు ఉండగా అలాంటి భావన కలగనీయకూడదు ఆమెకి రాజారావులాంటి భర్త...ఛీ ..ఎంత ధూర్తుడు ..పాపం పార్వతి మనసుకు శాంతి కలిగించాల్సింది ..కానీ .. అరగంట గొప్ప పని అన్నాడు రాజా కాస్సేపు ఆగితే . ఊ ..హూ . పార్వతిని చూడకుండా ఉంటే ఎలా! ఆగడం లేదు మనసు.. వెళ్ళాలి... తప్పదు. స్పెషల్ వార్డ్‌కి వెళ్ళాడు. ఆది నెంబరు దగ్గర ఆగాడు.

'వెళ్ళండి...ఆవిడ చాలా బాధపడుతోంది. వినటూ రాకపోతే ఎలా? మీరు కూడా ఆలస్యం చేసే ఆడవాళ్ళపని అయినట్టే.' అంటె అక్కడవున్న ఒక ముసలి నర్సు గొణుక్కుంటున్నట్టు ఆ నర్సు తనని ఏమనుకుంటోంది? పార్వతి భర్త అనుకుంటోంది.. ఏమిటిదారి? ఇంక ఆగదలుచుకోలేదు అతను. తలుపు తెరిచి లోపల కదుగువేసి నిలబడ్డాడు. ఎదురుగా పార్వతి నిస్రాణగా పడుకునుంది.

తలుపు చప్పుడుకి గుమ్మంవేపుకి తల తిప్పింది పార్వతి. మధు... ఆమె మనసు పరిపరి విధాల పోయింది. 'మధు' అంటూ అస్పష్టంగా గొణుక్కుంది. 'ఎవరూ లేని నా వంటరి జీవితంలో మిగిలిన అత్యంత ఆప్తుడు... స్నేహితుడు. ఈ కష్ట సమయంలో నా బాధను పంచుకునే ఒకే ఒక్క జీవి' అనుకుంది. పార్వతి కళ్ళల్లో నీళ్ళు వర్షంలా కారుతున్నాయి. రాజారావు రాలేదన్నమాట! ఆ సంగతి తెలుస్తూనే వుంది. ఆశ్చర్యపడలేదు ఆమె... కానీ ఈ పరిస్థితుల్లో తోడునీడలా మసలాల్సిన వ్యక్తి మొహం తప్పించేశాడు. పొద్దున్న తనే అంత అనుకుంటే దయ చూపని వ్యక్తి ఎప్పుడు వస్తాడా? ఉత్తమాట. ఏ రమణీమణి కళ్ళ కైపులోనో మత్తెక్కి ఒళ్ళు మరుస్తూ వుండి వుంటాడు! కళ్ళల్లో నీరువల్ల మధు రూపం కనబడలేదు పార్వతికి. తనకు వచ్చిన పాట గుర్తుకు వచ్చింది.

'కనుల నీరు నిండెనోయి కాంచలేను నీ రూపము!' నిజం!

'మధు బాబూ' అంది ఆప్యాయతగా.

అంతవరకు అచేతనంగా గుమ్మందగ్గరే నిలబడ్డ మధు ఒక్క వూపులో పార్వతి పక్కకొచ్చేశాడు ఆ పక్కనేవున్న చిన్న బల్లమీద కూర్చున్నాడు.

'పార్వతీ! ఎలా వుంది?' అన్నాడు చాలా ధైర్యాన్ని పుంజుకుని. పార్వతి చెయ్యి జాపింది. ముందుకువంగి ఇంకా మంచం దగ్గరకు బల్ల జరుపుకుని పార్వతి చేతిని తన రెండుచేతుల్లోనూ ముద్దుపెట్టుకున్నాడు.

'అంతా అయిపోయింది మధూ' అంటూ పార్వతి వెక్కి వెక్కి ఏడ్చేసింది గుండెను ఎవరో పట్టి ఈడ్చినట్టయింది మధుకి. తను చూడలేడు పార్వతి ఏడుస్తుంటే .. కానీ... ఊరడించలేక చూస్తూ కూర్చున్నాడు. కన్నీరు కారుస్తేనే మంచిది. ఆ భారం తగ్గుతుంది అనుకున్నాడు. ఇంకా దగ్గరకు జరిగి ఒకచెయ్యి పార్వతి తలమీద వేసి నిమురుతూ కూర్చున్నాడు.

కొంతసేపటికి పార్వతి వెక్కిళ్ళు తగ్గాయి.

'పార్వతీ! మిమ్మల్ని ఏడవవద్దని చెప్పే సాహసం నాకు లేదు. కానీ...మీరు కాస్త ధైర్యం తెచ్చుకోవాలి అసలే నీరసంగా వున్నారు. కాఫీ తాగారా?' లాలనగా అడిగాడు.

'ఊఁ' తల వూపింది ఆమె.

'రాజారావు వస్తానన్నారు మరో అర గంటలో.'

'రారు మధు బాబూ, రారు. నన్ను మోసగించకండి. నా కెవరూ లేరు. ఆయన అందరులాగ కాదు...ఎవరూ లేరు నాకు... ఎవరికోసం బతకను?' మళ్ళీ ఏడ్చేసింది పార్వతి.

ఆమె ఏడుపుకి మధు తట్టుకోలేక పోతున్నాడు లోలోపల...కాని పైకి చాలా గుండె నిబ్బరం చూపుతున్నాడు.

'ఛ..పార్వతీ! ఏమిటిది? మీరు చాలా ధైర్యవంతులనుకున్నానే! వొద్దు, వొద్దు... ఏడవకండి' మంచంమీదే కూర్చుని ఆమెని సముదాయించాడు.

'చూడండి మరి...ఇలా ఒక్కసారి' అన్నాడు.

కళ్ళు తుడుచుకుని చూసింది.

'నాకోసం బతకాలి మీరు.. ఇలా నీరసపడితే ఎలాగ? నాకోసం బతికి తీరాలి' ఆవేశంతో అనేశాడు మధు.

'మీ కోసమా?' ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవి చేసి అడిగింది.

'అవును...మీరు వంటరిదాన్ని అని అనుకోకండి ఎప్పుడూ! పొద్దున్నించీ ఇక్కడే వున్నాను పార్వతీ! ఎవరికోసమని ఇంత శ్రమ తీసుకుంటున్నాను...నా చెల్లెలి కోసం...'

పార్వతి చిన్నగా నవ్వింది. నిజం! ఎందుకోసం ఇతను ఇంత శ్రమ తీసుకుంటున్నాడు. తనకోసం! తన ఒకే ఒక మిత్రుడు.

కన్నీళ్ళు బలవంతాన దిగమింగుకుంది.

సర్దుకు కూర్చుంది.

'మీ అన్నయ్యకి ఉత్తరం వ్రాయమన్నారా?'

'వద్దండీ, బయలుదేరి వచ్చేస్తాడు. ఏం మునిగిపోయింది ఇప్పుడు. రేపో, ఎల్లుండో నేనే రాస్తాను. పుట్టి పుట్టి బాబు పుట్టకుండానే పోయాడని.' మళ్ళీ ఏడుపు ముంచుకు వచ్చింది పార్వతికి.


ఏమనగలడు మధు మాత్రం? ఆ బాధ అలాంటిది. కడుపుకోత... ఇంత ద ఆడవాళ్ళు బాధ పడుతుంటే చూడ

'పార్వతీ!' అస్పష్టంగా గొణుక

పార్వతి కళ్ళు తుడుచుకుంది.

'మీకేమైనా పనుంటుంది. వెళ్ళండి మధు బాబూ! ఎంతసేప కూర్చుంటారు? ళ్ళంతా వున్నా వెళ్ళండి'

'నాకేం పని లేదు పార్వతీ! వంటరిగా ఎలా వదలను? వదిలితే ఒకే పని పీకు



ఆత్మశుద్ధి



బులుసు వేంకటరమణయ్య • ధర్మపథం

మనం పరిశుద్ధంగా ఉండాలంటే— మొదట శరీరం పరిశుద్ధంగా ఉండాలి. తర్వాత ఆత్మను పరిశుద్ధం చేసుకోవాలి.

శరీరం పరిశుద్ధం చేసుకోవడానికి స్నానాలు, అనులేపాదులు ఉన్నవి. వాటివల్ల పరిశుద్ధం చేసుకోవడం సులభం. ఆత్మను పరిశుద్ధంగా ఉంచుకోవటం సులభమైనది కాదు.

ఆత్మ పరిశుద్ధికి విద్య ఎంతో ఉపకరిస్తుంది. విద్యవల్ల యుక్తాయుక్త జ్ఞానం కలిగి తన్మూలంగా ఆత్మకు నైర్మల్యం కలుగుతుంది.

చంచలం కాకుండా స్థిరంగా మనస్సు వుంటే, అది ఆత్మ పరిశుద్ధికి ఎంతో దోహదం యిస్తుంది. మనస్సు స్థిరంగా వుండడానికి తపస్సు ముఖ్యం.

ఈ రీతిగానే ప్రాణాయామం మూలంగానూ ఆత్మ పరిశుద్ధి ఏర్పడగలదు.

తీర్థాటనంవల్ల ఆత్మకు సంతృప్తి కలిగి అది నిర్మలంగా ఉండడానికి అవకాశం వున్నది.

అభిషేకంవల్ల కూడా ఆత్మ సంతృప్తి కలగవచ్చు.

ఇంతే కాదు—

వ్రతాలు చెయ్యడంవల్లనూ, దాన ధర్మాలవల్లనూ ఆత్మకు తృప్తి కలగ గలదు. అందువల్ల పరిశుద్ధత ఏర్పడగలదు.

ఆత్మ పరిశుద్ధి కివంటి మార్గాలు లేకపోలేదు.

వంటివాటి మూలంగా అంతరాత్మకు పరిశుద్ధి కలుగుతుంది కాని, అది సంపూర్ణమైనది కాదు.

అది అత్యంతమూ పరిశుద్ధంగా ఉండాలంటే హృదయంలో ఆద్యంత రహితుడయిన భగవంతుడు తిష్ఠ వేసుకుని కూర్చోవాలి. అంటే— తక్కినవాటికి ప్రాధాన్యం ఇవ్వకుండా — భగవద్ధ్యానానికే ప్రాధాన్యమిచ్చి ఇతర చింతలు లేకుండా ఉండాలి.

ఆత్మ పరిశుద్ధంగా ఉండాలంటే— భగవంతుణ్ణి సదా ధ్యానంచేస్తూ— వేరే ఆలోచనలను విడిచిపెట్టాలి.

ఈ విషయాన్నే ఈ శ్లోకం చెప్తూ ఉన్నది—

'విద్యా తపః ప్రాణనిరోధ మైత్రీ
తీర్థాభిషేక వ్రత దాన జప్యైః,
నాత్యంత శుద్ధిం లభతేఽంతరాత్మా
యథా హృదిస్థే భగవత్యనంతే.'

'విద్యవల్లగాని, తపస్సువల్లగాని, ప్రాణాయామం మూలంగా గాని, విరోధమూలంగా గాని, మైత్రివల్లగాని, తీర్థాభిషేకాదులవల్లగాని, వ్రతములూ దానధర్మాలు చెయ్యడం మూలంగాగాని అంతరాత్మకు కొంత పరిశుద్ధి కలగవచ్చు. కాని అత్యంతమైన పరిశుద్ధి కలగదు. హృదయంలో అనంతరూపుడైన భగవంతుడు ఉన్నప్పుడు మాత్రమే అది కలుగుతుంది' అని దీని అభిప్రాయం.

భగవద్ధ్యానానికి ఎంత ప్రాముఖ్యమున్నదీ దీనివల్ల తెలుసుకోవచ్చు. ●

ముగింపు...

వింటూ కూర్చుంటారు. మీరు బాగా విశ్రాంతి తీసుకోవాలి.'

'అంతా విశ్రాంతే నాకు' దిగులుగా అంది.

'బాధపడిపోకండి అలా ఎన్నో బాధలుంటాయి. జీవితంలో ఎంతో కష్టాన్ని భరించడం నేర్చుకున్నారు మీరు. ఇలా కదిలిపోతే ఎలా? గుండె దిటవు చేసుకోవాలి. ఏం చెప్పను మీకు ఇంతకన్న?'

'లేదు లేదు...ఇంక బాధపడను. మీకు చాలా థాంక్స్. ఓపిగ్గా కూర్చుని నా బాధంతా భరించారు. ఎలా మీ ఋణం తీర్చుకోను?'

'నన్ను మీ ఆప్తుడిగా స్వీకరించి'

'ఎప్పుడో స్వీకరించాను. కాకపోతే మీ దగ్గర ఇలా నా బాధంతా వెళ్ళబోసుకుంటానా? ఇంక మీరు వెళ్ళి భోంచేసి విశ్రాంతి తీసుకోండి.' అంది పార్వతి అతని వేపు చూస్తూ.

ఆ చూపుకి కరిగిపోయాడు మధు.

ఆరాధన, ప్రేమ, భక్తి, స్నేహం— అన్నీ కలిపి రంగరించి ఆ చూపులో అతనికి అందించింది పార్వతి.

బలవంతాన చూపు తిప్పుకుని సెలవు తీసుకుని వెళ్ళిపోతుండగా నాగమ్మ కావేరి వచ్చారు.

'ఏమిటిరా తల్లీ ... ఎంత ఘోరం, ఎంత ఘోరం! మాకు తెలిసే తెలీదు. సుభద్ర చెప్పగానే వచ్చేసాం' అంటూ సుడిగాలిలా వచ్చిందావిడ. నాగమ్మ మాటలకి పార్వతి ఏమీ సమాధానం చెప్పలేదు.

'ఏమిటంటున్నాడీయన?' అంది నాగమ్మ వెళ్ళిపోతున్న మధుని చూపించి.

'మీ అబ్బాయిగారితో మాట్లాడరట. ఆయన వస్తానన్నారట.

'వస్తానన్నాడా ? నానాయన ... వాడి బాధ్యత వాడికి తెలుసు.'

పార్వతిని ప్రశ్నలతో విసిగించి విశ్రాంతి లేకుండా చేసింది నాగమ్మ.

కావేరివేసిన ప్రశ్నలన్నీ మధుగురించి... అతని వయసు .. పెళ్ళిమీద అభిప్రాయాలు... ఇంకా ఇలాంటివే.

(ఇంకా వుంది)


కె.సి.పి.& దుర్గా సిమెంట్‌లో గట్టితనం, భద్రత మరియు స్థిరత్వం ఉన్నాయి

గట్టితనం, భద్రత, స్థిరత్వం తయారీలో:

అత్యుత్తమమైన నాణ్యతగల సిమెంట్ మాత్రమే మీకు అందేటట్లు చేయడానికి చక్కని సాధనసంపత్తివున్న ప్రయోగశాలలో ఉన్నతార్హతలుగల సాంకేతిక నిపుణులు గంట గంటకీ, రోజు రోజుకీ, వారం, వారం, నెల, నెలా ఉత్పత్తిలో ప్రతి దశలోనూ పరీక్షలు జరుపుతారు.



శ్రీశైలం



ఉచిత సాంకేతిక సలహాలకు క్రింది వారిని సంప్రదించండి
ది సిమెంట్ సర్వీసెస్ బ్యూరో, ది "గ్రాంట్" మదరాసు-18



ది కె.సి.పి. లిమిటెడ్
౮౮, మౌంట్ రోడ్డు, మదరాసు.౬.

ది ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్
హెడ్ ఆఫీసు, విజయవాడ.

అత్తగారూ ఆపేడా!



భానుమతీ రామకృష్ణ

ఈ సంవత్సరం పంట పండాల్సినంత పండకపోగా చాలా తక్కువ పండడం మా అత్తగారికి చాలా ఆందోళన కలిగించింది. దీనికి కారణం ఏమిటో తక్షణం కనుక్కోడానికి పంట వ్యవహారం చూసే గోపాల్‌ని పిల్చారు.

గోపాల్ వచ్చి ఆమెముందు నిలబడ్డాడు...

'ఏమిట్రా! ఈ సంవత్సరం పంట యింత తక్కువ పండింది! యిట్లా ఎన్నడూ జరగలేదే! కారణం!...'

గోపాల్ గొంతు సర్దుకుని, 'అదేనండీ అమ్మగారూ! ఎరువులేదు పొలానికి...ఎరువు వెయ్య... అసలు కారణం అదీ ...'

'ఏందుకు వాల్లేదురా! ప్రతి ఏటా తోట్లో ఎరువు చాలక బయటకొని వేస్తున్నాంగదా!'

'కొనేవాళ్ళం అమ్మగారూ! కాని పోయిన సంవత్సరం ఈ సంవత్సరం కొన్లా.'

'పోయిన సంవత్సరం సుమారుగా పండింది గదరా! మరి ఎరువు వెయ్య లేదంటావేం'!

'అవునమ్మా! పోయిన సంవత్సరం పంట అంతకుముందు వేసిన ఎరువులసాగం కాస్త కూస్త వుండి సుమారుగా పండింది. రెండోపంట నువ్వులేశాం. మిగిలిన కాస్త సారం నువ్వుపంట లాగేసింది ... ఈసారి ఈ పంటకి మనతోట్లో ఎరువు కొద్దిగా వుంటే ఏశాను — బయట కొందామంటే దొరకలేదు...'

'బయట దొరక్కపోవడ మేమిట్రా మనకి మామూలుగా ఎరువులమ్మే వాళ్ళేమైనారు!'

'వాళ్ళుం కాలేదమ్మా! వున్నారు... కాని ఎరువు లేదు వాళ్ళదగ్గిర...

మా అత్తగారికి వోర్పు నశించింది ...

'ఏందుకు లేదూ! అది చెప్పు!...'

'పచ్చిపేడకే డిమాండ్‌గా వుందమ్మగారూ!

'అంటే పచ్చిపేడే పొలాలకు వేస్తున్నారా!...'

'పొలాలకి కాదమ్మా పోష్టర్లకి...

'పోష్టర్లేమిట్రా!'

'సినిమా పోష్టర్లమ్మగారూ!'

'సినిమావాళ్ళకి పేడెందుకురా!...'

'వాళ్ళ కక్కర్లేదమ్మా!...ఆళ్ళ మొకాలకి...'

'ఏమిటీ! వాళ్ళమొఖాలకి పేడ కావాలా!'

'అయ్యో పెద్దమ్మగారూ! మీ కర్థం గాదేంటి? బయట రోడ్లమీద గోడల కంటించే సినిమా పోష్టర్లల్లో ఆళ్ళ మొకాలమీద జనం పేడ ముద్దలే దడమా ఏస్తుంటారు!'

'నోహో! అదేనా! మొన్న వేణు గుడికెళ్ళి వస్తూ చూశా! గోడలమీద ఏవో సినిమా పోష్టర్లు, వాటి నిండా ముద్దలు ముద్దలుగా మొఖాలు కనబడకుండా వుంటే యిప్పుడొచ్చే సినిమాల్లాగే ఆ పోష్టర్లూ అట్లా కొత్త తరహాలో వేశారేమో అనుకున్నా... అయితే అదంతా పేడన్నమాట!'

'అవునమ్మా! ఆ పోష్టర్ల మీదెయ్యడానికే పేడ బంగారంలా కొనుక్కుపోతున్నారు!...'

'అట్లా కొనుక్కొని వెళ్ళి వేస్తార్రా పేడ!'

'అవునమ్మా! మామూలుగా ఎరువుకి మనం తక్కువిస్తాం. ఆళ్ళు పేడకే ఎక్కువ డబ్బిస్తామంటే అమ్మకేంజేస్తారూ! అసలు యిన్ని గొడ్ల పేడకింత అని కాంట్రాక్టే తీసుకెళ్తావుంటే!...'

'హారి వీళ్ళ అఘాయిత్యం కూలా!... పేడకంత గిరాకీ పెరిగిందా!...'

'అవునమ్మాంటేనూ!—సినిమా యిడుదల అయిందంటే పేడకి డిమేండ్ అన్నమాటే! యీరోజు ఫలానా సినిమా యిడుదలయిందంటే దాని పోష్టర్లేస్తారు గదా! మర్నాడే మరొక సినిమా యిడుదలవుతుందనుకోండి! ఆ

సినిమా పోస్టర్లు ముందేసిన పోస్టర్ల మీద అంటిస్తారు అర్ధరాత్రిళ్ళ...'

'అబ్బా గా! అ... తే మొదటివాడి కడుపు మండదూ!'

'మండుద్ది! అందుకే పేడ రెడీగా పెట్టుకోనుంటాడుగా'... అసలు జనంలో రెండు భాగాలున్నారు ... ఒకవైపోళ్ళకి ఒక ఆక్షరంటే యిష్టం... యింకో వైపోళ్ళకి యింకో ఆకరం టేయిష్టం.. యీగావై పోళ్ళు ఆ వైపు అక్షర్ మొఖం మీద పేడ ముద్ద లేస్తే ఆవైపోళ్ళు యీ వైపు అక్షరమీద పేడముద్ద లేస్తారు...'


'అప్పో! అక్కో! యింత పేడ! ఎంత పేడ!... మా చిన్నప్పుడు మా వూర్లో కాముని పండగ చేసేవాళ్ళు. దాన్నే ఉత్తరాదివాళ్ళు హోళీ అంటారు ... ఏదో పిండిలో రంగులు గలిపి ఒకళ్ళమొఖాలకి ఒకళ్ళు పూసుకొనేవారు అది జూశానుగాని యిదెక్కడా చూళ్లేదు. యిదేదో పేడ హోళిలాగే వుంది.'

'యింతెందుకమ్మా! మన ఎదురింటి అప్పన్నడు గొడ్లు పెట్టుకొని పాలవ్యాపారం చేస్తున్నాడు గదా! యీ రెండేళ్ళల్లో పేడ అమ్మిన డబ్బుతో మరి అయిదు గొడ్లు కొన్నాడు...'

'అపురా! హప్పురా! పేడకి యింత దశ పడుతుందని కల్లోగూడా అనుకోలేదురా! అందుకే మన పనిమనిషి పిడకల వ్యాపారం మానేసింది! పేడ దొరక్కనే గాబోలు!'

'యింకేం పిడకలమ్మా! పోస్టర్ల మీద పడ్డ పేడ కాస్త ఎండంగానే ఎవరిక్కానిపించింది వాళ్ళు ఒల్చుకోని పోతా వున్నారు పొయిలోకి—మిగిలిన పోస్టరు కాగితాలు ఆవులూ, మేకలూ గోడలమీదినించి లాగి తినేసి పోతున్నయ్...'

'శ్రీరామచంద్రా! ఆ సినిమావాళ్ళు



ఏం పాపం చేశారో! ఏ అమ్మగన్నబిడ్డలో పాపం వాళ్ళమొఖాలమీద అట్లా పేడవేసీ, మేకలుతినీ, హయ్యొయ్యో!...'

'ఏమైనా సినిమావోళ్ళు శానా పుణ్యం జేశారుగదమ్మా! ఆళ్లపోటోలు పెట్టుకోని దేవుళ్ళ మాధిరిగా పామరజనం చూస్తా వున్నారే!... దానికేమంటారు!...'

'అనేదానికేముందిరా! జమాఖర్చుల్లాగే దీనికదే! వాళ్ళు పూర్వజన్మలో చేసిన పుణ్యం అట్లా దేవుళ్ళలా ప్రజలు కొల్చేట్టు చేస్తోంది...అలాగే పూర్వజన్మలో చేసిన పాపం యిట్లా వాళ్ళమొఖాలమీద పేడ ముద్దలు వేయిస్తూ, మేకల్చేత, పీకిస్తోంది! —అన్నట్టు పేడంటే గుర్తొచ్చింది... అసలు సంగతి మర్చిపోయినావ్ రేపోమాపో మళ్ళీ పొలం, దున్ని వేరుసెనగ వెయ్యాలన్నాను గదరా! విరువు సంగతి ఏం జేస్తావ్! ఏమీ వెయ్యకపోతే యీసారి సొత్తిగా పండేట్టు లేదే!...'

'అదేనమ్మా ఆలోచిస్తావున్నా!— యిక యెక్కడా దొరక్కపోతే బండికట్టుకోనెళ్ళి అయినకాడికీ ఆ సినిమా పోస్టర్లమీద వుండిన పేడముద్దలే లాక్కొచ్చేస్తా!—' అని గోపాల్ అంటూండగా,

'హారిపిడుగా! వీడెవడో గట్టివాడే దొరికాడే!— నీ సంగీతాన్ని ఎరువుగా ... ద్దాం కక్కీ! అంటూ వరండాలో నించి లోపలికొచ్చాడు మా అత్త చిన్నప్పుడు చదువుకున్న భట్టాచార్ల మనవడు శ్రీపాదం...

'ఒరే! పాదం! ఎన్నాళ్లకెన్నాళ్ళకి కనిపించావ్‌రా! యిదేనా రావడం అంతా బాగు న్నారా!'

'ఆ! ఈ వూర్లో నాదో చిన్నకచేరీ వుంది. అట్లాగే మిమ్మల్నీ చూసి వెళ్ళచ్చునీ వచ్చాను'—

అత్తగారూ...

'అట్లాగా! అయితే బాగా పట్టుదలగా సంగీతం సాధకం చేశావన్నమాట!...నువ్వు చిన్నప్పట్నుంచీ సంగీతం పిచ్చితో చదువు వెనకబడేశావని మీ తాత చెప్తూండేవాడు— మొత్తానికి కచేరీలు చేసేదాకా వచ్చావన్న మాట?... భేష్! అన్నట్లు నీతోకూడా యింకో సంగీత పిచ్చిది వుండేది మా అన్న మనమరాలు శ్రీ లక్ష్మి...గుర్తుందా'

'లేకేం! చిన్నప్పుడు శ్రీ లక్ష్మికి పిళ్ళారి గీతాలు నేనేగా నేర్పాను! ఎక్కడుంది! ఆ మధ్య శ్రీ లక్ష్మి పెళ్ళయిందని తాతంటూంటే విన్నాను'—

'పెళ్ళికావడమేమిట్రా!యిద్దరుపిల్లలు!... యిక్కడే వుంటూంది ... దానిమొగుణ్ణి ఆ మధ్య ఈ వూరికే బదిలీ చేశారు... మొన్ననే పుట్టింటికెళ్ళింది, వాళ్లమ్మకు వంట్లో బాగాలేదని చూసిరావడానికి— యిప్పుడు పన్నెండుగంటల బండిలో వస్తోంది...సరిగా సమయానికే వచ్చావు. యిద్దరు పిల్లలయినా దానికింకా సంగీత పిచ్చి వదల్లేదురా! యింకా నేర్చుకోవాలని ఎంత పాకులాడుతుందో చెప్పడానికి లేదు! యిప్పుడొస్తూనే నిన్ను చూసిందంటే యిక్కణ్ణుంచి నిన్ను కదల్నివ్వదు! సంగీతం చెప్పమని నీ ప్రాణాలు తీస్తుంది చూడు!...'

'దానికేం చెప్తాను! ... నేను వూరికెళ్ళి చేసేదీ ఏమీ లేదు!...బ్రహ్మచారిగాణ్ణి ఎక్కడున్నా ఒకటే!...సంగీతం బాగా శ్రద్ధగా పట్టుదలగా నేర్చుకొనేవాళ్ళంటే అలాంటివాళ్ళకి నేర్పించడమే నాకు సరదా!'

'శ్రద్ధేమిటీ! దానికి సంగీతం అంటే ఎంత ప్రాణమో నీకు తెలీదు. అది వంట చేస్తున్నా, పిల్లలకి నీళ్ళు పోస్తున్నా ఏ పని చేస్తున్నా పాడుతూనే చేసుకుంటుంటుంది. అది సంగీతం నేర్చుకోడం దాని మొగుడికీ యిష్టమే!...పాపం దాని సరదాకి తగినట్టు అదృష్టం కలిసిరాలా! యిప్పటికి నలుగురు మాస్టర్లు పోయారు!...'


'ఎక్కడికి పొయ్యారు?'— అన్నాడు గుండె గతుక్కుమన్న శ్రీపాదం వెల వెల బోతూ.

'ఎక్కడికన్నా పోతే బాధే లేదు!... మొదట ఒకాయన్ని పెట్టారు. బాగా విద్వాంసుడు!...పాఠాలు మొదలుపెట్టాడు. పాపం!...వారం కూడా కాలేదు సైకిల్లో వస్తూ లారీకింద పడ్డాడు! ... రెండో ఆయన కూడా మంచి పాటకుడే! నెల రోజులు చెప్పారో లేదో టి.బి. వచ్చి మదన పల్లెకు వెళ్ళిపోయాడు. మళ్ళీ రాలా! ... మూడో ఆయన, దానికి సంగీతం చెప్పడానికి బయల్దేరి వస్తూండగా బస్సుకింద పడ్డాడు పాపం!...నాలుగో ఆయన చెప్పడం మొదలెట్టి నెలరోజులు కూడా తిరక్కుండానే ఒకరోజు గుండె ఆగి ఆస్పత్రిలో పోయాడు.'

అని అత్తగారు చెప్తూంటే శ్రీపాదం మొఖంలో కత్తివేటుకు నెత్తురుచుక్క లేదు!...ఒళ్ళంతా చెమటలుపట్టి భయంతో బిగుసుకుపోయాడు కుర్చీలో...

'అన్నట్టు మాటల్లో మర్చేపోయాను కాళ్ళు కడుక్కోరా వెళ్ళి! భోంచేద్దువుగానీ! శ్రీలక్ష్మి వచ్చే వేళయింది.'

'అబ్బే నాకిప్పుడు ఆకల్లేదు. యిప్పుడే టిఫిన్ తిన్నాను వస్తూ వస్తూ దార్లో... అన్నట్టు మర్చిపోయాను అర్జెంట్‌గా నా ఫ్రెండ్‌ని చూడాలి. వస్తానని చెప్పా... వెళ్ళాలి...' అంటూ వెనక భూతాలు తరుముతున్నంత గాభరాగా శ్రీపాదం సంచి తీసుకుని గేటువేపు పరుగెత్తాడు...మళ్ళీ శ్రీపాదం కనిపిస్తే ఒట్టు!




LUX

వారఫలం

25.6.1971 శుక్రవారం మొదలు
1-7-1971 గురువారం వరకు

మేషం: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. స్థిరాస్తి వ్యవహారాలో అనుకూలతలభిస్తుంది ప్రయాణాలు వాయిదా పడతాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది, మిత్రులకు సహాయం లభిస్తుంది

స్త్రీలకు:—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాటివారిలో గౌరవం బాగుంటుంది

మిథునం: రావలసిన డబ్బు సమయానికి అందగలదు. నూతన విషయాలను తెల్సుకొంటారు. వ్యాపార విస్తరణ ప్రయత్నాల బాగుంటాయి. అధికారులు వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కర్కాటకం: వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. నూతన వ్యవహారాల లాభిస్తాయి వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల లాభిస్తాయి. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి

సింహం: మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారంమధ్యలో అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య: వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు తిరిగి బాగా ఉంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల: అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మిత్రుల సహాయం లభించగలదు. వారం ఆఖరులో ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు:—ఆరోగ్యం బాగుండదు. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాల లాభిస్తాయి

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు: కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగుంటాయి సంతోషకరమైన వార్తలను వింటారు. నూతన వ్యవహారాల లాభిస్తాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. సాహసంతో కూడిన వ్యవహారాలో నష్టం వస్తుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితి యేర్పడుతుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది


కుంభం: ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాల బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది వారం ఆఖరులో ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది సాటివారితో వాద ప్రతివాదాలు తగవు

మీనం: మీ ఆలోచనలు ఫలిస్తాయి సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది ప్రయాణాలు వాయిదా పడతాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. విలాస వస్తువులు కొంటారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

—మహేష్


నాన్నా నా నెంబరుంది నేను పాసయ్యాను..
నీ ముందరి నెంబరు వెనక నెంబరుంది కాని నీ నెంబరు లేదు ఏమిటర్రా!
నాన్నా నేను పాసయ్యాను
నాన్నా! రాజు, మూర్తి, రావు, శాస్త్రి, శివ, గిరి, అందరూ తప్పారు!!
నీ నెంబరు చూశావా!!
రిజల్ట్సు
RESULTS
RESULTS
RESULTS
RESULTS

రక్తసంబంధాలు - అవాంతరాలు

దక్షిణ భారతీయుల సాంఘిక వ్యవస్థలో మనకు గోచరించే ప్రత్యేక అంశాల్లో ఒకటి మేనరికాలు కలుపుకోవటం. మేనమామ—కోడలు, లేదా బావ—మరదలు ఇలాంటివారి మధ్య పెండ్లిండ్లు జరగటం మనప్రాంతాల్లో సర్వసామాన్యంగ చూస్తున్న విషయమే. ఇలా రక్త సంబంధీకులలో జరిగే వివాహ సంబంధాన్ని 'కన్‌సాంగుయినిటీ' అంటారు. ఈ వివాహాలవల్ల కొన్ని లాభాలున్నాయి. ముఖ్యంగా వరకట్నాన్ని గూర్చిన చింత, అవస్థ కనీసం కొద్దిగ నయినా; అమ్మాయి తల్లిదండ్రులకు తప్పుతుంది. అంతేగాక వరుళ్ళనీ మంచి సంబంధాలనీ సుదూరప్రాంతాలకు కూడా తిరిగే శ్రమ వుండదు.

నిజానికిలాంటి వివాహాలు చరిత్రకు క్రొత్తేమీ కాదు. జగదేకసుందరి, ఈజిప్టు రాణి అయిన క్లియోపాత్రా తన సోదరుడయిన పదుకొండవ టాలెమీని వివాహమాడింది. అన్నా—చెల్లెళ్ళ మధ్య ఇలా జరిగిన వివాహాలకు ఈజిప్టు రాజవంశాల చరిత్రే సాక్షి. గ్రీకు పురాణగాథల్లో కూడా ఇలాంటి ఉదాహరణ లున్నాయి. 'ఈడిపస్' రాకుమారుడు తన తండ్రిని వధించి తల్లి అయిన 'జొకాస్టా'ను వివాహమాడి వైవాహిక జీవితాన్ని గడిపాడు, (తెలియక చేసిన ఈ పొరబాటుకు చింతించి తనకు తనే శిక్షించికొన్నాడు తర్వాతిగ...అది వేరేసంగతి). ప్రాచీన హెబ్రీయులు, ప్రఖ్యాత గ్రీకు విజ్ఞాని అరిస్టాటిల్ కూడా ఇలాంటి సంబంధాలను ప్రోత్సహించారట. ఉన్నత వంశాల్లోని లక్షణాలు ఇతర సంబంధాలవల్ల సంకరం గాకుండా అలాగే పవిత్రంగా నిలిచి పోవాలన్న వుద్దేశ్యంతో జరుపబడే వివాహాలవల ముందుండబోయే తరాలు నిర్వీర్యమయ్యే అవకాశాలుకూడా వున్నాయన్న సంగతి వారంతగా పట్టించుకొన్నట్టు లేదు.

ఈ రోజుల్లో, మరీ ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులెన్నో వున్న మధ్యతరగతి కుటుంబాల్లో రక్తసంబంధాల్లో జరిగే వివాహాలవల కొన్ని అనుకూలాలు, లాభాలు కూడా వున్నాయి. కానీ ఈసంగతి అటుంచి, శాస్త్రీయ దృక్పథంతో వీటినిగూర్చి ఆలోచిస్తే సంతానంలోని శరీర లక్షణాల్లోను ఆరోగ్యంలోను వ్యక్తమయ్యే 'మంచి' కన్నా 'చెడే' అధికమట.


ఆసక్తికరమయిన ఈ అంశంపై పరిశోధనలు జరపటానికి మిచిగన్ విశ్వ విద్యాలయం 'హ్యూమన్ జెనిటిక్స్' విభాగానికి చెందిన విల్లార్డ్ సెంటర్‌వాల్, ఇంకా ఎస్. బి. సెంటర్‌వాల్ అన్న ఇరువురు అమెరికన్ శాస్త్రజ్ఞులు ఇండియాకు పని గట్టుకొచ్చారు. వీరి కార్యానికి అమెరికాకు చెందిన 'నేషనల్ అసోసియేషన్‌ఫర్ రిటార్డెడ్ చిల్డ్రెన్' సంస్థ కావలసిన ఖర్చులన్నీ భరించిందట. 'రక్తసంబంధీకుల మధ్య జరిగే వివాహాలవల్ల వారి సంతానంలో వ్యక్తమయ్యే లోపాలు' అన్న అంశంపై వీరు గావించిన పరిశోధనా ఫలితాలు 'ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రిసర్చ్' పత్రికలో వెల్లడించబడ్డాయి(ట).

దాదాపు మూడువేలమంది అవుట్ పేషంటు పిల్లలమీదా, వెయ్యిమంది అపుడే ప్రసవించిన శిశువులమీదా వీరు గావించిన సర్వేల ఫలితంగా ఈక్రింది అంశాలు తేలాయి. రక్త సంబంధీకులకు జన్మించిన సుమారు 45 శాతం అవుట్‌పేషంటు పిల్లల్లో సుమారు పదిశాతంపైగానే వివిధ శరీరభాగాల్లో వంశపారంపర్య సంబంధమయిన లోపాలు వ్యక్తపరచారట. వీరి పరిశోధనల్లో ముఖ్యంగా తేలిన విషయం ఏమంటే ఇలాంటి సంతానం మెదడు అభివృద్ధిలో క్షీణతను విధిగ కలిగి వుంటుందట. తత్ఫలితంగ ఈ శిశువుల్లో బుద్ధిమాంద్యత మరియు మనోవికాసం లేకుండుట సాధారణంగ వ్యక్తమయ్యే లక్షణాలట.

అంతేగాక 1965 వ సంవత్సరంలో శ్రీ వై. పి. కపూర్ గావించిన పరిశోధనల ఫలితంగా మద్రాసు రాష్ట్రంలోని చెవిటి పిల్లలలో ఏభైశాతంపైగా వారి తల్లిదండ్రులు తమ వివాహాలద్వారా చాల దగ్గరి బంధుత్వాలతో ముడిపడి వున్నవారేనని తేలిందిట (సైన్స్ రిపోర్టర్—ఏప్రిల్, 1967)

పై పరిశోధనల ఆధారంగ రక్తసంబంధీకుల మధ్య వివాహాలు జరగటం ద్వారా సంతానంలో 'బుద్ధి మాంద్యత' వంటి నష్టదాయక లక్షణాలు ఎక్కువగా మన్నాయని పై శాస్త్రజ్ఞుల అభిప్రాయం. అలా అని మనం పూర్తిగ మన బంధుత్వాలు తెగతెంపులు జేసుకొని దూరంగా పోగలుగుతామా? పోనీ అలా వెళ్ళాలన్నా అంతటి ఆర్థిక స్తోమతయినా వుండాలిగా మరి! కిం కర్తవ్యం?

—పి. రమేష్‌నారాయణ ●





కొల్లాయిగట్టితేనేమి?

మహీధర రామమోహనరావు

సీరియల్

జ రి గి న క థ

పెళ్లయిన కొన్నాళ్లకే జానకి భర్త ఏమై పోయాడో తెలియలేదు. జానకి మాత్రం గుండె రాయి చేసుకుని బొంబాయిలోనే స్థిరపడిపోయింది. ఆమె కొడుకు రవీంద్ర. రెండు దశాబ్దాల తర్వాత ఆ వూళ్లో అడుగు పెట్టింది జానకి. సత్యానందం గారింటికి వెళ్లింది. భద్రక్కగాని, సత్యానందం గాని ఆమెని గుర్తు పట్టలేక పోయారు. తను ఫలానా అని చెప్పుకునే వరకు వాళ్లకు జానకి తెలియలేదు. తెలిసింతర్వాత సంతోషం పట్టలేక పోయారు. ఆ వూళ్లో జరిగిన ఒక ఆందోళన మూలంగా జానకికి తన భర్త జ్ఞాపకం వచ్చాడు. భద్ర ఆమెని వోదార్చింది.

3

ఆ రాత్రి ఘటనలు సత్యానందం మనస్సుకు చాలా చాలా కలవరం కలిగించాయి. వానిమీద వచ్చిన వ్యాఖ్యలు విన్నప్పుడు చాలా బాధ కలిగింది.

ఊరేగింపులో వాళ్ళు తన్ను తిట్టేరు. తన పార్టీని తిట్టేరు. ఈ తిట్లు ఈ అయిదు ఆరేళ్ళుగా అలవాటయి పోయాయి. ఇప్పుడు బాధా కలగడంలేదు. నవ్వూ రావడంలేదు. జాలి కలుగుతూంది.

రాజకీయ పార్టీలలో తిట్లూ అహంభావ ప్రదర్శనా బలహీనతకు గుర్తు. బలహీనత తను కప్పుకొని, శక్తి పెంచుకోవడానికి వానినే ఆధారం చేసుకొంటే మరింత బలహీన పడతాడు.

కేరళలో ఐక్యసంఘటన ప్రభుత్వం అల్లాగే శిథిలం అయింది. పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనలో మార్క్సిస్టు పార్టీ అటువంటిస్థితినే తెచ్చుకొంటూంది. కాని సుందరరావు దానినెందుకు గుర్తించడు? అతనికి తనకన్న ఎక్కువ పార్టీ జీవితం వుంది. ఆ ప్రారంభ దినాలలోనే మార్క్సిజం గురించి బాగా చదివేడు. నిజం చెప్పాలంటే తనకే సిద్ధాంత పరిజ్ఞానం తక్కువ. కాని, తనకే ఇంత విస్పష్టంగా కనిపిస్తున్న ప్రమాదం సుందరరావుకు ఎందుకు తెలియడంలేదు? ఎందుకు అర్థం చేసుకోడు? తన సిద్ధాంత పరిజ్ఞానం తక్కువగనక తన ఆలోచనే తప్పుతూందా? అయితే అనుభవం?

తన ఇంటిగేటుమీది లైటు డోము అయిదారు రూపాయలిస్తే వస్తుంది. అదో నష్టం కాదు. దానిని పూడ్చుకోనడం కష్టంకాదు.

కాని, రంగమ్మగారి బాధ అతని కడుపులో చెయ్యిపెట్టి కలిపేస్తూంది. ఆమెది తీరే నష్టంకాదు. చెట్టంతకొడుకు, నేడో రేపో చేతికి అందుకొంటాడను కొన్నవాడు. పైగా ఏకపుత్రుడు, పోయేడంటే ఎంత బాధ? ఆబాధలో ఆమెకు మతే పోయింది. అంతేకాదు. ఎంతో శాంతురాలని, మంచి మనిషి అనే పేరువచ్చాయామె పెద్దపులి అయింది...అయ్యయ్యో! అనుకొన్నాడు.

కాని, ఆమెదుఃఖం, అంత బాధాకూడా గ్రామంలో అందరి సానుభూతి సంపాదించ లేదు. అదే అతని బాద. వారి వ్యాఖ్యలు చూస్తూంటే దేశం ఏమయిపోతూందని పిస్తూంది. స్వాతంత్ర్యానికి పూర్వం జనంలో వున్న సహృదయత ఏమయింది? ఏమయింది!

మతి స్వాధీనంలో లేనప్పుడే మనిషి అసలురంగు బయటపడుతుంది. అందరూ అనుకొనేటట్టు ఆమె శాంతురాలూ కాదు. మంచిదీకాదు—అన్నారు ఒకళ్లిద్దరు మన స్తత్వ పరిజ్ఞానం కనబరుస్తూ.

'సుందరరావుకి మంచి పరాభవం జరిగింది. మీరామెను పట్టుకొని వుండకూడదు కమ్యూనిస్టు పార్టీలో చేరినా గాంధేయ మనస్తత్వం వదలుకోలేదని కొందరు తగని తప్పుపట్టేరు.

ఏ పార్టీవాడైతేనేం, అగ్రహారంలో బ్రాహ్మణ్ణి, కిందికులం మనిషి అల్లా బండబూతులు తిట్టడానికి మాయని కొందరు కలిపిడంవానికి విస్తుపోయారు. సైన్సు మేష్టారూ, ఆయన భార్యా గ్రామంలో ఎంత మన్నన సంపాదించుకొన్నా కులానికి కమ్మ. పాత బెణుకులాగ ఈవేళ కూడా కులం సమస్య కలక వేస్తూనే వుంది.

ఏమిటిది? మనం వెడుతున్నది ముందుకా, వెనక్కా? ఒక అడుగు ముందుకి—రెండడుగులు వెనక్కి—అన్న లెనిన్ పదం గుర్తువచ్చి నవ్వు వచ్చింది.

...దానికి తోడు జానకి దుఃఖగాథ కూడా తోడయి మనిషి ఉండి చెత్తినట్టయిపోయేడు. 'పంచ్‌లో కాబోలు పేశారన్న కార్టూన్ మాట గుర్తు వచ్చింది. మునిగి పోయిన రోడను పిల్లకు చూపి, తల్లి చేప—శ్రాంటిపి నవప్యేళ్ళకు పోనూరు పైనుంచి వస్తూంది—అంటుంది. జానకికి మనదవచ్చి రవైయ్యేళ్ళు కావచ్చింది! మళ్లీ రంగమ్మ! దీనికి విముక్తి లేదా?

విముక్తి! దేశం విముక్తి పొందింది. కాని ప్రజలకి విముక్తి రాలేదు, దేశమంటే మట్టికాదోయ్. 'దేశమంటే మనుజులోయ్!' మన్ను, మనుష్యులు!

...శాంతి మూర్తి ముహూర్తం తల ఎత్తినరోజనే దేశ విముక్తి జరిగేదు. కపటం నాటేసు పట్టింది. ఆ సిపాయి తిరుగుబాట్లు, ఆత్మత్యాగాలు, సహాయ నిరాకరణలు! సత్యాగ్రహాలు! శాసనోల్లంఘనలు! నావికుల తిరుగుబాట్లు! సమ్మెలు!

అదంతా సుదీర్ఘమైన రక్త ప్రవా

హోలగాథా! క్రీస్తుగాథా! త్యాగాలగాథా!

అయ్యాగని, జనం సుఖపడాలని చేసే ప్రయత్నాలలో ఈ ప్రాణహరణాలు, కన్నీళ్ళు తప్పనిసరి పీడలని సరిపుచ్చుకోవలసిందేనా? దీనికి తిరుగుడేమిటి?

తెల్లవారి నిత్యజీవిత వ్యవహారాల్లో పడినా అతనిని ఈ ఆలోచనలు వదలలేదు. యంత్రవత్తుగా పనులు చేసుకుపోతున్నాడు. భద్ర గమనించింది.

'ఏమల్లా వున్నారు?'— అనడిగింది.

'ఏంలేదే. ఎల్లావున్నాను?'

అది ప్రశ్నకాదు. సమాధానమూ కాదు. తప్పించుకొనేందుకు చేసిన వ్యర్థప్రయత్నం. భద్ర అర్థం చేసుకొంది.

'కూర్చోండి. కాఫీ ఇస్తాను.'— అని పీట వాల్చింది.

'జానకి ఏదీ?'

'స్నానంచేసి బట్ట కట్టుకొంటూంది. వస్తూంది.'

'ఓమాటు రంగమ్మగారింటికి తీసుకెళ్ళు. ఎవరో ఒకరు వస్తూ, పోతూంటే మనస్సుకి కాస్త ఉపశాంతి...'

భద్ర నిరుత్సాహంగానే అంగీకరించింది... 'నిరుత్సాహం కాకేముంది? జానకి ఏం చేస్తూంది? జ్ఞాపకం వచ్చినప్పుడు ఓ ఏడుపు ఏడుస్తారు. కళ్ళు తుడుచుకొని వూరుకొంటారు...'

సత్యానందం ఒక్క నిట్టూర్పు విడిచేడు. భద్రే అంది.

'ముఖ్యమంత్రి కొడుకే పోస్ట్‌మేటు, క్లాసుమేటు అన్నారు. మీకు స్నేహమూ వుంది. ఏమిటీ దురన్యాయం అని— ఓమారు మాట్లాడి రారాదూ?'

సత్యానందానికి వెనకటి గాథలు జ్ఞాపకం వచ్చి మందహాసం చేశాడు.

'ఇరవయ్యేళ్ళ క్రితం నువ్వే ఓ మాట అన్నావు గుర్తుందా? ఏదో ఇల్లాంటి విషయమే వచ్చి నిన్ను మద్రాసు వెళ్ళి మీ రాబయ్యనూ, ముఖ్యమంత్రినీ కలుసుకు రమ్మన్నాను. మంత్రులు బంధువులుగా లేని నాళ్ళేం చెయ్యాలన్నావు!'

'ఏమో ఏమన్నానో, కాని వెళ్ళేను కాదా!'

సత్యానందం ఆనాటి ఘట్టాన్నింకా జ్ఞాపకం చేసుకొన్నాడు.

'అప్పుడు జాన్‌కూడా ఇదేమాట అన్నాడు. రాజకీయాలని బంధువుల మధ్య వచ్చిన పేచీలలాగా సర్దుకోబోతే ప్రజలకే నష్టం అన్నాడు...'

జాన్ ప్రసక్తిని భద్ర సహించలేకపోయింది.

'జాన్ మాట నాదగ్గర చెప్పకండి. తానూ ఓ మనిషే. తప్పుడూ ఓ రాట్నే అతగాడి మంత్రాంగమే వూరి నింతవరకూ తెచ్చింది.'

'తొందరపడకు భద్రా! జాన్ బలహీనుడయి అల్లా తయారయాడు కాని చెడ్డవాడు కాదు.'

'మీరే మెచ్చుకోవాలి.'



భార్య ఇచ్చిన కాఫీ చప్పరిస్తూ సత్యానందం నిశ్శబ్దంగా వూరుకొన్నాడు. అతని మనస్సులో ఆనాటి కథలన్నీ సినీమా [illegible] బొమ్మలలా కదులుతున్నాయి.

ఆనాడు ఉమ్మడి మద్రాసు అసెంబ్లీలో చర్చలు సాగుతున్నదృష్ట్యా అగ్రహారంలో జరుగుతున్న అసలు విషయాన్ని ముఖ్యమంత్రికి రాయబారి ద్వారా తెలపుతే వాలు నన్నాడు తాను. ప్రజలలో ప్రబోధంచేసి వారిని చైతన్యవంతుల్ని చేయడం అసలు చేయవలసిన పని అన్నాడు జాన్. ఆ పేరున సభలూ ప్రదర్శనలూ జరిపితే ప్రభుత్వాన్ని రెచ్చగొట్టి, ప్రతిష్ఠకోసం పాకులాడేలాగ చేస్తామని తన భయం. తానే తప్పేడు.

కాని, చివరకు ఏం జరిగిందో, ఎల్లా జరిగిందో అంతా కలలోమాదిరిగా జరిగి పోయింది. ప్రజలలో చైతన్యం కావాలనే వాళ్ళు వాళ్ళ చైతన్యానికి విరుద్ధంగా నిర్ణయాలు చేసి వాటిని అమలు జరపండన్నారు. ఏవిధమైన సన్నాహాలూ లేకుండా ప్రత్యక్ష పరిస్థితులను గమనించుకోకుండా దేశవ్యాప్త సమ్మె నిర్ణయం ఏమిటని ఆనాడు [illegible] గ్రామం చేరిన విశ్వాన్ని అడిగేడు ఆయనే ఒక విశ్వాసంతో గాక వ్యామోహదశలో పని చేస్తున్నట్టుగా అనిపించింది. ఆయనేకాదు. అందరూ అల్లాగే కలలోలాగ, దిగ్భ్రమ చెందినట్టు, మోహావిష్టులలాగ పని చేస్తున్నారనిపించింది. తెలివి వచ్చి కళ్ళు తెరచేసరికి తాము ఎవ్వరూ తమ స్థానాలలో లేరు.

తానూ కమ్యూనిస్టు పార్టీలో చేరేడు. జాన్ ప్రజాప్రబోధం విడిచి ప్రజోద్యమానికి పూనుకున్నాడు. విశ్వం అసలు లేకుండానే పోయేడు! నాటినుంచి నేటి వరకు ప్రతిఒక్కరూ తమ గుర్రాలమీద బిగిసే కూర్చున్నారనిపిస్తూ ఉంది. ఇదెల్లా జరిగింది. జరిగిన దింతవరకు సత్యం! ఏదిసత్యం! ఏదసత్యం!!

కరిగిపోతున్నాయి సరిహద్దురాళ్ళు.
కదులుతున్నాయి కాలపు కీళ్ళు
ఈ యింటో [illegible] నాసన
[illegible] దారీ తెన్నూ లేదు.
[illegible]క్షపతి రాజధాని.
[illegible]వర్తి నివాసభూమి.
ఎవరిదీ చైతన్యం? ఎక్కడ [illegible].

అనుకొంటూ సత్యానందం గోడ ఒర

ఈదారి ఎక్కడికి?

*　　*　　*

'ఎవరో అబ్బాయి వచ్చి కూర్చున్నాడులా వుంది బావా!'— అంటూ జానకి వంట ఇంట్లోంచి వచ్చింది.

'ఒక్కరేనా?'— అంటూ సత్యానందం చేతిలో కప్పు కింద పెట్టేడు. అతడింకా చాల మంది రాకకి ఎదురు చూస్తున్నాడన్న మాట.

'ఏం విశేషం?'— అంది.

'సాహిత్యవారం.'

కమ్యూనిస్టుపార్టీ ప్రతి ఏడాదీ ఒక వారాన్ని సాహిత్యాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళడమే ప్రధాన కార్యక్రమంగా కేటాయించడం ఎన్నో ఏళ్ళుగా అలవాటు. దానికై పార్టీ యంత్రాన్నంతనూ కదిలిస్తుంది. పార్టీ సభ్యులంతా ఆ వారం రోజులూ శ్రద్ధగా పుస్తకాలు తీసుకొని వూళ్ళోకి వెడతారు.

ఆ మాట వినగానే భద్ర కంగారు కనబరచింది.

'వీధిలోకెడితే ఈ పూట ఏ రెండింటికో గాని ఇంటికి తిరిగి రారన్నమాట. జానకి కూడా వచ్చింది. ఈవేళకి వాళ్ళని వెళ్ళి రమ్మనండి.'— అని సలహా ఇచ్చింది.

సత్యానందం నవ్వేడు. 'గట్టిదానివే.' అన్నాడు.

'అసలు నిన్ననే ప్రారంభించవలసింది: పుస్తకాలు పూర్తిగా చేరకా, అందరూ తెలిసి పనుల్లోంచి బయటపడకా వోరోజు పుట్టినే పోయింది.'

జానకి తనకోసం పని ఆపవద్దంది.

'ఈ ఏడాది మంచి పుస్తకాలు తెలుగుని వున్నాయా? లేక అన్నీ మాస్కో పుస్తకాలేనా?'

'వీధిగదిలో వున్నాయి. నీకు వచ్చిన వేవో నువ్వే చూసుకో.'—అని సత్యానందం కదిలేడు.

'నోనో, ఏదన్నా టిఫిన్ చేస్తాను. తిని వెళ్ళండి. ఇల్లాంటి పనున్నపుడు ముందు చెప్పకూడదా?'— అని భద్ర లేచింది.

'నెమ్మ, వుంటె వస్తా' న్నాడు సత్యానందం.

భర్త వుండడని భద్రకు తెలుసు. వీధిలో సహచరుల్ని కూర్చోబెట్టి అతడు ఇంటో ఉపాహారాలూ, ఫలాహారాలూ సేవించడు. తింటే నలుగురూ తినాలి.

'వాళ్ళనికూడా వుండమనండి. మళ్ళీ ఏవేళవుతుందో తిరిగి వచ్చేసరికి.'

'కానీ. అయిదుగురికి చెయ్యి అల్లా అయితే.'— అంటూ ఆతడు సావట్లోకి వెళ్ళేడు.

'ఏం చేస్తావు?' అంటూ జానకి ఆమెకు సాయం కదిలింది.

*　　*　　*

'ఏమిటండి. నిన్నరాత్రి ఏదో చాల గొడవ జరిగిందిట!' అంటూ కామేశ్వరరావు సత్యానందం రాగానే కుర్చీలోంచి లేచి ఎదురు వచ్చేడు.

'మీరంతా వచ్చేరా. రాండి. ఆఫీసు గదిలోకే వెడదాం' అంటూ సత్యానందం స్విచ్ బోర్డు మీదున్న తాళంచెవి తీసుకున్నాడు.

'నిన్న మార్క్సిస్టు పార్టీవారు కేరళ వెన్నుపోటు నిరసనదినం జరిపేరు.'

'రంగమ్మగారు తన కొడుకును పట్టించి ఇచ్చేవని తిట్టిందిట! వెన్నుపోటూ, కన్నుపోటూ రోగం బాగా కుదిర్చింది.' అన్నాడు వెంకట్రామయ్య.

తాళం తీస్తున్న సత్యానందం ఆ మాటకు చురుక్కుమన్నట్లయి వెనుతిరిగి చూసేడు. కాని, ఏమీ అనలేదు.

గదిలోకిపోయి కూర్చున్నాక ఏ ఒక్కరితోనూ అస్పష్టంగా కాకుండా ఉమ్మడిగానే తన అసంతృప్తి తెలిపేడు.

'సుందరరావుగారి రోగం కుదరడానికి కేశవరావులాంటి వెరికల్లాంటి కుర్రవాళ్ళు చచ్చిపోవాలా?'


'అతని చావు కోరి తెచ్చుకొన్నది. మనమేం చెయ్యగలం?'— అన్నాడు వెంకట్రామయ్య.

'మీ సిద్ధాంతం తప్పుదారిన పడిందని చెప్పి చూశాం. అలా చేప్పడం కేవలం రివిజనిజమేనన్నారు. విప్లవపంథా వద్దులేశామట. ఇప్పుడేం మిగిలిందో...' అన్నాడు కామేశ్వరరావు.

మిగిలిన వాళ్ళుకూడా తప్పంతా కేశవరావుదే అయినట్టూ, పోలీసువాళ్ళూ ప్రభుత్వమూ ఆత్మరక్షణ కోసం అతనిని చంపక తప్పదన్నటూ మాట్లాడుతూంటే సత్యానందానికి బాధ కలిగింది ఈవేళగాదా పుస్తకాల అమ్మకం మొదలబడినట్లే అను

మీ బాబు బలహీనంగా ఉన్నాడా?
అతని ఆహారంలో పోషక శక్తి సరిగా లేదా?
అతనికి సరిగా ఆకలి వేయదా?
అయితే అతనికి ఫెరడాల్ ఇవ్వండి...

అతను ఎంత బలంగా, దిట్టంగా ఎదుగుతాడో పరిశీలించండి. పాలు, ఆహారధాన్యాలు, కూరగాయలు, పళ్లు మరియు గ్రుడ్ల వంటి స్వాభావిక ఆహారాలవల్ల లభించే మేలును, పోషణను మీ బిడ్డకు ఒక ఫెరడాల్ మాత్రమే సమకూర్చగలదు.. ఎందువల్లనంటే, ఇనుము, విటమిన్లు, మరియు ఖనిజ పదార్థాలు ఫెరడాల్‌లో ఖచ్చితంగా సరియైన పాళ్లలో ఉన్నాయి. ఎముకలు దంతాలు దృఢంగా తయారవాలన్నా, కండరాలు బలంగా పెరగాలన్నా, పుష్టిగల రక్తం పట్టాలన్నా, శరీరంలో రోగనిరోధక శక్తి వృద్ధి పొందాలన్నా, కంటి చూపు కలకాలం బాగా ఉండాలన్నా, మీ బిడ్డ చురుకుగా ఆరోగ్యంగా ఎదగాలన్నా, ఫెరడాల్‌లో ఉన్న ఈ ఇనుము, విటమిన్లు మరియు ఖనిజ పదార్థాలు మిక్కిలి అవసరం. ప్రతిరోజూ ప్రొద్దున పూట రాత్రి పూట మీ బాబుకి ఫెరడాల్ ఇవ్వండి. పాలతో కలిపి అయినా సరే, ఏమీ కలపకుండా యథాతథంగా నైనా సరే తీసుకోవచ్చును. కుటుంబంలో అందరికీ ఫెరడాల్ మంచిదని గుర్తుంచుకోండి.



ఫెరడాల్®

కమ్మని రుచి కలది
కుటుంబమంతకూ మంచిది
పార్క్-డేవిస్ ఉత్పత్తి

[illegible]



JAISONS

కొన్నాడు. నెమ్మదిగా ఆచి, తూచి మాట లారంభించేడు.

'కేశవరావు వాదం దృక్పథంలో వున్న భేదం తెలుస్తుందేగాని, ఆతడిని స్వార్థపరు డనగలమా ?'

ఎవ్వరూ అనలేరు. చిన్న వయస్సు. చదువుంది. ఒక ఏడాదిలో డాక్టరవు తున్నాడు. ఎక్కడ బోర్డు కట్టుకున్నా జీవితం సుఖంగా గడుస్తుంది. పెళ్ళి చేసుకొని, దేశం ఏమైపోయినా తాను సుఖపడగలడు. కాని, ఆతడా దారి తోసి పారేశాడు, తొక్కుతున్న దారి ముళ్ళదారి అని తెలుసు. కాని, అదే ఎన్నుకున్నాడు. ఎవరికోసం ? ఎందుకోసం?

అందరూ ఆమాట ఒప్పుకొన్నారు. కాని, ఎవ్వరూ ఆతని మాటల కటుత్వం మరిచి పోలేదు.

'మనం కమ్యూనిస్టులమే కాదన్నాడండి.' —అన్నాడు కామేశ్వరరావు.

ఈదారి ఎక్కడికి?

'సోవియట్ యూనియనుది సోషల్ సామ్రాజ్యవాదం అన్నాడండి.' — అన్నాడు మందేశ్వరరావు.

'—చైనామార్గమే మనదీ అన్నాడండి. కాదనడం వర్గ సంకరాన్ని కోరడంట. పార్లమెంటరీ విధానానికి అమ్ముడు పోవడ మట. శాంతియుత సోషలిస్టు పంథా పట్టి మోసపుచ్చాడండి !' అంటాడు వెంకట్రామయ్య.

కాని, సిద్ధాంతాలలో వున్న లవలేశాలు, భేదాలు ఈవేళ అధికారంలో వున్నవారికి పట్టవు. కేశవరావు వాదనలు తెలియడానికైనా విచారణ అంటూ జరగలేదు. అతనిని వరంగలులో అరెస్టు చేశారు. పార్వతీపురం వద్ద చంపేశారు:

ఇది అన్యాయం, ఘోరం. తను మాటకు ఎదురు చెప్పినవాడినీ, చెప్తాడనుకున్నవాడినీ దారిలోంచి తప్పించడానికి ఆ వాదాలు ఒక సాకు మాత్రమే.

ఆ పద్ధతిని ప్రభుత్వం అవలంబించ దలచిందనీ, దానికి బాహాటంగా ఏర్పాట్లు చేస్తోందనీ చెప్పడానికి హోం మంత్రి అన్ని పత్రికలకీ తన పూర్తి ప్రకటన ఇవ్వడమే సూచన.

ప్రభుత్వం దుర్బుద్ధిని, దురన్యాయాన్ని ప్రజలకి చెప్పాలి. దానికి వ్యతిరేకంగా జనాన్ని సమీకరించాలి. లేకపోతే బంజర్ల సాగు వుద్యమం అంటున్న కమ్యూనిస్టు పార్టీ, ఇతరపార్టీలూ ఆ దాడులకు గురి అవుతాయి. అందుకే ప్రభుత్వం తయారవు తూంది. దానికి వ్యతిరేకంగా జనాన్ని, అన్ని పార్టీలవారినీ కూడగట్టాలి.

అందరూ అంగీకరించేరు 'కాని ఏలాగ? ఎవరొస్తారు?' — అని అందరికీ అనుమానమే.

సత్యానందం ఒక ప్రతిపాదన చేశాడు.

'మనం సాహిత్యవారం ప్రారంభిస్తున్నాం. ఇది జరిగి నన్నాళ్ళూ చుట్టుపక్కల వూళ్ళూ, పేటల్లో సభలు పెడదాం. ఆ విధంగా రెండూ ఒకదాని కొకటి జతపడి మంచిపని జరుగుతుంది.'

'మన రాష్ట్రపార్టీ అనుమతి...'

—అని కామేశ్వరరావు నీళ్ళు నమిలేడు. గ్రామపార్టీ సభ్యులలో చదువుకొన్న వాళ్ళలో అతడొకడు. ఏపనీ జరగకుండా పార్టీ నిర్మాణ సూత్రాల సాయంతోనే ఆటంకాలు సూచించగల అద్భుత మేధావంతుడని అతనిమీద సత్యానందానికి అభిప్రాయం వుంది. అందుచేత నెమ్మదిగానే మందలించేడు.

'ఇదిగో చూడు.మనం చేసే పనులన్నింటికీ అలా అనుమతి తెచ్చుకు మరీ చేద్దామంటే కుదురుతుందా? ఆ అనుమతి కోరడం అసలు పని ఎగకొట్టడానికి ఒక మార్గం అవుతుందంతే. పార్టీ స్థూలంగా వో మార్గం ఇచ్చింది. నిర్బంధ వ్యతిరేకత. ప్రాథమిక హక్కులకోసం ఆందోళన, ప్రజల ఆవశ్యకతలకోసం పని చెయ్యడం, ఆ పనిలో అన్ని పార్టీలనూ తోడు తెచ్చుకోడం...'

'కాంగ్రెసు వాళ్ళని కూడానా?'

'మనవూళ్ళలో కాంగ్రెసును అభిమానించే



జనం వున్నారు మరి...'

'సిండికేట్ జట్టును...'

'వాళ్ళు మనుష్యులలోకి రారంటే తప్ప నిర్బంధ వ్యతిరేకతకి జనసంఘం వాళ్ళు వస్తే నువ్వెందుకు కాదనాలి ?'

'ఎవ్వరూ కలిసి రారండి.'— అని. వెంకట్రామయ్య నిస్పృహ.

'కలిసి వచ్చేందుకు ప్రయత్నించాలి.' అన్నాడు సత్యానందం దృఢంగా.

'అయితే ఇవ్వాళ పాలెంలో మీటింగ్ పెడదాం. మేం జనాన్ని కలుసుకుంటాం. మీరు పార్టీ పెద్దల్ని కలుసుకోండి,'— అన్నాడు, మందేశ్వరరావు.

సత్యానందం అంగీకరించేడు.

'కామేశ్వరరావు నాతో వస్తాడు.'

'నేనెవరిదగ్గరకేనా వస్తాగాని సుందరరావు మొహం చూడను. అతడు...' అని కామేశ్వరరావు ఆయన గుణవర్ణన చేసేవాడే కాని, సత్యానందం ఆపేడు.

'నీ ఆభ్యంతరం నే నెరుగుదును. కాని, ఇది ప్రజాకార్యమయ్యా !'

'ప్రజాకార్యమో, ప్రభుకార్యమో. నా పార్టీని తిట్టేవాడి మొహం చూడ్డంకూడా నాకు అసహ్యం.'

'మనం కమ్యూనిస్టులం. మనకు ప్రజలని కాదన్నపార్టీ వేరే లేదు. అందుచేత.'

'నావల్ల కాదండి.'

'రానంటున్నాడు కద, పోనీండి'— అని వెంకట్రామయ్య సర్దబోయేడు.

'పోనీయకేం వుంది? నేనే వెళ్ళివస్తా, నా కల్లాంటి పట్టింపులు లేవు. అంతే.

'ఒరులేయవి యొనరించిన, నరవర ! అప్రియంబు తన మనంబునకగు, దానొరులకు నవి సేయకునికి పరాయణము, పరమ ధర్మపథముల కెల్లన్.' అన్నాడు భారతకారుడు. కమ్యూనిస్టు జీవిత పద్ధతుల్లో అనేక సూత్రమని నా అభిప్రాయం సుమా!'

'మీరు కమ్యూనిస్టు అయినా గాంధీ బుజాన్ని వదల లేదు.' అన్నాడు కామేశ్వరరావు.

సత్యానందం నవ్వే దానికి సమాధానం.

* * *

గుమ్మంలోకి వచ్చిన సత్యానందాన్ని తండ్రి చూసేడనీ, చూడనట్టు నటిస్తున్నాడనీ రంగనాయకులు గ్రహించేడు, కాని, ఆ విషయం విరగనట్టే తానూ నటించదలచేడు.

'రాండి, బాబాయి !' అని ప్రత్యుత్థానంగా ఆహ్వానిస్తూ తండ్రికి అతనిరాక తెలిపాడు.

'సత్యానందంగారు. వచ్చారు.'

సుందరరావు అప్పుడేనా తాను చదువుతున్న ప్రజాశక్తి పత్రికలోంచి తల ఎత్తలేదు, కాని, కొడుకుమాట వినబడినందుకు గుర్తుగా 'హు' అని ముక్కేడు.

తనకు లభించగల స్వాగతం ఏలా వుంటుందో సత్యానందానికి తెలుసు. వుండే వచ్చాడు. కనక కష్టం లేదు. పైగా డక్కరు కొడుకు మర్యాద చేస్తున్నాడు, చాలు. పోయినా ఫర్వాలేదు. కనక తాతా కుండా తాను వచ్చిన పనికి ప్రారంభించేడు.

'నిన్న రాత్రి మీ యింటి దగ్గర వుండగా ఆ నా కెంతో విచారంగా వుం

పత్రికలోంచి తల ఎత్తకుండానే సుందరరావుగారు గుర్రుమన్నాడు.

...ఇంటి దగ్గర జరిగివుండకపోతే ...వుండేది కాదు.'

...లోని పొడుపును సత్యానందం ...లేదు.

...గారూ! ఆ ఘటన మన ...గించినా ఆవలి వ్యక్తినీ,

... గనక అనుభవించ ..., అర్థోక్తిగా.

మనం ఎరుగుదుం. ఆ ... చాల యోగ్యతగల మనిషియని ...రుగుదుం. అందుచేత, మనకి బాధ ...నా పట్టించుకో కూడదంటాను.

...ంపు డాక్టర్!' అన్నాడు సత్యానందం ...క్క బిగిని, తండ్రి కొడుకుల నిద్దర్నీ కలిపి.

'పాపం, కొడుకుపోయిన బాధలో ఆమెకు మతిపోయింది.' అని రంగనాయకులు పానుభూతి ప్రకటించేడు.

...సత్యానందం ఇచ్చకాలాడుతుంటే తన ...ందరరా... తానతందాన అంటున్నాడనిపించి ...కుండా ... వళ్ళు మారేడు. కాని, ఏమీ ...త్రికలో తల దూర్చేశాడు.

...గా ఉపోద్ఘాతం ముగించి సత్యా... ఇంక అసలు కథకు వచ్చాడు.

...క్సలైట్లను అణచివెయ్యడం పేరుతో ...ప్రభుత్వం శ్రీకాకుళం, ఖమ్మం ...ను నరకకూపం చేస్తూంది. పోలీ...గామ పెత్తందార్లూ 20 ఏళ్ళ తెలుగుదేశం అంతటా సాగించిన ...యాలను ఇప్పుడా జిల్లాలలో సాగిస్తు... ...విపడివేతనో 'మావో కావాలి' అని ... ఆ దురంతాలు మిగతా జిల్లాలకి పాకిస్తే ఆశ్చర్యపడ నక్కర్లేదు...'

...రరావు పత్రికలోంచి తల ఎత్త...నే తగిలించాడు.

...రాష్ట్రప్రభుత్వం కాంగ్రెసులో చీలికలో అభ్యుదయ పక్షానికి చెందిన ...ళ్ళనే ననుకొంటాను ?'

...పాలుక చివర వరకూ వచ్చిన ఎత్తి...డుపు మాటను సత్యానందం అతి కష్టం...ద ...కొన్నాడు.

ఈదారి ఎక్కడికి?

'కాంగ్రెసులో ఏర్పడుతున్న పృథకీకరణం గురించి మన పార్టీలు రెంటికీ భిన్నాభిప్రాయాలున్నాయి. ఈనాడు ఆ సంస్థలో వస్తున్న చీలికలో దాని ప్రతిబింబం కనిపిస్తూందని మా అభిప్రాయం. మీరు...'

'మా అభిప్రాయాన్ని మేం చెప్పకోగలం. ఆ శ్రమ నీకు వద్దు...'

'ఎందుకు చెప్పకోలేరు ? నాకా అనుమానం ఏమాత్రం లేదు. అయితే అధికారంలోవున్న కాంగ్రెసు ముఠాను సమర్థించే వాళ్ళంతా అభ్యుదయ వాదులా ? ఎవరి శాతం ఎంత? — అనే చర్చ ప్రస్తుతం కాదు. ఆ పార్టీ రాజకీయ నాయకత్వం గురించి మనకు భిన్నాభిప్రాయం వున్నా నక్సలైట్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను ఇద్దరం వ్యతిరేకిస్తున్నాం...'

రంగనాయకులకు ఆ శబ్దం చాల చప్పగా వినిపించింది. వెంటనే 'ఖండిస్తున్నాం.'— అన్నాడు.

'ఆ దురంతాలు కట్టిపెట్టేటట్టు ప్రచారం, ఆందోళన చెయ్యాలనేదీ మీ పార్టీ ఆశయం.'

'మేం చేస్తూనే వున్నాం,' అన్నాడు సుందరరావు.

'అందుకే మీ వద్దకు వచ్చాను. నవంబరు వారోత్సవంలో దీనిని ప్రధానంగా తీసుకుని పని చెయ్యాలనీ, దానికి సాధ్యమైనంత వరకు అన్ని పార్టీలనూ కలుపుకొని, సాధ్యమైనంత హెచ్చుమందిలోకి దీనిని పాకించాలనీ నిశ్చయించుకొన్నాం. ఆ వుద్దేశంతోటే మీవద్దకొచ్చాం...'

'మీ ఆలోచన ఆలోచించవలసిందే' అన్నాడు రంగనాయకులు.

'అంతకంటె ముఖ్యంగా చేయవలసినవీ ఆలోచించవలసినవీ బోలెడు వున్నాయి.' అన్నాడు సుందరరావు.

'తప్పకుండా, అవి ఆలోచించడంకోసం ఇద్దరికీ అంగీకారం వున్న ఇల్లాంటి ముఖ్య అవసర విషయాన్ని వాయిదా వెయ్యవద్దు. ఏమంటావు, రంగనాయకులు!'

'నువ్వు బాతాఖానీ కొచ్చేవా?...'

రంగనాయకుల్ని సంబోధించినందుకది హెచ్చరిక. సత్యానందం నవ్వుకొన్నాడు.

'చెప్పండి.'

'పార్టీ తరపున పార్టీతో మాట్లాడదలచుకుంటే చెప్పవలసిందీ, చెయ్యవలసిందీ వేరు. కాక వ్యక్తులతో కబుర్లు చెప్పదలచుకొంటే, మంచిది. మీ మీ ఆలోచన బాగుంది. కానివ్వండి...

'మీరు పార్టీ తరపున సభల... కలిసి రావాలనే నా కోరిక.'

'అయితే అంతకు ముందు జరగవలసింది ఒకటుంది' అన్నాడు, సుందరరావు.

'సెలవివ్వండి.'

'నిన్న మాపార్టీ జెండాకు ఆ వెర్రిదాని చేత అవమానం చేయించేవు. దానికి క్షమార్పణ చెప్పకుంటే తప్ప మీ పార్టీతో ఏపనికీ కలియడం సాధ్యంకాదు.'

సత్యానందం తెల్లబోయేడు.

'నేను చేయించానా?'

'వందమంది చూసేరు.'

'నీ అభిప్రాయం కూడా అంతేనా? డాక్టర్!'

రంగనాయకులు సిగ్గుపడ్డాడు. తల దింపుకొన్నాడు. సత్యానందం తండ్రికొడుకుల్ని మార్చి మార్చి చూసేడు.

'అది నా ఇంటిముందు జరిగిందని తప్ప ఆ ఘటనతో నాకేమీ సంబంధంలేదు. నాకు సంబంధంలేని ఒక పనికోసం క్షమార్పణ చెప్పకోవలసిన అవసరంలేదని నే వెళ్ళిపోవచ్చు. కాని, నా క్షమార్పణ ఒక ప్రజా కార్యం బాగుపడడానికి తోడ్పడుతే ఆమాట చెప్పడానికి నా కభ్యంతరం లేదు.'

సుందరరావు విజయం సాధించినట్లు పరాజితునివంక పురుగుని చూసినట్లు చూస్తూ చిరునవ్వు నవ్వేడు. రంగనాయకులు సిగ్గుతో ముణుచుకు పోతూంటే సత్యానందం క్షమార్పణ చెప్పకొన్నాడు.


'ఆమె చేసిన తప్పకు ఆమె తరపున నేను క్షమార్పణ చెప్పకుంటున్నా.'


'ఆమె మతి లేనిది.ఆమె నీ చేతిపనిముట్టు అయింది. తప్ప నీది. ఆమెను ప్రోత్సహించి నందుకు, ఆమెచేత ఆ పాడుపని చేయించి నందుకు నువ్వు బహిరంగసభలో నడివీధిలో క్షమార్పణ చెప్పాలి.'

ఈమారు పురుగును చూసినట్లు చూడడం వంతు సత్యానందానిది !

(ఇంకా ఉంది)

మీ వస్త్రములను సబ్బుతో ఉతికినంతమాత్రాన చాలదు.....





వూరేగిం
రిగిన సంఘటనకి
ది...'

వస్త్రముల స్వచ్ఛమైన తెల్లదనానికి రాబిన్ బ్లూ వాడండి

మీ తెల్లని వస్త్రములను సబ్బుతో ఉతికినంతమాత్రాన చాలదు. కారణం సబ్బుతో ఉతికితే కేవలం మురికిని, నూనె మరకలను, మరకలను మాత్రమే నివారింప గలదు. కాని వస్త్రములు తెల్లగా లేక నిర్జీవంగా వుంటాయి.

మరి దీనిని నివారించటం ఎలా?

చాలా తేలిక. తెల్లని వస్త్రములను ఉతికిన తరువాత ఒక బొక్కెన నీటిలో స్వచ్ఛమైన బ్లూ—రాబిన్ బ్లూ కలిపి ఆ నీటిలో ఝాడించాలి. మరే యితర బ్లూలు యివ్వలేనటువంటి స్వచ్ఛమైన ప్రకాశవంతమైన తెల్లదనాన్ని రాబిన్ బ్లూ మాత్రమే యివ్వగలదు. ఓ చిన్న ప్యాకెట్టురాబిన్ బ్లూ 100 వస్త్రములకు పైగా అటిరాగలదు. ధరకూడా అతి స్వల్పం.


నకిలీలు, నకిలీ ప్యాకెట్లు వుంటాయ్, జాగ్రత్తగా గమనించండి.



రాబిన్ బ్లూ

మాత్రమే తెల్లని వస్త్రములకు స్వచ్ఛమైన, ప్రకాశవంతమైన తెల్లదనాన్ని చేకూర్చగలదు.

RCI రెక్కెట్ & కోల్మన్‌వారి తయారీ



నగరం కాటేసింది

వాసిరెడ్డి కాశీరత్నం

ప్లాజావైపు దూసుకుపోతున్నది టాక్సీ.

డ్రైవరు చేతికున్న వెండి కడియం తళతళలాడిపోతున్నది. అతని తలపాగా లేత గులాబీరంగులో చూడ ముచ్చటగా వుంది.

ఢిల్లీ నగరం అమ్మకానికి అలంకరించి పెట్టిన కాగితం పూవులా, వెలయాలి వేషంలా, ప్లాస్టిక్ జరీలాగా తళుకు మన్నది.

ప్లాజాలో 'గాన్ విత్ ది విండ్' ఆడుతున్నది.

'సుందరం, స్కార్లెట్ పాత్ర అద్భుతంగా వుంటుందట. చాలా రోజులనుండీ చూద్దామనుకుంటున్నాను. మళ్ళీ నీవు వుద్యోగంలో చేరితే కష్టం. నువు తప్పకుండా రావాలి.'

శ్యామల సుందరాన్ని బలవంతంగా బయలుదేర దీసింది.

హాలులో లైట్లు అప్పటికే ఆరిపోయాయి. ముందు సుందరం ఆ వెనుక పాపా, శ్యామలా కుర్చీలు వెతుక్కున్నారు.

'రమణమూర్తి క్యాంపునుండి తిరిగి రాడు కదా.' స్క్రీన్‌వైపు చూస్తూ మనస్సులోనే అనుకుంది శ్యామల.

'ఇవాళ రాకూడదు.'

మరోసారి అనుకోకుండా వుండలేకపోయింది. ఈమధ్య రమణమూర్తి కళ్ళల్లో విసుగెందుకో పూర్తిగా అర్థం కాకపోయినా చాలావరకు వూహించుకో గలిగింది శ్యామల.

'సుందరానికి ఎలాంటి హాని కలక్కూడదు' గట్టిగా నిశ్చయించుకుంది మనస్సులో.

ఎప్పుడు లైట్లు వెలిగాయో సుందరం ఎప్పుడు బయటికెళ్ళాడో శ్యామల గమనించనేలేదు. కోకోకోలా సీసా చల్లగా చేతికి తగిలినప్పుడు ఆలోచనల్లో నుండి బయట పడింది.

లేచి నిలబడి తీరికగా కోకోకోలా తాగుతున్న పాప చుట్టూ పరికించి చూస్తున్నది.

'అమ్మా, అదుగో చూడూ, డాడీ ఇక్కడే వున్నారు' తల్లిని కుదిపేసింది పాప.

'హుష్, అలా కేక లెయ్యగూడదమ్మా.'

పాపను మందలించిందే కాని శ్యామల చూపులు అప్రయత్నంగానే వెనక్కు తిరిగాయి. రమణమూర్తి నాలుగైదు వరసలకు వెనగ్గా కూర్చుని తనబెంగాలీ స్నేహితుడితో మాట్లాడుతున్నాడు. అతని చూపులు మాత్రం ఇటే వున్నాయి.

'వదినా, అన్నయ్యను ఇక్కడికి పిల్చుకు రానా?'

'వద్దు, వద్దు ఇంటికెళ్ళేటపుడు కలిసి వెళదాం.'

రంగు మారిపోతున్న శ్యామలమొహం చూసి నిశ్శబ్దంగా కూర్చున్నాడు సుందరం.

మళ్ళీ సినిమా చూడాలంటే శ్యామల కెందుకో విసుగ్గా అనిపించింది.

రెండు జేబుల్లోనూ చేతులు పెట్టుకున్న రమణమూర్తి టాక్సీ ఎక్కబోతూ శ్యామలనూ, సుందరాన్నీ తన మిత్రుడికి పరిచయం చేశాడు.

జనపథ్‌లోని రద్దీని దాటుకుంటూ కిమ్మనకుండా గ్రీన్ పార్కువైపు సాగిపోయింది టాక్సీ.

* * *

బి. కామ్. పాసైన సుందరం పొట్టచేత పట్టుకుని దొరికిన వుద్యోగం చేసుకుందామని ఢిల్లీ నగరానికి వచ్చినవాడు. వుత్సాహం పుష్కలంగా వున్నా— లోకజ్ఞానం వోపిసరు తక్కువ వున్నవాడు.

ఢిల్లీలో మనుషుల మనస్తత్వం — ఆ వాతావరణం అంతా అతనికి వింతగానూ తమాషాగానూ కనిపించేది.

'వదినా, ఇక్కడ జనం బలే గమ్మత్తయిన వాళ్ళు. రోడ్డు పక్కనే పొయ్యిపెట్టి పైసలిస్తే రొట్టెలు కాల్చి ఇస్తారు. పేవ్

మెంట్‌మీద బల్ల పెట్టి బట్టలు ఇస్త్రీ చేసి ఇస్తారు. ఆడవాళ్ళు ఇంట్లో చీర కట్టు కోరు. లంగాతోనే తిరుగుతుంటారు బరువో ఏమో.'

శ్యామల పకాపకా నవ్వేది.

'అప్పుడే ఏం చూశావు? కన్నాట్ ప్లేస్‌లో చూస్తే తెలుస్తుంది. గడ్డాలూ, తలలూ పెంచుకున్న హిప్పీలు కనిపిస్తారు. ఒంటిమీద బట్టలే లేకుండా పుట్టగోచీలు పెట్టుకు తిరిగే అమెరికన్ యోగులుకూడా వుంటారు. ఎర్రకోట మైదానంలో జరిగే వుపన్యాసాలూ అవీ చాలా గమ్మత్తుగా వుంటాయి.'

'అవన్నీ నువ్వు చూస్తే సరా, నాకు మాత్రం చూపించవద్దా వదినా.'

'నేను నీకు చూపించాలా? నువ్వు నాకా?' శ్యామల వుల్లాసంగా నవ్వుతుంటే సుందరం, పాపా శృతి కలిపేవారు.

ఈమాటలన్నీ రమణమూర్తి వచ్చే వరకే. ఆ తర్వాత శ్యామలకూడా మౌన వ్రతం పట్టేది. రెండురోజులు రమణ మూర్తితో కలిసి భోజనం చేసిన సుందరం ఆ తర్వాత ఎందుకో అది మానేసి వేరుగా భోజనంచేయటం మొదలెట్టాడు.

రమణమూర్తి కళ్ళల్లో కనిపించే విసుగు అతని కర్థం కాక పోలేదు.

బాల్యంలో పల్లెటూరులో పెరిగిన రమణమూర్తి కావితమా. సుందరానికి అతన్ని చూస్తుంటే భయం వేసింది. ఆ పల్లెటూళ్ళో సుందరం రమణమూర్తిని 'అన్నా' అని పిలిచేవాడు. దూరపు బంధువే అయినా వరస పెట్టి పిలవాలని పెద్దలు హితబోధ చేసేవాళ్ళు. ఇప్పుడు రమణమూర్తిని అలా పొరపాటునకూడా పిలవలేడు సుందరం.

రమణమూర్తి ఇప్పుడు ఢిల్లీలో కాస్త పెద్ద ఆఫీసరే. ఫామిలీ ప్లానింగ్ ఆఫీసులో పని చేస్తున్నాడు. ఇంకా పైమెట్టు ఎక్కటానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడు. నిటారుగా నిలబడటం, తనకంటే తక్కువవాళ్ళతో ముక్తసరిగా మాట్లాడటం అలవాటయింది. అధికార గర్వం అతని మొహంలో కొట్టొచ్చినట్టు కనిపించేది.

తరచుగా రమణమూర్తి మాటలు ఇంటా బయటా ఒకేరకంగా వుండేవి. నిర్దేశిస్తున్నట్టుగానూ ఆదేశిస్తున్నట్టుగానూ వుండేవి. ఎవతల వాళ్ళు ఏమాత్రం మరో మాట మాట్లాడినా అతనికి భరింపరాని అసహనాన్ని కలిగించేవి.

ఓం నమః శివాయ

ఇబ్బనుగానన్న ధర్మిష్టిని,
ఇరక లోలలాడ లలిత లజ్జావతిన్
ఇల్లాస లక్షణ లక్ష్మిని.
ఇాకింప, శంకింప, నొప్పింప ప్రతాపరుద్రా!

ఇాహించితి నీ గుట్టులన్న,
ఇాహింపలేనా నీ గూఢ గుణముల్
ఇాహితహిత, గ్రహించితి,
ఇాహాలో లోలలాడుచుంటి లావణ్యవరేణ్య!

ఎందుకింత కించపరచితివో,
ఎటుల నాదీక్ష నిర్లక్షించితివో నెరుగన్
ఎట్లు కేలకు, కుపితుడై,
ఎప్పుడు దయగల్గునో నీదాసినైయున్!

ఏడ్పురాదు, నిద్రలేదు,
ఏడ్చి విలపించి శుష్కించి శిలనై సొపనైతి
ఏమి కారణమో చెప్పు,
ఏనాటి దుష్కృత ఫలమనుభవించుచుంటినో!

రచయిత్రి: శ్రీమతి సరస్వతీగిరి

'నాకు డిసిప్లిన్ చాలా ఇష్టం. అది ఎవరు తప్పినా భరించలేను. ఇంట్లో వాళ్ళు కానివ్వు ఆఫీసులో వాళ్ళు కానివ్వు, వాళ్ళకు తీవ్రమైన శిక్ష విధిస్తాను. తీగమీద వుండా ల్సిన టవల్ తలుపుమీదా, బాత్‌రూములో వుండాల్సిన సోపు వంటింట్లోనూ వుంటే వొప్పుకోను. ఆఫీసులోనూ అంతే. బల్ల మీద వుండాల్సిన ఫైలు బీరువాలోనూ, బీరువాలో వుండవలసిన ఫైలు బల్లమీదా వుంటే నేను వొప్పుకోను.

రేపు నువ్వైనా అంతే. స్ట్రిక్ట్‌గా పని చేస్తానంటేనే నీకోసం ప్రయత్నం చేస్తాను.'

రమణమూర్తి సుందరంవైపు తీక్ష్ణంగా చూసి అంటుంటే సుందరం నిశ్శబ్దంగా వుండిపోయేవాడు. వంటింట్లో శ్యామల మనిషి అలికిడే లేనట్టు కూర్చునేది.

ఇంత డిసిప్లిన్ మధ్య నలిగి ఇన్ని రూల్స్ మధ్య పొదిగి జీవితమాధుర్యం కాస్తా ఎగిరిపోయింది. అదెప్పుడు ఎగిరి పోయిందో వాళ్ళకు తెలియదు కాని దాని ఫలితాన్ని వాళ్ళు తీవ్రంగా అనుభవించారు.

రమణమూర్తీ, శ్యామలా ఇద్దరూ ఈ పరిస్థితిని మార్చుకోవటానికి ప్రయత్నించ లేదు. మూగవాళ్ళకుమల్లే వాళ్ళమధ్య మాటలు కరువయ్యాయి.

సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లో వచ్చాడు సుందరం.

ముందు పాపా, సుందరం స్నేహం చేశారు. వాళ్ళిద్దరూ కావలసినంత హంగామా చేసేవాళ్ళు. మనస్సుకు తాళాలు వేసి బిగించిన శ్యామల కూడా బయటపడి పోయింది. ఇంట్లో మళ్ళీ కల కల నవ్వులు వినిపించాయి. పాప అల్లరి సుధరామృతంలా తోచింది.

ఇన్నాళ్ళూ సవతి తల్లిలా కనిపించిన ఢిల్లీనగరం ఇప్పుడు స్వంత తల్లిలా కనిపి స్తున్నది.

రమణమూర్తితో భయంగా బిగుసుకు పోయినట్టు నడిచే శ్యామల తనకన్నా చిన్న వాడైన సుందరంతో ఫ్రీగా పోయిగా

ఢిల్లీ అంతా చూసింది.

కుతుబ్‌మినార్ మెట్లు ఎక్కుతుంటే అలసటనిపించలేదు. ఎర్రకోట ఎంత చూసినా మళ్ళీ చూడాలనిపించింది. చాందినీచౌక్‌లో బేరసారాలు హుషారుగా చేసింది.

నిజానికి బయట ప్రపంచంలో పురుషుడు

నగరం కాటేసింది

స్త్రీకన్నా తేలికగా దూసుకు పోగలడు.

బయటి ప్రపంచంలోని చిక్కులకూ, పేచీలకూ స్త్రీని దూరంగా వుంచి సుగమమైన బాటను వెతికి పెడతాడు పురుషుడు. ఆ అనుభవం స్త్రీకి చాలా హాయిగా తీయగా వుంటుంది.

'వదినా, నీకు స్నేహితులెవరూ లేరా?'

ఒకానొకరోజు సుందరం అలా అడుగుతుంటే శ్యామల ఆశ్చర్యంగా చూసింది.

'ఎందుకు సుందరం అలా అడుగుతున్నావు?'

'నేను వచ్చిన దగ్గరనుండీ చూస్తున్నాను కదా. నీకోసం ఎవరూ రాలేదు. నువ్వూ ఎవరింటికీ వెళ్ళలేదు. ఎందుకని?'

శ్యామల వెంటనే జవాబివ్వలేక పోయింది. కాసేపు ఆలోచించి అన్నది.

'సుందరం, ఒక ప్రశ్నకు జవాబు చెప్పు. స్నేహం ఎలాంటి పరిస్థితులలో నిలుస్తుందంటావు?'

సుందరం ఒక్క నిమిషం ఆలోచించాడు.

'ఇద్దరు వ్యక్తుల మధ్య స్వార్థం లేనప్పుడు స్నేహం నిలుస్తుందంటారు పెద్దలు.'

'కానా? మాకలాంటి స్నేహాలు దొరకవు. మాకన్నా పెద్ద ఆఫీసరయితే మేము అతని కాళ్ళు పట్టుకున్నంత పని చేయాలి. మాకన్నా తక్కువ ఆఫీసరనుకో. అతనితో ఆత్మీయ సంబంధం పెట్టుకోగూడదు. ఇంకా ఇలాంటి వాతావరణంలో స్నేహం నిలుస్తుందా? వేషానికున్న విలువ స్నేహానికి లేదు. మేమొక సుడిగుండంలో కొట్టుకు పోతుంటే, ఇంకా స్నేహ మెక్కడ?'

శ్యామల నిట్టూర్చింది.

కొద్దిరోజుల్లోనే సుందరం తనక్కావలసిన వుద్యోగపు గొడవల్లో పడిపోయాడు. అప్పుడప్పుడూ సుందరాన్ని తీసుకుని బయటకు వెళ్ళటం కూడా చాలా తగ్గిపోయింది. బయటకు వెళ్ళినప్పుడు రమణమూర్తి కనుబొమలు ముడి పడేవి. ఇద్దరి మధ్యా అప్పుడప్పుడు రగులుతున్న 'కోల్డ్‌వార్' ఇంకాస్త ఎక్కువయింది. అతని కోపాన్ని అర్థం చేసుకున్న శ్యామల సుందరంతో మాట్లాడడం తగ్గించేసింది. మళ్ళీ చాలారోజుల తరువాత ప్లాజాకు తీసుకెళ్ళింది సుందరాన్ని.

* * *

నాలుగైదు రోజుల తరువాత సుందరం ఢిల్లీ స్టేషనులో రిజర్వు చేసుకున్న సీటు కోసం వెతుక్కుంటున్నాడు.

రైల్లో బెడ్డింగు సర్దుకుంటున్న సుందరం తన్నెవరో పిల్చినట్లు వెనక్కి తిరిగి చూశాడు. కిటికీచువ్వలు పట్టుకుని శ్యామల నిలబడి వున్నది. శ్యామసుందరం షాక్ తిన్నట్లు చూశాడు.

'వదినా, నువ్వు రావటం అన్నయ్య చూశాడా? చూడకపోతే త్వరగా వెళ్ళిపో. వెళ్ళు వదినా.'

దేనికీ భయపడని సుందరమేనా ఇలా మాట్లాడేది? శ్యామల ఆశ్చర్యంగా చూసింది.

'నన్ను క్షమించు సుందరం. నీ జీవితం చేతులారా పాడు చేశాను. [illegible] పువ్వులుగా తరుకాయలుగా పెరగవలసిన జీవితాన్ని చెదిరిపొయ్యేలాగా చేశాను—'

శ్యామల అంత దీనంగా మాట్లాడుతుంటే సుందరానికి గుండెలు పిండేసినట్లయింది. తను ఆమె మాటలన్నీ పరిహాసంకింద కొట్టిపారేస్తున్నట్లు మాట్లాడాడు.

'పిచ్చివాదినా? నాటకం డైలాగులు అప్పగిస్తున్నావు? ఢిల్లీ చూడాలనివుంటే వచ్చి చూశాను. తిరిగి వెళ్తున్నాను. ఏమిటిలా కంటతడి పెడుతున్నావు?'

'సుందరం' శ్యామల గొంతులోనుండి మాట పెగలటంలేదు.

మళ్ళీ సుందరమే మాట్లాడుతున్నాడు.

'పిచ్చి వాదినా? ఇందులో అన్నయ్య తప్పేమిటి? బీకాం గాడికి ఢిల్లీలో ఏం వుద్యోగాలు దొరుకుతాయి? అసలు ఢిల్లీ నీళ్ళు నాకు పడలేదని నాన్నకు చెప్తాను. నువ్వేం భయపడకు. అంత పెద్ద ఆంధ్రదేశంలో నాకు వుద్యోగం దొరకదా?'

అలా నిర్లక్ష్యంగా కోతలు కోస్తుంటే కన్నీళ్ళతోనే నవ్వింది శ్యామల.

'పాపను పనిమనిషి దగ్గర విడిచి వచ్చావా వదినా? విడిచిపెట్టి వెళుతుందో ఏమో, త్వరగా వెళ్ళు.'

'వెళతాను సుందరం.'

కదలలేక కదులుతున్నది శ్యామల. అమూల్యమైనదేదో అక్కడ పారేసుకుని పోతున్నట్లు బరువుగా అడుగులు వేస్తున్నది.

శ్యామల అలా నడిచి వెళుతుంటే సుందరానికి చాలా జాలేసింది.

'వదిన మళ్ళీ మూగదై పోతుంది.' తనలో తనే గొణుక్కున్నాడు సుందరం.



'అమాయకురాలు'లో నాగేశ్వరరావు, కాంచన.

చిత్రసమీక్షలు:

అమాయకురాలు

చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన శేఖర్‌ని చేరదీసి పెంచి పెద్దజేసి విద్యాబుద్ధులు చెప్పించాడు మేనమామ భూషయ్య. ఆయనకి పెళ్ళికెదిగిన ఒకే ఒక కుమార్తె రాధ. ఆమెను శేఖర్‌కిచ్చి పెళ్ళి చెయ్యాలని భూషయ్య సంకల్పం. ఆయన భార్య ఒప్పుకోదు. అందుకని వేరే సంబంధం ఖాయ పరుస్తారు.

పెళ్ళికాకుండానే వరుడు మోహన్—రాధను తెలివిగా లొంగదీసుకుంటాడు. శేఖర్‌కి పట్నంలో ఆనందరావుగారి ఫాక్టరీలో మేనేజర్‌గా ఉద్యోగం వస్తుంది. ఆనందరావుగారమ్మాయి శోభ—శేఖర్ గుణగణాలను, అందచందాలను చూసి ప్రేమిస్తుంది.

రాధ గర్భవతి అయింది. ఆమె కంగారుపడి అవసరంగా ఓరాత్రిపూట మోహన్‌ని కలుసుకుని విషయం చెబుతుంది. ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులతో చెబుతానంటాడు.

రాధపెళ్ళి నిశ్చయమైందనీ, ముహూర్తానికి రమ్మనీ భూషయ్య మేనల్లుడికి ఉత్తరం రాశాడు. ఈలోగా దావాలో భూషయ్య ఆస్తి యావత్తూ వారసులకి పోతుంది. వియ్యాలవారు ఈ పెళ్ళికి అంగీకరించలేదు.

పట్నంనుంచి రాధపెళ్ళి చూద్దామని వచ్చిన శేఖర్ జరిగిన విషయాలను తెలుసుకుని దిగ్భ్రాంతుడవుతాడు. మేనమామ పరువు నిలపడంకోసం, ఆ కుటుంబ గౌరవం కాపాడటం కోసం—రాధను అదే ముహూర్తానికి తాను వివాహమాడుతానని చెబుతాడు శేఖర్. భూషయ్య బ్రహ్మానందభరితుడౌతాడు.

కాని, రాధ—తమకుటుంబంకోసం బావ శేఖర్ చేస్తున్న త్యాగాన్ని భరించలేక యిల్లు వదిలి వెళ్ళిపోతుంది. భూషయ్య గుండె ఆగి మరణిస్తాడు.

—రాధ ఏమయింది? శేఖర్ ఏం చేస్తాడు? శేఖర్‌కి మనసిచ్చి అతన్నే నమ్ముకున్న శోభ గతేమిటి?

ఉత్సాహ జనకంగా సాగిపోయే ఈ కుటుంబకథా చిత్రంలో—శేఖర్‌గా పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, రాధగా శారద, శోభగా కాంచన, భూషయ్యగా గుమ్మడి, ఆనందరావుగా నాగభూషణం, మోహన్‌గా రమణమూర్తి నటించారు. ఇంకా చంద్రమోహన్, బేబీరాణి, కుమారి పద్మిని, రాధాకుమారి, రావి కొండలరావు ప్రభృతులున్నారు. హాస్య భూమికలను రాజబాబు, రమాప్రభ, అల్లు రామలింగయ్య, మాడా వెంకటేశ్వరరావు పోషించారు.

పినిశెట్టి రచన, రాజేశ్వరరావు సంగీతం, సెల్వరాజ్ ఛాయాగ్రహణం నెరపిన్న ఈ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకత్వం వహించారు. నిర్మాత: దుక్కిపాటి మధుసూదనరావు.


ఆంధ్రప్రదేశ్ అంతటా అన్నపూర్ణా ఫిలిమ్స్‌ద్వారా జూన్ 3 వ తేదీన విడుదలయి విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నది.

మా ఇలవేల్పు

భవాని, దేవి అక్కచెల్లెళ్ళు. కనకదుర్గ భక్తురాండ్రు. ఆ ఇద్దరిలోను పెద్దదైన భవాని—ఓ రోజున ఊరిబయట చెరువులో స్నానం చేస్తూండగా చూసి, ఆ వూరి మునసబు కొడుకు రాజా వ్యామోహితుడవుతాడు. భవానిని బలవంతం చేయబోతాడు. ఆమె తప్పించుకుని ఎదురుగా వున్న బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంటుంది.

రాజా కారణంగా తన అక్క ఆత్మహత్య చేసుకున్నదనే విషయం దేవికి తెలీదు. అక్కపోయిన దుఃఖంతో కనకదుర్గ ఆలయానికి మనశ్శాంతికోసం వచ్చిన దేవిని—మునసబుకు పరిచయం చేస్తాడు పూజారి. ఆమె గుణగణాలగురించి చెబుతాడు. మునసబు ముగ్ధుడై—తనకోడలు కమ్మనీ, తన కొడుకు ప్రవర్తనను సరిదిద్దవలసిందనీ దేవిని ప్రాధేయ పడతాడు. ఆయన అభ్యర్థన విని దేవి—రాజాను వివాహం చేసుకుంటుంది.

వివాహం అయిన వెంటనే యింటి పెత్తనం అంతా కోడలు దేవికి అప్పజెబుతాడు మునసబు. అత్త, ఆడపడుచుల ఆజ్ఞల్ని పాటిస్తూ సంసారం సాగిస్తున్నది దేవి. డబ్బుమీద పెత్తనం దేవిదే కావటంవల్ల ఆమె భర్త, అత్త, ఆడపడుచులకు అడ్డం అయిపోయింది. రాజా పరస్త్రీలోలుడై—భార్యదగ్గర తాళాలు లాక్కుని డబ్బు పట్టుకు పోవాలనుకున్నాడు. కనకదుర్గ గుడికి వెళతామనే నెపంతో భార్యను వొంటినిండా అలంకరించుకొని రమ్మంటాడు రాజా. ఆమె విశ్వసిస్తుంది. దారిలో తన నిజస్వరూపాన్ని బహిర్గతంచేసి తాళాలు



'మా [illegible]వేల్పు'లో మిక్కిలినేని, కె. ఆర్. విజయ.

బిలంతంతాన లాక్కోబోతాడు. ఆమె యివ్వదు. పెనుగులాటలో దేవి ప్రాణాలు కోల్పోతుంది. ఆమెను అక్కడే దహనంచేసి యింటికి వెళ రాధు. తలుపు తట్టుతాడు. తలుపు తెరుచు కొంది. ఎదురుగా భార్య ఉంది. స్థబ్దుడై పోయాడు రాజా.

చనిపోయిన భార్య ఎలా బ్రతికివచ్చింది? రాజా ఏం చేస్తాడు?

దైవభక్తి సన్నగిలుతున్న యీరోజుల్లో భక్తిభావాన్నీ, ముక్తిమార్గాన్నీ చక్కని విధానంతో చూపించిన యీ చిత్రంలో దేవిగా కె. ఆర్. విజయ, భవానిగా జయభారతి, పూజారిగా పద్మనాభం, రాజాగా రామకృష్ణ,

చిత్ర సమీక్ష

మాంత్రికుడుగా నాగభూషణం, అత్తగా ఛాయాదేవి, ఆడపడుచుగా పద్మాంజలి నటించారు.

రాజశ్రీ సంభాషణలు, జి. కె. వెంకటేష్ సంగీతం, భాస్కర్ ఛాయాగ్రహణం నిర్వహించిన యీ చిత్రం జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకత్వంలో తయారయి జూన్ 12న కుమారస్వామి పిక్చర్స్‌వారి ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విడుదలయింది.

— మోహన్ కుమార్ ●

మూడు చిత్రాల రచయిత

ఏ.వి.ఎస్. పిక్చర్స్ కలర్‌లో నిర్మించనున్న క్రయిమ్ చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచన సాగిస్తున్నట్టు పక్షం రోజుల ముందు వ్రాసాను. ఇప్పుడు నాకు తెలిసిన వార్తలను బట్టి, ఆయన మూడు చిత్రాలకు కథలు వ్రాస్తున్నట్టు తేలింది ఎలా తెలిసిందో చెప్పాలిగా.

మే 30 న 'హోటల్ అపోలో' లో డిన్నరు వుందని కబురు వచ్చింది. వెళ్ళాను. మిద్దె జగన్నాథరావుగారి కుమారులు చిన్ని, బుజ్జి, అల్లుడు మనోహర్‌బాబు గార్లను చూసాను. వారితో పాటు మరొక 'టిప్ టాప్'గా వున్న పెద్దమనిషి కనిపించారు. ఆయన జర్నలిస్టు లందరికీ స్వాగతం పలికారు. ఆయన పేరు ఎమ్. ఆర్. కృష్ణ. అందరం డైనింగ్ హాలులోకి వెళ్ళాము. ఎం. ఆర్. కృష్ణ ఒక కాగితం తీసి చదివారు. 'రమా చిత్రను స్థాపించాము. మోదుకూరి జాన్సన్ కథను తయారు చేస్తు

సినిమా

న్నారు. త్వరలోనే సెట్స్‌కు వెళ్ళనున్నాము. సెంటిమెంటు+క్రయిమ్ నిండిన కథను వ్రాస్తున్నారు. ఇది గాక రమా ఇంటర్నేషనల్ అనేది మరొక సంస్థ కూడా వెలసింది. ఈ సంస్థ కలర్‌లో (రెండు భాషల్లో) ఒక చిత్రాన్ని నిర్మించడానికి నిర్ణయించింది. దీనికి కూడా జాన్సన్‌గారే రచయిత. ఎం. ఆర్. కృష్ణ అంటే నేను నిర్మాణ నిర్వహణాధికారిని. మాకు పత్రికేయుల ఆశీర్వాదం, ఆదరం కావాలి. అందుకే మీ అందరినీ సమావేశపరిచాము' అన్నారు.

మరో విందు

'జేమ్సుబాండ్ 777' చిత్రనిర్మాతలు నాగేంద్రరాయుడు, జి. సి. గుప్త, బికులాల్ అగర్వాల్‌గార్లు పత్రికేయులకు మే 29 న 'వుడ్‌లాండ్స్'లో విందు యిచ్చారు. తాము నిర్మిస్తున్న చిత్రాన్నిగూర్చి వివరించారు. ఈ చిత్రాన్ని డైరెక్టు చేస్తున్న కె. ఎస్. ఆర్. దాస్, సంగీతం సత్యం, ఛాయ దేవరాజా కూడా ఈ విందులో పాల్గొన్నారు.



'శ్రీమంతుడు'లో జమున, నాగేశ్వరరావు.

రాధ కథ

రాధ ఎందుకో విచారంగా వుంటుంది. పద్దెనిమిదేండ్ల పిల్లకు విచారం ఏమిటి? చదువు మానేసి నాలుగేండ్లయింది. ఇంట్లో ఏవో పనులు చేయటం, తీరిక సమయాల్లో పాత పేపర్లలో కథలు చదువుకోవటం లేక నలిగిపోయిన నవల్లు తిరగేయటం. రోజు గడిచిపోతుంది. ప్రక్క ఇళ్ళకు వెళ్ళాలంటేనే భయపడుతుంది. ఎక్కడికి వెళ్ళినా, "నీ పెళ్ళెప్పుడే?" అని అడుగుతారు "నీ స్నేహితులందరికీ అయింది. నీవే మిగిలావు" అంటారు. ఏంచేయాలదు? తన స్నేహితుల కంటే తానేమి తెలివి తక్కువది గాని, కురూపిగాని కాదు. వాళ్ళకు డబ్బుంది. కట్నాలిచ్చారు. కొంతమంది తండ్రులకు పెద్ద ఉద్యోగాలు. పలుకుబడి ఉన్నాయి. డబ్బుతో పలుకుబడి తోనో పెళ్ళిళ్ళు చేశారు. తన కదేమి లేవు. మధ్యతరగతి కుటుంబం. ఏం చేస్తుంది? ఇంటి పనులు చేస్తోంది కాబట్టి అన్నం పెట్టటానికి బాధపడరు. కాని పెళ్ళిచేసి పంపితే వారికీ భారం తీరుపోతుంది రోజూ తలితండ్రులు అంటూనే ఉన్నారు. నాన్నగారికి ఆదివారము వచ్చిందంటే ఆదే పని. అయినా ఏమీ లాభం కన్పించటం లేదు. అప్పుడప్పుడు "ఆ పెళ్ళికి పెట్టే ఖర్చు పెట్టి చదివించరాదా?" అని అడుగుదామనుకుంటుంది. కాని చదివితే మాత్రం పెళ్ళి చేయటం తప్పుతుందా? రెండు ఖర్చులు దేనికి?" అని అంటారేమోనని భయం.

ఆ రోజు ఆదివారము. సాయంత్రమైంది. ఆరుబయట కుర్చీలో నాన్నగారు కూర్చున్నారు. అమ్మ చిన్నపిల్లకు జడవేస్తోంది. "ఏమండీ ఏమైంది ఆ సంబంధం?" అని అడిగింది. "ఆ ఏముందీ షరామామూలే. ఏమా అమ్మాయి ఏం చదివింది? ఎంత కట్నం ఇస్తారు" అని. డిగ్రీ ఫారమ్స్ చాలదట అమ్మాయికి" అన్నాడు తండ్రి విసుగుతో "ఏమిటో ఉద్యోగాలు చేయాలా? ఏమిటీ?" అరిచింది అమ్మ. "అది కాదుట. అమ్మాయి డిగ్రీ యూనివర్సిటీ చదివాలట. ఉద్యోగం చేస్తుంటున్నాట్ట. రేపు సంసారం పెద్దదయితే ఒక్కడి సంపాదనా చాలదుట. కనుక కాబోయే భార్యకూడా చదివి ఉద్యోగం చేస్తుండాలట" అన్నారు నాన్నగారు. నాన్నగారు చెప్పింది అమ్మకు నచ్చకపోవచ్చు గాని నాకు మంచిదిగానే తోచింది. నాన్న ఒక్కడూ సంపాదిస్తుంటే చాలీ చాలక బాధపడుతున్నా అమ్మకు ఎందుకో అర్థం కావటం లేదు. "ఇప్పుడింకేం చదివిస్తాం. దానికి పద్దెనిమిదేండ్లొచ్చాయి!" అంది అమ్మ. "ఏ మొగుడినో ఎంత త్వరగా ఏ మూడేండ్లో పడుతుంది. ఎందుకొచ్చిన దండగ. ఎవరినో ఒకర్ని చూసి చేసేయండి. ఎవరి కర్మ ఎలాగుందో!" వేదాంతి లాగా ముగించింది అమ్మ. "మనకు దొరికే వాళ్ళంతా మనలాంటి వాళ్ళే. తలితండ్రులు చదివిన పెద్ద ఉన్నోళ్ళు లేరు వాళ్ళకు. కట్నం ఇచ్చే స్తోమత మనకు లేదు. మరి చదువన్నా ఉంటే చేసుకొనే వాళ్ళేమో?" అన్నాడు నాన్న. "నిజమే ననుకోండి. మీ రన్నట్లు ప్రక్కింటి అమ్మాయికి లక్ష కట్నం యిచ్చి పెళ్ళి చేశారు డాక్టరు కిచ్చి. ఇప్పుడేమో ఆయన చదువులేని మొద్దు నాకెందుకు అంటున్నాట్ట. నిజమే చదువుకుంటే మంచిదే. ఇపుడీ వయసులో ఇంకేం చదివిస్తాం! సరే లేవండి భోజనానికి—అలసిపోయొచ్చారు." అని లేచి వెళ్ళారు. ఆమాటలు వింటూనే ఆలోచనల్లో పడ్డది రాధ. డబ్బుకంటే చదువుకైనా విలువ యిచ్చేవాళ్ళు కొందరైనా ఉన్నారు. అందుకే సంతోషం. తను పెళ్ళి చేసుకొని హాయిగా ఉండాలని కాదు. తలిదండ్రులకు ఆందోళన తగ్గుతుంది. తనను ఒక స్త్రీగా సంఘం గౌరవిస్తుంది. అందుకే త్వరగా పెళ్ళి చేసుకోవాలని రాధ బాధపడుతోంది. ఎప్పుడో ఫర్స్ట్ ఫారం చదివి మానేసింది. మళ్ళీ చదవాలంటే చాలారోజులు పడుతుందే అని విచారపడుతోంది. ఒంట్లో బాగాలేదని చెప్పి అన్నం తినకుండా పడుకొంది. ఎప్పుడో రాత్రి ప్రొద్దుపోయిన తరువాత మనసు వేడెక్కి నిద్రపోయింది. ప్రొద్దున్న లేచి పంపు దగ్గరకు నీళ్ళకని వెళ్ళింది. అక్కడ సుశీల కన్పించింది. "ఏం చేస్తున్నావు సుశీ చాలారోజులైంది నిను చూసి" అంది రాధ. "గుంటూరులో మెట్రిక్ చదివి పరీక్షలు వ్రాసి వచ్చాను" "ఒక్క ఏడాదిలోనే!" అంది ఆశ్చర్యంగా "థర్డ్ ఫారమేగా నీవు చదివింది" అన్నది. "చదవచ్చుకా" అంది సుశీల "ఎలా? నా వయసువాళ్ళు కూడా చదవచ్చా?" అని అడిగింది కుతూహలంగా. "ఆ నీలాంటి వాళ్ళు తప్పకుండా ఫస్ట్‌క్లాస్‌లో పాస్‌గావచ్చు. ఒడిదిలో! వివరాలు కావాలంటే డైరెక్టర్, రవి కళాశాల, బ్రాడీపేట, గుంటూరు—2 కి వ్రాయి" అన్నది. అన్నట్లుగానే వ్రాసింది. వివరాలు తెల్సుకొని చేరి పాసయింది. పెళ్ళయింది. కట్నం లేకుండా. ఉద్యోగం గూడా. ఇంకేం!



'కళ్యాణ మంటపం'లో ఒక సన్నివేశం. కాంచన, గుమ్మడి.

మే 20న శారదా స్టుడియోలో షూటింగు ప్రారంభమయిన 'జేమ్సుబాండ్ 777'కు విశ్వప్రసాద్ రచయిత. కృష్ణ, విజయలలిత, రాజబాబు, జ్యోతిలక్ష్మి, సత్యనారాయణ, వాయాదేవి, మున్నీ ముఖ్య తారా[గణం].

ప్రముఖ మైకా వ్యాపారస్థులు ...నేని వెంకటేశ్వరరావు స్విచ్ ఆన్ చేశారు. శ్రీ సుందరలాల్ నహతా క్లాప్ ఇచ్చారు. చిత్రం ఆగస్టులో విడుదల అనే వుద్దేశ్యం వుంది నిర్మాతలకు. ...షూటింగు చకచకా సాగి గాంది.

ఆగస్టులో అదృష్ట జాతకుడు

ప్రముఖ దర్శక నిర్మాత హేమాంబర ధరరావు నిర్మిస్తున్న సాముజ్యాల సాంఘికం 'అదృష్టజాతకుడు' సగం పూర్తయింది. మిగతా సగం జూలైకల్లా అవుతుంది. ఆగస్టులో మీకు దర్శనమిస్తాడు. 'అదృష్ట జాతకుడు'గా ఎన్టీఆర్, ఆయనకు జంటగా వాణిశ్రీ నటిస్తున్నారు. ఇటీవల ప్రసాద్ స్టుడియోలో రెండు పాటలు చిత్రీకరించబడ్డాయి. కొసరాజు వ్రాసిన 'ఏమను కున్నావ్, నవ్వేమనుకున్నావ్' ఒకటి, నారాయణరెడ్డి విరచితమయిన 'చిరుచిరు నవ్వుల శ్రీవారు, చిన్నబోయి వున్నారు' అనేది మరొకటి. రెండు పాటలకు చలపతిరావు హాయిని గొలిపే సంగీతాన్ని సమకూర్చారు. చిత్రంలో ఆరు పాటలు వుంటాయి. నేను నాలిగింటిని విన్నాను. ప్రతిపాట మననోట పలికే విధంగా సంగీతం అమరింది. ఈ చిత్రానికి బాలమురుగన్ కథకుడు; మల్లిపట్ల సూరి+ఆదుర్తి నరసింహమూర్తి సంభాషణ కర్తలు; బి. ఎస్. కృష్ణ కళా దర్శకుడు. ఛాయను శేఖర్‌సింగ్, సంగీతాన్ని చలపతిరావు, కూర్పును గోపాలరావు, నిర్మాణ నిర్వహణను మహేంద్ర గమనిస్తున్నారు. ముఖ్య పాత్రలను ఎన్టీఆర్, నాగభూషణం, పద్మనాభం, రామకృష్ణ, ధూళిపాళ, మిక్కిలినేని, అల్లు రామలింగయ్య, సాక్షిరంగారావు, వేణుమాధవ్, ప్రసాద్, సుమ, రాధాకుమారి, లక్ష్మీకాంతమ్మ, శ్రీదేవి, ఆదినారాయణ పోషిస్తున్నారు.

కొత్త సాంప్రదాయం

రామవిజేతా దర్శకుడు కె. బాబూరావుకు 13న అనకాపల్లిలో పెండ్లి జరిగింది. ఆయనకు, ఆయన సతి రమాబాబూరావుకు శుభాశీస్సులను అందచెయ్యడం కోసం తెలుగు జర్నలిస్టులందరూ కలిసి మే 31న 'మ్యా వుడ్‌లాండ్స్' హోటల్‌లో విందు నిచ్చారు. ఈ విందుకు కొంతమంది కళాకారులు కూడా వచ్చారు. ఒక దర్శకునికి పెండ్లి అయిన సందర్భంలో జర్నలిస్టులు విందు ఏర్పాటు చెయ్యడం యిదే ప్రథమం.

హిందీ విచిత్ర కుటుంబం

శ్రీరాజా ఇంటర్నేషనల్ హిందీలో భారీ ఎత్తున 'విచిత్రకుటుంబం' చిత్రాన్ని ఈస్ట్మన్ కలర్‌లో నిర్మిస్తున్నారు. దిలీప్ కుమార్ నాయకుడు. సయిరాబాను నాయిక. ప్రాణ్ ప్రతి నాయకుడు. మే 29న మధ్యాహ్నం గం. 12—30ని. లకు ప్రసాద్‌లో షూటింగు ప్రారంభమైంది. దక్షిణాది పరిశ్రమంతా ముహూర్తానికి తరలి వచ్చి. నిర్మాత సుంకువల్లిక్కి, దర్శకుడు

సినిమా డైరీ

- పి.సి.పి. కలర్ చిత్రం షూటింగు హైదరాబాదులో జూన్ 7న ప్రారంభమైంది. తాతినేని దర్శకుడు.
- 'చిపల పాట్ను' మొదటిపాట కంపోజింగ్ జూన్ 7న విటలాచార్య యింట్లో జరిగింది. కె. వి. మహదేవన్ సంగీత సారథి. నారాయణరెడ్డి వ్రాసిన పాట యిది.
- రామవిజేతా పిక్చర్స్ 'రాష్ట్రాలయం' షూటింగు జూన్ 3న భరణిలో ప్రారంభమైంది. రోజారమణి, చంద్రమోహన్ పాల్గొన్నారు. బాబూరావు దర్శకుడు.
- చిత్రకళాఫిలిమ్స్ కలర్ క్రయిమ్ షూటింగు జూన్ 1 నుండి 5 వరకు వూటీలో జరిగింది. శోభన్, చంద్రకళ పాల్గొన్న రెండుపాటలు చిత్రీకరించ బడ్డాయి. రమేష్ దర్శకుడు.
- ప్రభూ పిక్చర్స్ నిర్మించే క్రయిమ్ చిత్రం షూటింగు జూన్ 6 నుండి 10 వరకు శారదాలో జరిగింది. కృష్ణ, విజయలలిత పాల్గొన్నారు. అయ్యర్‌మూర్తి దర్శకుడు.
- శ్రీకృష్ణసత్య కలర్ చిత్రం షూటింగు వాహినీలోని వివిధ ఫ్లోర్లలో నిర్విరామంగా సాగుతూంది. కె. వి. రెడ్డి దర్శకుడు.
- సుభాషిణి ఆర్ట్స్ పిక్చర్స్ 'అదృష్టజాతకుడు' ప్రసాద్‌లో జూన్ 6 నుండి 15 వరకు జరుగుతూంది. కె. హేమాంబరధరరావు దర్శకుడు.

తాతినేని ప్రకాశరావుకు శుభాకాంక్షలను అందచేసింది. ఈ చిత్రానికి శంకర్, జై కిషన్‌లు సంగీత సారధ్యాన్ని నిర్వహించడం ఒక విశేషం. తెలుగు 'విచిత్ర కుటుంబం' కన్నా మిన్నగా వుండే విధంగా, యావద్భారత ప్రజలకు నచ్చే విధంగా కథ తయారయినట్లు తెలుస్తూంది. కోటి రూపాయల ఖర్చుతో నిర్మింపబడుతున్న యీ చిత్రం నాటి నాటికి మాచే విధంగా నిర్మించబడుతుందని తెలుస్తూంది. తాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో దిలీప్ కుమార్ నాయకుడిగా నటిస్తున్న మొదటి చిత్రం కూడా యిదే.

మాలినీ ఆర్ట్ ఫిలిమ్స్

'సంతానం', 'సంతోషం' చిత్రాల్లో చక్కగా నటించి, ప్రేక్షకులకు సన్నిహితురాలయింది మాలిని. చాలాకాలం తర్వాత ఆమె సినిమా రంగాన్ని మళ్ళీ ప్రవేశించింది. మాలినీ ఆర్ట్ ఫిలిమ్స్‌ను స్థాపించింది. 'ప్రియ' అనెడి చిత్రాన్ని తెలుగులో నిర్మిస్తూంది. ఆరుద్ర మాట పాటలను వ్రాస్తున్నారు. మహదేవన్ సంగీతాన్ని, యు. రాజగోపాల్ ఛాయను, సి. హెచ్. ప్రసాదరావు శిల్పాన్ని నిర్వహించే 'ప్రియ'కు ఎమ్. ఎస్. గోపీనాథ్ దర్శకుడు. చిత్రంలో కనిపించే ప్రధాన పాత్రలను జగ్గయ్య, కాంతారావు, కృష్ణంరాజు, సౌండ్ శివరామ్, మాలిని, ఎస్వరలక్ష్మి, జయభారతి, కళ్యాణి, జూనియర్ కాంచన పోషిస్తారు. మలయాళంలో బహుళ ప్రజాదరణ పొందిందీ చిత్రం.

మోసగాళ్లకు మోసగాడు

'అగ్నిపరీక్ష' సమర్పించిన హీరో క్రిష్ణా తన రెండవ కానుకగా 'మోసగాళ్లకు మోసగాడు' కలర్ చిత్రాన్ని ప్రేక్షకులకు అందిస్తున్నారు. భయంకరమైన రాజస్థాన్ థార్ ఎడారి దృశ్యాలు, మనోహరమైన సిమ్లా సుందర దృశ్యాలు, గుర్రపుస్వారీలు, ఒంటెలు, ఒంటెబళ్ళు — ఈ చిత్రంలోని విశేష ఆకర్షణలు. మామూలు క్రయిమ్ చిత్రాలకు భిన్నంగా, చిక్కని కథతో, చక్కటి సన్నివేశాలతో భారీయెత్తున మీ కళ్ళకు విందు, మనస్సుకు పసందు కలిగించే విధంగా ఈ చిత్రం నిర్మితమైంది. కృష్ణ ప్రధాన భూమికను ధరించిన ఈ చిత్రంలో నాగభూషణం, విజయనిర్మల, జ్యోతిలక్ష్మిల పాత్రలు ఎంతో వైవిధ్యం కలిగివటువంటివి. మున్నెన్నడూ చూడని

సినిమా

భూమికల్లో ఈ ముగ్గురూ కనిపిస్తారు.

శ్రీ ఫిలింస్‌ద్వారా విడుదలయ్యే ఈ చిత్రానికి ఆరుద్ర రచన్ను, హీరాలాల్ నృత్యాన్ని, గోపాల్ కూర్పును నిర్వహించారు. 'రౌడీరాణి' ఫేం దాస్ దర్శకత్వం నెరపిన ఈ చిత్రంలోని సహాయ పాత్రలను సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, జగ్గారావు, ఆనందమోహన్, త్యాగరాజు, రావు గోపాలరావు, రామదాసు, సాక్షిరంగారావు, రాజసులోచన, రాధిక ధరించారు. గుమ్మడి, ఎస్వరలక్ష్మి, శాంతకుమారి అతిథి నటులు.

సూర్యరాజ్ పిక్చర్స్

కొత్తగా వెలసిన మరొక సంస్థ. వీరు నిర్మించేది క్రయిమ్ చిత్రం. హాస్య పాత్రలను పోషించే బోణం ఆంజనేయులు ఈ సంస్థకు అధినేత. 'శ్రీమతి' చిత్ర దర్శకుడు విజయారెడ్డి యీ క్రయిమ్‌కు సారధి. సత్యం సంగీతాన్ని, దేవరాజ ఛాయను నిర్వహిస్తారు. ముఖ్య పాత్రలను కృష్ణ, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు ధరిస్తారు. షూటింగు జులై నుండి వుంటుంది. చిత్రంలో సగానికిపైగా అవుట్‌డోర్‌లో చిత్రీకరించబడుతుంది. నాయికగా ఒక కొత్త అమ్మాయిని పరిచయం చెయ్యబోతున్నారు. రెండు మాసాల్లో షూటింగు ముగించి, సెప్టెంబరులో విడుదల చెయ్యాలని నిర్మాత సంకల్పం.

క్రయిం చిత్రాల విజృంభణ

ఒకప్పుడు మన నిర్మాతలు జానపద చిత్రాలనే ఎక్కువగా నిర్మించేవారు. ఆ చిత్రాలకు తమిళంలో మంచి డిమాండు వుండేది. కాలక్రమేణా జానపదచిత్ర కథల్లో వెరైటీలేక, చెత్త చెదారంతో నిర్మితమయినందువల్ల, ప్రేక్షకుల శాపానికి గురి అయినాయి. జానపదాల అడుగుజాడల్లో క్రయిమ్ చిత్రయుగం సాగిపోతూంది. రెండుమూడు క్రయిమ్ చిత్రాలు ఘన విజయం సాధించడంతో క్రయిమ్‌కు డబ్బింగు డిమాండు పెరిగింది. అందుకే మనవాళ్ళలో చాలామంది జేమ్సుబాండ్ చిత్రనిర్మాణంలో మునిగియున్నారు. ఇటీవల విడుదలయిన క్రయిమ్ చిత్రాలను పరిశీలిస్తే, మనవాళ్ళు ప్రజలను మోసం చెయ్యలేరనే సత్యం ఋజువయింది. ప్రస్తుతం 18 క్రయిమ్ చిత్రాలు నిర్మాణంలో వున్నాయి. ఈ సంవత్సరాంతంలోగా డజను అయినా విడుదలవుతాయి. కేరళ వంగదేశ చిత్రాల్లో ప్రాంతీయత, సహజత్వం కనిపిస్తుంటే, తెలుగు చిత్రాల్లో పాశ్చాత్య నాగరికత, పరభాషా చిత్రాల అనుకరణ అసహజమయిన కథకు ప్రాధాన్యత కనిపిస్తూంది. మనదేశం కథలకు గొడ్డువోలేదు. మనకు మంచి రచయితలు వున్నారు. ఒరిజనల్ కథలను తియ్యడంవల్ల విజయం సాధించవచ్చు అని 'అమాయకురాలు' చిత్రం నిరూపించింది.



'అదృష్టజాతకుడు'లో వాణిశ్రీ.

మంచి ముహూర్తం

అన్నపూర్ణా ఫిలిమ్స్‌ద్వారా విడుదలయిన అచ్చతెనుగు చిత్రం 'అమాయకురాలు' అశేష ప్రజానీకాన్ని ఆకర్షిస్తూంది. చిత్రంలో అసభ్య శృంగారమో, అశ్లీల పద జాలమో మచ్చుకయినా కనిపించదు. దుక్కిపాటి మధుసూదనరావుగారి సామర్థ్యం (స్క్రీన్‌ప్లే) అడుగడుగునా కనిపిస్తుంది. ఈ చిత్ర విజయాన్ని పురస్కరించుకుని


మధు మూవీస్
కళ్యాణ మంటపం
(పూర్తి రంగుల చిత్రం)
దర్శక, నిర్మాత: వి. మధుసూదనరావు
* జీవితానికి, జీవిత లక్ష్యానికి; మారే కాలానికి, మారని సాంప్రదాయాలకి మధ్య సంఘర్షణలో సతమతమౌతున్న నేటి సామాజిక వ్యవస్థలోని చెడును వ్యతిరేకించి మంచినే కోరుకున్న ఆదర్శ యువతి జీవితగాథ
త్వరలో విడుదల
పాటలు: దేవులపల్లి · దాశరథి · ఆరుద్ర
సంగీతం: ఆదినారాయణరావు · చిత్రకరణ: వెంకటరత్నం · మాటలు: శివరామకృష్ణ

నిర్మాతలు (కొందరయినా) ఒరిజనల్ కథలను నిర్మించగలరనే ఆశాభావం పరిశ్రమలో పది మంది నోట విన్నాను. తెలుగు ప్రజలకు ముమ్ముందు చక్కటి తెలుగుదనం వుట్టి పడే చిత్రాలు వచ్చే అవకాశం కనిపిస్తూ వుంది.

* * *

జూన్ 7 న 62522 కు ఫోను చేసాను. ఇవాళ మొదటిపాట కంపోజింగు వుంది. తప్పకరండి, అని సమాధానం వచ్చింది. వెంటనే బయల్దేరాను. ఆఫీసురూములో కె. వి. మహదేవన్, విజయ జగన్నాథ్, జి. విశ్వనాథం, కవి నారాయణరెడ్డి వ్రాసిన పాటను తిలకిస్తూ వుండడాన్ని చూసి వెనక్కు తగ్గాను 'కమిన్' అన్న స్వరం విని పించడంతో నేనూ లోపలికి వెళ్ళాను. ఆ కంఠం ఎవరిది? ఆ ఫోనునెంబరు స్వంత

సినిమా

దారునిదే. ఆయన ఎవరో తెలుసా? ప్రముఖ దర్శక నిర్మాత విఠలాచార్యే.

బీదలపాట్లు తొలిపాట

పే మందరం మ్యూజిక్ హాలులోకి వెళ్ళాము. కర్పూరహారతి కాగానే, మహదేవన్ హార్మోనియం స్టార్టు అయింది.

'నేనెవరో తెలిసింది
నిజమేదో తెలిసింది'

అనెడి పాటకు అమృత తుల్యమయిన ట్యూను సమకూరింది. ఈ పాటను 'బీదల పాట్లు' చిత్రంలో హీరో నాగేశ్వరరావు (ఘంటసాల) పాడారు. 'షూటింగు ఎప్పట్నుండి' అని అడిగాను. జులై 23 నుండి వరుసగా అయిదుమాసాలు రెగ్యులర్‌గా జరుగుతుంది. బహుశా డిసెంబర్‌లో విడుదలకావచ్చు' అని చెప్పి స్క్రిప్టులో కొంత భాగాన్ని చదివి వినిపించారు. డి. వి. నరసరాజుగారి రచన ప్రతిభా వంతంగా ఉంది. ఈ చిత్రం విఠలాచార్య ప్రిస్టేజిని నిలబెట్టి తీరుతుందనే నమ్మకం యేర్పడుతూంది. ఒకచిత్ర విజయానికి టీమ్‌వర్కు చాలా అవసరం అన్న సత్యాన్ని విఠలాచార్య పదేపదే చెప్పడంవల్ల కథకుతగ్గ నటీనటులను, సాంకేతిక నిపుణలను పెట్టడంవల్ల, కథలో దమ్ముండడంవల్ల, బీదలపాట్లు అదృష్టాన్నే వరిస్తుందని చెప్పొచ్చు. విఠలాచార్య డైరెక్టు చెయ్యనున్న ఆఖరి చిత్రంకూడా యిదే. తన 45 చిత్రాల దర్శకత్వ అనుభవాన్ని రాము ఈసారి దర్శకత్వానికి సప్లయ్ చేస్తారు.

'బీదలపాట్లు' కథ, మాటలను డి. వి. నరసరాజు, సంగీతాన్ని కె. వి. మహదేవన్ నిర్వహిస్తున్నారు. కెమరాను మీ అభిమాన టెక్నిషియన్ చేపట్టనున్నారు. ముఖ్యపాత్రలను అక్కినేని, గుమ్మడి, సత్యనారాయణ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, రాజబాబు, చంద్రకళ, విజయలలిత, దేవిక పోషిస్తారు. దర్శకత్వం—విఠలాచార్య.

ముఖ్యభూమికలో కృష్ణకుమారి

జూన్ 7 న హైదరాబాద్ సారధి స్టుడియోలో ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్‌వారి కలర్ చిత్రం షూటింగు ప్రారంభమైంది. తాతినేని రామారావు దర్శకత్వం నెరపుతున్న ఈ 'ఫ్యామిలీ సబ్జెక్టు'కు ఆచార్య ఆత్రేయ మాట పాటలను వ్రాశారు. కె. వి. మహదేవన్ సంగీతాన్ని, వెంకటరత్నం ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. ఎవర్‌గ్రీన్ హీరోలో గ్లామర్‌క్వీన్ నటిస్తున్న ఈ కలర్ చిత్రంలో కృష్ణకుమారి (భార్యభర్తలు ఫేం) ఒక ముఖ్యభూమికను ధరించడం విశేషం. గుమ్మడి ధరిస్తున్న పాత్రలో వెరైటీ వుంది. సూర్యకాంతం, పద్మనాభం హాస్యానికి వుండనే వున్నారు. భారీయెత్తున నిర్మింపబడే ఈ చిత్రం మీ వూహలమేరకు వుండేవిధంగా నిర్మాత అనుమోలు వెంకట సుబ్బారావు తయారు చేస్తున్నారు. ప్రజల్లో పి. ఏ. పి. కు వుండే విలువను ఈచిత్రం యినుమడింప చేస్తుంది.

ఏమిటీ పరిస్థితి?

చలనచిత్ర పరిశ్రమ ఏపికా మేవ్యగ ననేభయం— ఇపుడు అందరి లోనుఉత్పన్న అవుతున్నది.., చిత్రాల విడుదల తేదీలు చూస్తుంటే ఆందోళన కలుగుతున్నది విడుదలయిన చిత్రాల ఫలితాలు వింటుంటే అలజడి చెలరేగుతున్నది వీటికి కారణం ఒకదానిమీద మరొకటి విడుదలవుతూ వుండటమేనని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు.

ఈ విధానాన్ని అరికట్టేందుకు దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి ఒక నిర్ణయాన్ని తీసుకున్నది. అది ఒకరోజున ఏ రెండు చిత్రాలుగాని, ఒకచిత్రం విడుదలయిన రెండు మూడు రోజుల్లో మరో చిత్రంగాని విడుదల కాకూడదనేది. ప్రతి చిత్రానికీ మధ్య విడుదల వ్యవధి వారం రోజులుండాలని దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి తీర్మానం చేసింది జూన్ మొదటి తేదీనుంచి ఇది అమల్లోకి వస్తుందని కూడా ప్రకటించారు.

అయినా ఈ నెలలో విడుదల కావటానికి తేదీలు నిర్ణయించిన చిత్రాల ఆరున్నాయి. అందులో ఒకటి అమాయకురాలు విడుదలవటం కూడా జరిగింది. 10న సతీ అనసూయ విడుదలయింది. 11న—12న రౌడీలకు రౌడీలు, మాయలవేల్పు చిత్రాలు— 18 న మరొకటి సిసింద్రీ చిట్టిబాబు, 25 న ఇంకొకటి కళ్యాణమంటప విడుదల కాబోతున్నాయి. ఇవన్నీ జూన్ నెలలో విడుదలకు ఇంతవరకు ప్రకటించబడిన తేదీలు.

ఈ చిత్రాలన్నీ తెలుగులో తియ్యబడిన చిత్రాలు. మరి, అనువాద చిత్రాలు కూడా ఏమైనా వీటిమధ్యలో పడతాయోమో తెలీదు.

దక్షిణభారత చలనచిత్ర వాణిజ్య మండలి నిర్ణయం తీసుకుని కూడా యీ విధానాన్ని ఎందుక అరికట్టటం లేదో తెలీదు.

ఎవరికోసం ఎవరు ఆగుతారని, ఎవరికి వారు అనుకున్నా— దూరదృష్టితో ఆలోచిస్తే ఎవరికోసం వారే ఆగవలసిన టైము వచ్చింది. తొందరపడి చిత్రాలను విడుదల చేయటం వల్ల (ఎంత గొప్పచిత్రమని అనుకున్నా) ఏచిత్రానికీ వసూళ్లు సరిగా రావు. ఇలా ఒకదానిమీద మరొకటి విడుదలవుతున్న చిత్రాల ఫలితాలు ఎలా ఉంటున్నాయో అందరికీ తెలుసు. ఈ పరిస్థితి ఇలాగే ఎక్కువ కాలం కొనసాగితే చలన చిత్ర పరిశ్రమ మనుగడకు ముప్పు తప్పదు.

—మోహన్ కుమార్

సరదారాముడు

లక్ష్మీ సరస్వతులు ఒకచోట చేరడం కష్టం. ఆ కలయిక పూర్వజన్మ సుకృతం ఉన్నవారికే అబ్బుతుంది. నేను నిర్మాత ఎం. ఎస్. రెడ్డిని ఎన్నోసార్లు కలిసాను. ఆయన యెప్పుడు చూసినా యేదేని పుస్తకాన్ని పఠించడంలో నిమగ్నులై వుంటారు. డబ్బు ఖర్చుపెట్టడాన్ని చూసాను. మంచి చిత్రాలను నిర్మించాలనే ఆశయం వున్న వ్యక్తి. స్వతహాగా మంచి రచయిత, వ్యాపార దక్షతవున్న వ్యక్తి. ఇన్ని మంచి లక్షణాలు వుండికూడా ఆయన నిర్మించిన చిత్రాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయి. ఎంత కష్టాన్నయినా చిరునగవుతో స్వీకరించే మనస్తత్వం వుండడవల్ల, యెప్పుడూ నిశ్చింతగా తన కార్యక్రమాన్ని చేసుకుపోతారు. ఇటీవల ఆయన్ను 'హోటల్‌శ్వాన్' లో కలిసాను. ఆయన వ్రాస్తున్న 'సరదా రాముడు' డైలాగులను వినిపించారు. మాటలో మాధుర్యం, లాలిత్యం కనిపించింది. కథను టూకీగా చెప్పారు. ఇది ఆయన వ్రాసిన సొంతకథ. బిగువయినకథ, కథానాయకునిపై సానుభూతిని కలిగించే కథ యిది. పేరు 'సరదారాముడు' ఎన్టీఆర్ నాయకుడు. 'శ్రీకృష్ణవిజయము' టెక్నికల్ యూనిట్ ఈ చిత్రానికి వుండరు అని రెడ్డిగారు చెప్పారు.

* * *

'సతీ అనసూయ' ప్రివ్యూకు నాయిక జమున వచ్చింది. ఆమెను చూసి ఆశ్చర్యపోయాను. చాలా బలహీనంగా కనిపించింది 'ఏమిటమ్మా, యిలా అయిపోయారు' అని అడిగాను. 'మలేరియా వచ్చింది.' ఎప్పుడమ్మా అన్నాను. 'మారిషస్ వెళ్ళిన నేను, మా సోదరిని చూద్దామని ఆఫ్రికా వెళ్ళాను. అక్కడ వచ్చింది' అని చెప్పారు. పాపం, ఆమెకు దిష్టి బాగా తగిలింది. ఇటీవల సెట్లో ఆమెనుచూసిన ప్రతివ్యక్తీ జమున చాలా అందంగావుంది. యిరవై సంవత్సరాల యువతిలాగా వుంది అని పొగిడేవారు.

ఆసుపత్రిలో బాలకృష్ణ

'పాతాళభైరవి' ఫేం బాలకృష్ణకు యిటీవల పిచ్చి ఎక్కింది. తనతోబాటు పరిశ్రమలో అడుగెట్టిన వాళ్ళందరూ ధన కనక వస్తు వాహనాలతో వుండడాన్ని చూసాడు. తనకున్న లోపం యేమిటి? తను ఎందుకు ఆ స్థితిని అందుకోలేక పోతున్నాడు? అనేది భావం మెదడులో పని చెయ్యసాగింది. అందుకే మెదడు బలహీన పడింది. పాపం, ఆసుపత్రిలో వున్నాడు బాలకృష్ణ. ఆయనకు గంపెడంత సంసారం వుంది. వారి భవిష్యత్తును తీర్చిదిద్దేదెవరు? అందుకే విశాలాచార్య, పద్మనాభం, పోతరాజు ఒక కమిటీగా యేర్పడి, పరిశ్రమలోని పెద్దలందరివద్ద డబ్బు వసూలు చెయ్యడానికి పూనుకున్నారు. షుమారు 50 వేలు వసూలుచేసి, బాలకృష్ణ కుటుంబానికి యివ్వడానికి సంకల్పించారు. మంచి పని చేసేవాళ్ళకు అందరి ఆదరణ లభిస్తే, ఆ కార్యం జయప్రదంగా, త్వరగా పూర్తి అవుతుంది.

—శ్రీనివాస్

పుస్తకాలు

డి. ఎమ్. కె. ఇన్ పవర్

రచన ఫిలిప్ స్ప్రాట్; ప్రకాశకులు, నచికేత పబ్లికేషన్స్ లిమిటెడ్, 22 నవుషిర్ భరూచారోడ్, బొంబాయి—7; వెల: రు. 25.00.

(ఫిలిప్ స్ప్రాట్ 1902 లో లండన్‌లో పుట్టారు. ఈ దేశానికి 1926 లో వచ్చారు. అప్పటి నుంచి ఇటీవల మరణించేదాకా భారతదేశ సేవలోనే మునిగిపోయారు. 1927 లో బొంబాయిలో 'సెడిషన్' కోసం, 1929 లో మీరట్ కుట్ర కేసులో కారాగారవాసం అనుభవించారు. చనిపోయినప్పుడు ఆయన స్వరాజ్య పత్రిక సంపాదకులు.)

'ముందు రానున్న సంవత్సరాలలో ద్రావిడ మున్నేట్ర కళగమ్ కూడా— ప్రజలలో ఎందరిలాగో కాంగ్రెసువారిలో ఎందరిలాగో— గెలుస్తున్న పక్షం వంపే ఉండాలన్న కోరి మీద ఆధారపడే విధానాలనే అనుసరిస్తుందని చెప్పవచ్చు.'

ఇవి కీ. శే. ఫిలిప్ స్ప్రాట్ 1969 లో రాసిన మాటలు. అప్పటికి ఇంకా కాంగ్రెసు చీలిపోలేదు. అయినా, ఆయన మాత్రం కేంద్రంలో కాంగ్రెసు బలహీనమయిపోయి, కమ్యూనిస్టుల ప్రభావం అధికం అవుతుందని అన్నారు. అటువంటి పరిస్థితులలో ద్రావిడ మున్నేట్ర కళగం విధానాలు ఎలాగ ఉంటాయో వూహిస్తూ, వారికి తమిళనాడు వ్యవహారాలలో తప్ప కేంద్రంలోనూ ఆసక్తి లేదని వివరిస్తూ, పైన ఉదహరించిన వాక్యం రాశారు. (ఇది వారి ఇంగ్లీషుకి అనువాదం— సమీక్షకుడు.)

'డి. ఎమ్. కె. ఇన్ పవర్' వెలువడ్డ తర్వాత ఎన్నో పెద్ద విశేషాలు జరిగాయి. అవి చరిత్రలో అంశాలు అయిపోయాయి. స్ప్రాట్ అనుకున్నవి కొన్ని జరిగినా కేంద్రంలో ఒక కాంగ్రెసు పక్షం చాలా పెద్ద మెజారిటీ గెలుచుకుని శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాన మంత్రిత్వం కింద ప్రభుత్వం ఏర్పరచుకుంది. శ్రీమతి ఇందిరాగాంధికి ద్రా. ము. క. ఎన్నో విధాల సహాయ పడింది— రాష్ట్రపతి ఎన్నిక నుంచి తమిళనాడు లోక్‌సభ ఎన్నికలదాకా. హిందీ, బ్రాహ్మణ కులం, ఉత్తర ప్రాంతం ఆర్యులు— వీటన్నిటికీ కొద్దో గొప్పో వ్యతిరేకం చూపించే ద్రా. ము. క. శ్రీమతి గాంధికి ఇంత అనుకూలంగా ఉండే రాజకీయ పక్షం కావటం ఆశ్చర్యం కలిగించవచ్చు. (1969 రాష్ట్రపతి ఎన్నిక జరిగినప్పుడు ద్రావిడ కళగమ్ నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ లేక 'పెరియార్' శ్రీమతి గాంధి. శ్రీ వి. వి. గిరి ఇద్దరూ బ్రాహ్మణులని, నీలం సంజీవరెడ్డి దక్షిణదేశానికి చెందిన బ్రాహ్మణేతరులని ద్రా.ము.క. వారికి గుర్తు చేశారు.)

ఫిలిప్ స్ప్రాట్ పుస్తకం చదివితే ఎన్నో విషయాలు తెలుస్తాయి, ఎన్నో ప్రశ్నలకి సమాధానాలు దొరుకుతాయి. ద్రా. ము. క. వారి విధానాలకి కారణాలు ఏమిటో కొంతయినా అర్థం అవుతుంది.

తమిళ ప్రాంతంలో హిందూ— మహమ్మదీయ ద్వేషాలు ఎప్పుడూ తీవ్రరూపం దాల్చలేదు; దీనికి కారణం ఇక్కడ మహమ్మదీయ పరిపాలన అతి స్వల్పం కావటమే. అనేక కారణాల వల్ల ఈ ప్రాంతంలో బ్రాహ్మణ కులంవారు తమ సంఖ్యకి తగని శక్తిని, అధికారాన్ని సంపాదించుకున్నారు; ఉద్యోగాలలో, కాంగ్రెసు రాజకీయాలలో వారి బలం అత్యధికం కావటం వల్ల 'జస్టిస్ పార్టీ' ఏర్పడి ఈనాటి ద్రావిడ మున్నేట్ర కళగాని దారితీసింది.

ఆంధ్ర, మహారాష్ట్ర, వంగ ప్రాంతాలలో వచ్చినటువంటి సంఘ సంస్కరణ ఉద్యమాలు తమిళ ప్రాంతంలో ఎప్పుడూ తలెత్తలేదు; అసలు తమిళ ప్రాంతంలో అఖిల భారత జాతీయ చైతన్యం రసంగా ఉండటాన్ని పయిన చెప్పినవన్నీ కారణాలు కావచ్చు.

కాంగ్రెసు రాజకీయాలలో మొదట్లో బ్రాహ్మణులే అధికంగా నాయకత్వం వహించటం వల్లనయితేనేమి ఇతర కారణాల వల్లనయితేనేమి హిందీ వల్ల 'జస్టిస్ పార్టీ'కి కల అయిష్టమే తర్వాత ద్రా. ము. క. కూడా సంక్రమించింది. హిందీని జాతీయభాషగా చెయ్యటానికి జరిగిన ప్రయత్నాలు ద్రా. ము. క. కి చాలా తోడ్పడ్డాయి.

ద్రా. ము. క. కి తమిళ భాషాభిమానం హెచ్చు. తమిళ భాష ప్రాధాన్యతని పెంచపోయి ఎందరో ఆగ్రహానికి గురి అయింది కూడా.

ఈ రాజకీయపక్షంవారి ఆర్థిక సిద్ధాంతాలు అస్పష్టమయినవి. కాని, మొత్తం మీద జన సామాన్యం యొక్క పరిస్థితిని మెరుగు పరచటమే తమ ధ్యేయం అని దాని నాయకులు చెప్పిన దాన్ని బట్టి వూహించవచ్చు.

అధికారానికి వచ్చిన తర్వాత ద్రా. ము. క. వారి శ్రీవివాదాలు కొన్ని మెత్తబడ్డాయి. కాని, కీ. శే. అన్నాదురయివంటి నాయకులు చాలాకాలంగా అఖిల భారత చైతన్యాన్ని కొంత చూపిస్తూ వచ్చారు. పాకిస్తాన్‌తో 1965 లో జరిగిన పోరాటం ద్రా. ము. క. వారి అఖిల భారత జాతీయాభిమానాన్ని మరికొంత పెంచింది.

అయినప్పటికీ తమ ప్రాంత వ్యవహారాలని మాత్రమే పట్టించుకునే ధోరణి కల ద్రా. ము. క. నాయకులు రష్యా చెయినా ఆదేశాల కింద కమ్యూనిస్టుల ఎత్తుగడలు అంత బాగా అర్థంకావు. ఈ సమీక్ష మొదట ఉదహరించిన వాక్యం కాంగ్రెసు చీలకముందు రాసినది రాష్ట్రపతి ఎన్నిక తర్వాత జరిగినదంతా శ్రీ ఫిలిప్ స్ప్రాట్ వ్యాఖ్యలని బలపరుస్తున్నదన్న అనుమానం కలుగుతుంది. పుస్తకం చదివిన వారికి కలుగక మానదు.

ఈ 'డి. ఎమ్. కె. ఇన్ పవర్' చక్కగా రాసిన పుస్తకం. 'జస్టిస్ పార్టీ' 'సెల్ఫ్ రెస్పెక్ట్' ఉద్యమం మొదలయిన వాటిని గురించి ఎంతో ఉపయోగకరమయిన సమాచారం ఇందులో దొరుకుతుంది. (విద్యలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సరఫరాలో తమిళనాడు ఇంత ముందుకు రావటానికి జస్టిస్ పార్టీ యే ఎక్కువ తోడ్పడిందని ఈ పుస్తకం చదివితే తెలుస్తుంది.)

అంతేకాక మార్టిన్ లూథర్ బెర్ట్రాండ్ రస్సెల్ లతో పోల్చబడిన 'పెరియార్' లేక శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ గారిని గురించి ఎంతో తెలుసుకోవచ్చు 'డి. ఎమ్. కె. ఇన్ పవర్' చదివితే.

— రా


వెలుగు

శ్రీ కేలంకి కిషన్ ప్రసాద్ సంపాదకత్వంలో వెలువడిన సాహిత్య లిఖిత త్రైమాసపత్రిక వెలుగు ప్రారంభ సంచిక మా కార్యాలయం చేరింది. ఇందులో ప్రముఖుల సందేశాలు, గేయాలు, కథలు, మీకు తెలుసా? లాంటి శీర్షికలు ఉన్నాయి. సంచిక ముఖచిత్రం, లోపలి వ్రాత చిత్రకారుడు శ్రీ కాపుల రాజేశ్వరరావుది. ముప్పై ఎనిమిది పేజీలుగల ఈ సంచిక వెల ఇరవై అయిదు పైసలు. ప్రతులకి, యితర వివరాలకి సంపాదకుడు, వెలుగు, ఇం. నెం. 3/50 శ్రీ వెంకటేశ్వరభవన్, పరకాల, వరంగల్ జిల్లాకి రాయాలి.

తేజోమయ

శ్రీ జి. వి. ఎస్. చార్య సంపాదకత్వంలో వెలువడుతున్న తేజోమయ చేతి వృత్తుల వారి మాసపత్రిక ఏప్రిల్— మే నెల సంచిక మా కార్యాలయం చేరింది. 12 పేజీలు కల ఈ పత్రిక వెల 0—50 పైసలు. చేతి వృత్తుల వారికి పనికివచ్చే విషయాలే కాక అందరికీ ఆసక్తి కరమైన అంశాలు కూడా యిందులో ఉన్నాయి. ప్రతులకు యితర వివరాలకి సంపాదకుడు, తేజోమయ, 9—457—1, వరంగల్—2 కి రాయాలి.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



ఫిన్‌లాండ్‌లో తయారై లండన్‌లో ప్రదర్శింపబడిన స్వేడ్, చర్మపు ఉడుపులు. హాట్‌పాంట్, వెయిస్ట్ కోట్‌లతో, బంగారు రంగు స్వేడ్‌లో ఉన్న ఈ మోడల్ అమ్మాయి పేరు క్రిస్టినా. ఫిన్‌లాండ్ నుంచి ఈ ప్రదర్శనకి మొత్తం ముగ్గురు మోడల్ అమ్మాయిలు



అశోకా శాండల్ వుడ్ (Regd)

ఫేస్-టాల్కం & ఆల్ పర్పస్ పౌడర్లు

మీకు సదా నవయవ్వన శోభ కావలెనా? అయితే సదా
మీరు అశోకా శాండల్‌వుడ్ పౌడర్స్‌నే ఉపయోగించండి

విజయా కెమికల్సు, మద్రాసు-7